అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :58 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ బుధవారం- 22 -అక్టొంబర్- 2025

## రియాజ్ ఎన్‌కౌంటర్‌ను సుమోటోగా స్వీకరించిన మానవ హక్కుల కమిషన్




- డీజీపీకి నోటీసులు
- నివేదికను సమర్పించాలని డీజీపీకి కీలక ఆదేశాలు
- నవంబర్ 24వ తేదీ లోగా నివేదిక అందించాలని డీజీపీకి ఆదేశం
- ఆత్మరక్షణ కోసం జరిపిన కాల్పుల్లో రియాజ్ చనిపోయినట్లు ప్రకటించిన డీజీపీ

## వచ్చే ఏడాది మార్చి నాటికి
# మావోయిజం పూర్తిగా అంతం

- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- మావోయిజానికి 2026 మార్చి డెడ్‌లైన్ అన్న రక్షణ మంత్రి
- మావోయిజంపై పోరులో భద్రతా దళాలది కీలక పాత్ర అన్న రాజ్‌నాథ్
- ఒకప్పటి రెడ్ కారిడార్లు ఇప్పుడు గ్రోత్ కారిడార్లుగా మారాయని వ్యాఖ్య
- ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి వస్తున్న నక్సలైట్లు
- పోలీసు సంస్మరణ దినోత్సవంలో అమరవీరులకు నివాళులు



దేశంలో మావోయిజంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.భద్రతా బలగాల సమష్టి కృషితో గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలు వస్తున్నాయని రాజ్‌నాథ్ తెలిపారు. ఈ ఏడాది కూడా పలువురు అగ్రశ్రేణి నక్సలైట్లను మట్టుబెట్టినట్లు వెల్లడించారు. మావోయిజం ప్రభావిత జిల్లాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందని, మిగిలిన కొన్ని ప్రాంతాలను కూడా వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిస్థాయిలో మావోయిస్టు రహితంగా - మిగతా 2 లో

## శ్రీవారికి వెల్లువెత్తిన విరాళాలు
## 11 నెలల్లోనే రూ. 918 కోట్లు!



- టీటీడీ ట్రస్టులకు రికార్డు స్థాయిలో విరాళాలు
- 11 నెలల్లోనే రూ. 918.6 కోట్ల భారీ కానుకలు
- అన్నప్రసాదం ట్రస్టుకే అత్యధికంగా రూ. 338 కోట్లు
- ఆన్‌లైన్ ద్వారానే అధికంగా రూ. 579 కోట్ల విరాళాలు
- కూటమి ప్రభుత్వం వచ్చాక పెరుగుతున్న దాతల సంఖ్య


తిరుమల శ్రీవారి భక్తులు తమ దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. టీటీడీ ఆధ్వర్యంలో నడిచే వివిధ ట్రస్టులకు గత 11 నెలల కాలంలో రికార్డు స్థాయిలో విరాళాలు వెల్లువెత్తాయి. 2024 నవంబర్ 1 నుంచి 2025 అక్టోబర్ 16వ తేదీ వరకు ఏకంగా రూ. 918.6 కోట్లు విరాళాలుగా అందినట్లు టీటీడీ - మిగతా 2 లో

## జూబ్లీహిల్స్‌లో గెలిపిస్తే పెద్దమ్మ గుడి కట్టిస్తాం

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హామీ
- కాంగ్రెస్ సర్కారు కూల్చిన పెద్దమ్మ గుడిని తిరిగి నిర్మిస్తామన్న బండి సంజయ్
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు అయ్యాయని ఆరోపణ
- ఒకరిపై కోపంతో మరొకరికి ఓటు వేస్తే మళ్లీ మోసపోతారని హెచ్చరిక




## ముగిసిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామినేషన్ గడువు




- 150కి పైగా నామినేషన్లు
- మధ్యాహ్నం 3 గంటల వరకు ముగిసిన నామినేషన్ గడువు
- గేటు లోపల ఉన్న వారికి నామినేషన్ వేయడానికి అవకాశం
- బరిలో ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్రులు, రీజినల్ రింగ్ రోడ్డు బాధిత రైతులు

## పోలీసులు
# నైతిక విలువలు పాటించాలి

- పోలీసు అమరవీరుల దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన సీఎం రేవంత్‌రెడ్డి
- గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమం
- అమరులైన పోలీసుల కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా
- విధి నిర్వహణలో పోలీసుల త్యాగాలు మరువలేనివని కొనియాడిన సీఎం
- సైబర్, డ్రగ్స్ నేరాల నియంత్రణలో తెలంగాణ పోలీసులది అగ్రస్థానమని కితాబు
- తమ హయాంలో 16 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడి
- మిగతా మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలవాలి



పోలీసు అంటే సమాజానికి నమ్మకం, భరోసా అని, శాంతిభద్రతలు కాపాడటంలో ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మన కోసం రక్తం అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని, విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసులకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని సీఎం అన్నారు. హైదరాబాద్‌లోని గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. 1959 అక్టోబరు 21న భారత్?, చైనా సరిహద్దుల్లో 10 మంది జవాన్లు వీరమరణం పొందారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అప్పటి నుంచి ఏటా పోలీసు అమరవీరులను స్మరించుకుం టున్నామని తెలిపారు. రాష్ట్రంలో - మిగతా 2 లో

## పోలీసులకు
# పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం

- తప్పు చేసిన వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి
- మంగళగిరిలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం
- కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం చంద్రబాబు
- పోలీసుల నుంచి గౌరవ వందనం సీఎం చంద్రబాబు స్వీకరించారు
- గుంటూరు జిల్లా మంగళగిరిలోని 6వ బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు
- సాంకేతికతను ఉపయోగించి గంజాయి, ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని సీఎం చంద్రబాబు తెలిపారు



పోలీస్‌ల త్యాగాలు, బలిదానాల స్ఫూర్తితో కొనసాగుతున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గత ఏడాదిలో దేశ వ్యాప్తంగా 192 మంది పోలీసులు అమరులు అయ్యారని అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని 6వ బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సీఎం మాట్లాడారు.

**పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం - వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి**

పోలీస్ శాఖకి సమాజంలో ఎప్పుడూ గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని సీఎం అన్నారు. ఏపీలో - మిగతా 2 లో

## పోలీసుల త్యాగాలు
# తరతరాలకు స్ఫూర్తి

- విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన వీరులకు వందనం
- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- పోలీసు అమరవీరులకు డిప్యూటీ సీఎం పవన్ నివాళి
- సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న పోలీసు సిబ్బందికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు
- శాంతిభద్రతల కోసం పోలీసుల సేవలు అమోఘమని ప్రశంస



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు వీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తన సందేశాన్ని పంచుకున్నారు."విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన వీర పోలీసు సైనికులకు హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను" అని పవన్ పేర్కొన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న పోలీసు సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. పోలీసుల సేవలు, వారి త్యాగాలు రాబోయే తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయని - మిగతా 2 లో

## పోలీసుల వల్లే ప్రజలు ప్రశాంతంగా ఉన్నారు




- హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత
- పోలీసు అమరవీరుల దినోత్సవంలో పాల్గొన్న అనిత
- పోలీసు శాఖలో 6,100 ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టామని వెల్లడి
- మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని వ్యాఖ్య

# పాలస్తీనాకు ప్రపంచం ఆసరా



'అమెరికా సొమ్ముతో, బ్రిటన్ ఆయుధాలతో ఉగ్రవాదాన్ని ఆసరా చేసుకుని యూదులు పాలస్తీనా దేశంలోకి చొరబడి అక్కడ దేశాన్ని నిర్మించుకుంటామనటం ఏం న్యాయం? నాజీల చేతుల్లో అనుభవించిన దుర్దశ వారికి శాంతి పాఠాలు నేర్పితే సర్వులూ సంతోషించేవారు' %-%ఇజ్రాయెల్ ఆవిర్భావానికి అగ్రరాజ్యాలు బాటలుపరుస్తున్నప్పుడూ, యూదు ఉగ్రవాదులు మానవబాంబులుగా మారి విధ్వంసం సృష్టిస్తున్నప్పుడూ మహాత్ముడు తన 'హరిజన్' పత్రికలో రాసిన వ్యాసంలోని వాక్యాలివి. ఏడున్నర దశాబ్దాలుగా పాలస్తీనాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న విధ్వంసం, జనహననం మరిన్ని దేశాల కళ్లు తెరిపించాయి.పాలస్తీనాను ప్రపంచపటం నుంచి తుడిచిపెట్టడానికి ఉవ్విళ్లూరుతూ గాజా స్ట్రిప్‌లో అమా నుష హత్యాకాండకు పాల్పడుతున్న ఇజ్రాయెల్‌కు చెంపపెట్టులా పాలస్తీనాను లాంఛనంగా గుర్తిస్తున్నట్టు పది దేశాలు ప్రకటించాయి. బ్రిటన్, కెనడా, పోర్చుగల్, ఆస్ట్రేలియాలు ఆదివారం... ఫ్రాన్స్, మరో అయిదు దేశాలు ఆ మరునాడూ ఈ గుర్తింపు ప్రకటన చేశాయి. ఇప్పటికే భారత్ సహా 147 దేశాలు పాలస్తీనాను గుర్తించాయి. దీంతో ఐక్యరాజ్యసమితిలోని 193 దేశాల్లో 80 శాతం పాలస్తీనాను గుర్తించినట్టయింది.రెండు దేశాల ఉనికిని గుర్తిస్తూ, పాలస్తీనా సమస్యకు శాంతియుత పరిష్కారాన్ని కోరుకుంటూ సమితి నిర్వహించిన ఉన్నత స్థాయి అంతర్జాతీయ సదస్సులో 33 దేశాల ప్రతినిధులు ప్రసంగించారు. ఇప్పటికే 65,300 మంది పౌరులను హతమార్చి, గాజాను మరు భూమిగా మారుస్తున్న ఇజ్రాయెల్ ఆగడాలను ఖండించిన ఈ నిండు సభకు గైర్హాజరు కావటంద్వారా అమెరికా తన నైజాన్ని చాటుకోగా, ఇజ్రాయెల్‌కు మొహం చెల్లలేదు.పాలస్తీనాను గుర్తించటమంటే ఉగ్రవాద సంస్థ హమాస్‌కు బహుమతి ఇచ్చినట్టేనన్న ఇజ్రాయెల్, అమెరికాల తర్కం అర్థరహితమైనది. శాంతియుతంగా పాలస్తీనా కోసం పోరాడుతున్న పాలస్తీనా లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఓ)ను బలహీనపరచటానికి 1987లో హమాస్ ఆవిర్భావానికి లోపాయకారీగా మద్దతునిచ్చింది ఇజ్రాయెలే! దాని కనుసన్న ల్లోనే జనంలో పలుకుబడి పెంచుకుని, మరో సంస్థ ఫతాపై పైచేయి సాధించి, చివరకు 2007లో గాజాలో పాలనా బాధ్యతలు చేపట్టిన హమాస్ ఉగ్రవాద విధానాలను మెజారిటీ ప్రజలు మొదటి నుంచీ వ్యతిరేకించారు.ఎంతో పకడ్బందీగా ఉండే ఇజ్రాయెల్ భద్రతా వ్యవస్థ కన్నుగప్పి 2023 అక్టోబర్ 7న 1,200 మంది పౌరులను కాల్చిచంపి, 240 మందిని అపహరించటం వెనక కూడా 'ఏదో జరిగిందన్న' అనుమానాలు అనేక మందిలో ఉన్నాయి. ఆ సంగతలా ఉంచి హమాస్ దాడిని ఆసరా చేసుకుని సాధారణ ప్రజానీకంపై బాంబుల వర్షం కురిపించి వేలాదిమందిని హతమార్చటం, ఆహార పదార్థాలూ, నీళ్లు అందకుండా చేసి ఆకలిమంటల్లో ఆహుతి చేయటం ఏ విధంగా సమర్థనీయం? ఇజ్రాయెల్ ఆగడాలను ప్రశ్నించినప్పుడల్లా అక్టోబర్ 7 ఘటన మాటేమిటని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అమాయకంగా అడుగుతున్నారు. ఆయనకు ముందున్న జో బైడెన్ ఇదే తర్కంతో ఇజ్రాయెల్ దుర్మార్గాలకు మద్దతునిచ్చారు. అమెరికాలో ఉన్న యూదు ఓటుబ్యాంకుకు ఆశపడి అక్కడి పాలకులు ఇజ్రాయెల్ సాగిస్తున్న ఆగడాలకు డబ్బూ, ఆయుధాలూ సమకూరుస్తున్నారు. ఈ క్రమంలో ప్రపంచంలో అమెరికా ఏకాకి అవుతున్నదని మరుస్తున్నారు.అంతర్జాతీయ న్యాయస్థానంలో న్యాయమూర్తిగా పని చేసి మానవ హక్కుల కోసం, ముఖ్యంగా మహిళల, పిల్లల హక్కుల కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తున్న నవీ పిళ్లై ఐక్యరాజ్యసమితి విచారణ కమిషన్ అధ్యక్షురాలిగా ఇటీవల సమర్పించిన నివేదికలోని వివరాలు దిగ్భ్రాంతి గొలుపుతాయి. ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్, ప్రధాని నెతన్యాహూ, మాజీ రక్షణమంత్రి యోవ్ గాలెంట్, ఇజ్రాయెల్ సైన్యం నరమేధం అనదగ్గ చర్యలకు పాల్పడ్డారని ఈ కమిషన్ నిర్ధారించింది.దీని ఆధారంగా అంతర్జాతీయ న్యాయస్థానం నరమేధం జరిగిందని ప్రకటించాల్సి ఉంది. వచ్చే నెలలో 80వ వార్షికోత్సవం జరుపుకోబోతున్న ఐక్యరాజ్యసమితి నిస్సహాయంగా మిగిలిపోవటం ప్రపంచానికి పొంచివున్న పెనుముప్పును తెలియజెబుతోంది. దౌత్యపరంగా ప్రపంచ దేశాలన్నీ తీసుకొస్తున్న ఒత్తిళ్లు ఫలించి కనీసం ఈ దశలోనైనా ఇజ్రాయెల్ దుర్మార్గాలు నివారించలేకపోతే భవిష్యత్తరాలు క్షమించవు.

# పోలీసుల త్యాగాలు తరతరాలకు స్ఫూర్తి

**మొదటిపేజీ తరువాయి** – కొనియాడారు.ప్రజా భద్రత, శాంతి పరిరక్షణ విషయంలో పోలీసులు అలుపెరగకుండా పనిచేస్తున్నారని పవన్ ప్రశంసించారు. నేరాల రేటును తగ్గించేందుకు పోలీసులు అనుసరిస్తున్న వ్యూహాలు, ప్రణాళికలు అభినందనీయమని ఆయన అన్నారు. విధి పట్ల అంకితభావంతో పనిచేసే పోలీసుల త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

## ముగిసిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామినేషన్ గడువు

**మొదటిపేజీ తరువాయి** – జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికకు నామినేషన్ల గడువు నేటితో ముగిసింది. ఈ నియోజకవర్గం నుంచి మొత్తం 150కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ దాఖలు చేయడానికి మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉండగా, ఆ సమయానికి గేటు లోపల ఉన్నవారికి నామినేషన్ దాఖలు చేయడానికి అవకాశం కల్పించారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు.ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్రులు, రీజినల్ రింగ్ రోడ్డు బాధిత రైతులు, ఓయూ, నిరుద్యోగ సంఘాల నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. రేపటి నుంచి నామినేషన్లను పరిశీలించనున్నారు. అక్టోబర్ 24 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంది. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, 14న ఫలితాలు వెల్లడికానున్నాయి.

# శ్రీవారికి వెల్లువెత్తిన విరాళాలు

## 11 నెలల్లోనే రూ. 918 కోట్లు!



**మొదటిపేజీ తరువాయి** – వర్గాలు వెల్లడించాయి. ఈ విరాళాల్లో సింహభాగం శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకే దక్కింది. ఈ ఒక్క ట్రస్టుకే అత్యధికంగా రూ. 338.8 కోట్లు అందడం విశేషం. ఆ తర్వాతి స్థానాల్లో శ్రీవాణి ట్రస్టుకు రూ. 252.83 కోట్లు, శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీమ్‌కు రూ. 97.97 కోట్లు, ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ. 66.53 కోట్లు, ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు రూ. 56.77 కోట్ల చొప్పున భక్తులు కానుకలు సమర్పించారు.ఆసక్తికరంగా భక్తులు నేరుగా విరాళాలు అందించడం కన్నా ఆన్‌లైన్ ద్వారానే ఎక్కువగా తమ విరాళాలను అందిస్తున్నారు. మొత్తం విరాళాల్లో ఆన్‌లైన్ ద్వారా రూ. 579.38 కోట్లు రాగా, ఆఫ్‌లైన్ ద్వారా రూ. 339.20 కోట్లు అందాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీటీడీకి విరాళాలు అందించే దాతల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో దాతలకు గౌరవం, సదుపాయాలు కల్పించాలని, వారి విషయంలో ఎలాంటి లోటుపాట్లు రాకూడదని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధికారులను ఆదేశించారు. కేవలం నగదు రూపంలోనే కాకుండా, పలు నిర్మాణాలు, యంత్రాల కొనుగోలు, సాంకేతిక అభివృద్ధికి కూడా దాతలు తమ సహకారాన్ని అందిస్తున్నారని, రానున్న రోజుల్లో విరాళాలు మరింత పెరిగే అవకాశం ఉందని టీటీడీ వర్గాలు భావిస్తున్నాయి.

# పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి** – ఆరుగురు పోలీస్ సిబ్బంది రోడ్డు ప్రమాదంలో మరణించారని తెలిపారు. శాంతి భద్రతల పట్ల కఠినంగా ఉంటానని లేకుంటే పెట్టుబడులు రావని సీఎం స్పష్టం చేశారు. ఏలూరులో వికలాంగుల వాహనం అపహరించిన దొంగని పట్టుకోవడం, చెప్పులు లేని పిల్లలకి చెప్పులు కొనిపెట్టిన పెనమలూరు పోలీస్ వెంకటరత్నం తదితరులు పోలీసుల్లో మానవత్వాన్ని చాటారని కొనియాడారు. సాంకేతికతను ఉపయోగించి గంజాయి, ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. విజిబుల్ పోలీస్ ఇన్విజిబుల్ పోలీసింగ్ ఉండాలని సీఎం అన్నారు.



**నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి :** క్రిమినల్స్ సైబర్ టెక్నాలజీలో అప్డేట్ అవుతున్నారని వారి కంటే పోలీసులు ముందుండకపోతే నేరాలను కట్టడి చేయలేమని సీఎం వ్యాఖ్యానించారు. గూగుల్ పెట్టుబడులు రాష్ట్రంపై నమ్మకంతోనే విశాఖకు వచ్చాయని తెలిపారు. శాంతి భద్రతలపై నమ్మకంతో పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. సమాజంలో అశాంతి సృష్టించడానికి రాజకీయ ముసుగులో కొత్త నేరాలు చేస్తున్నారని చెప్పారు. రాజకీయ కుట్ర, ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని అలానే కుల మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సోషల్ మీడియా పెద్ద ఛాలెంజ్‌గా మారిందన్న సీఎం వ్యక్తిగత హననానికి పాల్పడుతున్నారని వివరించారు.పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని ఇకపై నేరస్థులపై కఠినంగా ఉండాలని సీఎం అన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడవద్దని తెలిపారు. పోలీసులు ప్రభుత్వానికి ప్రజలకి అండగా ఉండాలని, అలానే ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని తెలిపారు. పోలీసులకు భీమా కల్పించి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని ఇంక హోమ్‌గార్డ్‌లకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇస్తామన్నారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిందని దానిని పునర్నిర్మాణం చేస్తున్నామని సీఎం వెల్లడించారు. పోలీసులకు డీఏతోపాటు సరెండర్ లీవులు ఇస్తున్నామని అలానే 6100 మంది కానిస్టేబుల్ నియమించామని అన్నారు. నేరాలు చేయాలంటే నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలని సీఎం చంద్రబాబు అన్నారు.

**మహిళలు రక్షణకి ప్రాధాన్యత :** మహిళా సాధికారత, రక్షణకి సీఎం చంద్రబాబు ప్రాధాన్యత ఇచ్చారని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అందుకోసం శక్తి యాప్?ను తీసుకొచ్చామని అన్నారు. అలానే గంజాయి రహిత రాష్ట్రం కోసం ఈగల్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. ఈగల్ టీమ్ సమర్థవంతంగా పని చేస్తుందని తెలిపారు. ఆపరేషన్ సేఫ్ పేరిట విద్యార్థుల్లో అవగాహన పెంచే చర్యలు చేపట్టామని ఇంక సైబర్ స్టేషన్లు ఏర్పాటు, సీసీ కెమెరాలు, డ్రోన్‌లు ఏర్పాటు చేశామన్నారు. అమరులకు సీఎం, అనిత, డీజీపీ, సీఎస్ నివాళులు అర్పించారు.

# పోలీసులు నైతిక విలువలు పాటించాలి

**మొదటిపేజీ తరువాయి** – ఈ ఏడాది ఆరుగురు పోలీసులు వీరమరణం పొందారని వెల్లడించారు. అమరులైన పోలీసుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇంటిస్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు.



**మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానం :** పలు విభాగాల్లో మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ఈగల్ పేరుతో ప్రత్యేక బృందం నియమించామన్న ఆయన, సైబర్, డిజిటల్, మార్ఫింగ్, డ్రగ్స్‌లో కొత్త తరహా నేరాలు జరుగుతున్నాయని చెప్పారు. టెక్నాలజీ రూపంలో వచ్చే నేరాలకు దాంతోనే సమాధానం చెబుతున్నామని స్పష్టం చేశారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరాల నియంత్రణలో దేశంలోనే మన రాష్ట్రం ముందుందని వివరించారు. ఈ క్రమంలోనే ఇటీవల అనేక మంది మావోయిస్టులు పోలీసులకు లొంగిపోయారని, జన జీవన స్రవంతిలో కలవాలని మిగతా మావోయిస్టులను కోరుతున్నానన్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు."అనేక విభాగాలకు మహిళా ఐపీఎస్?లు సారథ్యం వహిస్తున్నారు. పోలీసు డ్యూటీ అంటే కత్తి మీద సాము లాంటిది. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు తమ జీవితం త్యాగం చేస్తున్నారు. పోలీసు సంక్షేమం కోసం మా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. రాజకీయ జోక్యం, ఒత్తిడి లేకుండా పని చేయాలని కోరాం. మా ప్రభుత్వం 16 వేల మంది కానిస్టేబుల్?, ఎస్ఐ పోస్టులు భర్తీ చేసింది. పోలీసులకు ఏదైనా జరిగితే దేశంలోనే అత్యధిక పరిహారం ఇస్తున్నాం. పోలీసు పిల్లలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేశాం. పోలీసులు తమ విధి నిర్వహణలో పారదర్శకత, నైతిక విలువలు పాటించాలి. ఇలాగే పని చేస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని కోరుతున్నాను. శరవేగంగా అభివృద్ధి చెందే మన రాష్ట్రంలో శాంతిభద్రతలు చాలా కీలకం. సోషల్ మీడియా యుగంలో పోలీసుల ప్రతి అడుగు, మాట జాగ్రత్తగా ఉండాలి. సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా పోలీసులు చూడాలి."


# పోలీసుల వల్లే ప్రజలు ప్రశాంతంగా ఉన్నారు

**మొదటిపేజీ తరువాయి** – పోలీసు శాఖను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 6,100 పోలీసు ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టామని ఆమె స్పష్టం చేశారు. ఈరోజు మంగళగిరిలోని ఏపీఎస్పీ బెటాలియన్‌లో నిర్వహించిన 'పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం' కార్యక్రమంలో ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ.. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారంటే అందుకు పోలీసుల త్యాగాలే కారణమని కొనియాడారు. విధి నిర్వహణలో వారికి అండగా నిలుస్తున్న కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతలు అత్యంత కీలకమని, నేరాల నియంత్రణలో ఏపీ పోలీసులు దేశంలోనే ముందున్నారని ప్రశంసించారు. ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుంటూ ముందుకు సాగుతున్నారని అన్నారు.ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అనిత ఉద్ఘాటించారు. గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేకంగా 'ఈగల్ టీం'ను ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పటిష్ఠమైన వ్యవస్థను రూపొందించామని చెప్పారు. నిఘాను మరింత పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె వివరించారు.



# వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజం పూర్తిగా అంతం

**మొదటిపేజీ తరువాయి** – మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. "ఈ సమస్య జాడలు కూడా లేకుండా పోతాయని దేశం మొత్తం నమ్మకంతో ఉంది" అని ఆయన అన్నారు.ఒకప్పుడు ఛత్తీస్‌గఢ్, ఝూర?ండ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో మావోయిజం పెను సమస్యగా ఉండేదని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, ఒకప్పుడు నక్సలైట్ల హింసతో వణికిపోయిన ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని వివరించారు. "గతంలో రెడ్ కారిడార్లుగా పేరుపొ ందిన ప్రాంతాలు ఇప్పుడు గ్రోత్ కారిడార్లుగా రూపాంతరం చెందుతు న్నాయి" అని ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలలు,



ఆసుపత్రులు, రహదారులు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారక చిహ్నం వద్ద జరిగిన పోలీసు సంస్మరణ దినోత్సవంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. 1959లో లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సైనికుల దాడిలో ప్రాణాలు అర్పించిన 10 మంది పోలీసుల త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మావోయిజాన్ని అంతం చేయడ ంలో పోలీస్, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, స్థానిక యంత్రాంగం సమన్వ యంతో పనిచేస్తున్న తీరు ప్రశంసనీయమని కొనియాడారు. వారి అవిశ్రాంత కృషి వల్లే ఈ సమస్య చరిత్రగా మిగిలిపోతోందని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో పోలీసు బలగాల ఆధునీ కరణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజ్‌నాథ్ తెలిపారు. వారికి అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్లు, నిఘా వ్యవస్థలు, ఫోరెన్సిక్ ల్యాబ్‌ల వంటి సాంకేతికతను అందిస్తున్నామని చెప్పారు. బలమైన పోలీసు వ్యవస్థతోనే బలమైన దేశ నిర్మాణం సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో గెలిపిస్తే పెద్దమ్మ గుడి కట్టిస్తాం

**మొదటిపేజీ తరువాయి** – జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం రాజకీయ వేడిని మరింత పెంచుతోంది. బంజారాహిల్స్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిన పెద్దమ్మ గుడిని... జూబ్లీహిల్స్‌లో బీజేపీని గెలిపిస్తే పునర్నిర్మిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ప్రకటన చేశారు. బీజేపీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ఆయన, ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ అంటే కేవలం అద్దాల మేడలు కాదని, ఇక్కడ ఎన్నో బస్తీలు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఈ బస్తీల అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. "గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌పై కోపంతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేశారు. ఇప్పుడు కాంగ్రెస్‌పై కోపంతో మళ్లీ బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మరోసారి మోసపోతారు. బీజేపీతోనే నిజమైన అభివృద్ధి సాధ్యం" అని బండి సంజయ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కయ్యాయని బండి సంజయ్ ఆరోపించారు. ఈ రెండు పార్టీలు లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు. ఇదే సమయంలో ఎంఐఎం పార్టీని కూడా లక్ష్యంగా చేసుకున్నారు. "జూబ్లీహిల్స్‌లో పోటీ చేసే దమ్ము ఎంఐఎంకు లేదా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ఆసక్తిని రేపుతోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇది కీలకం కావడంతో ప్రధాన పార్టీలన్నీ ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఇవాళ్టితో నామినేషన్ల స్వీకరణ గడువు ముగియనుండగా, రేపటి నుంచి నామినేషన్ పత్రాల పరిశీలన జరగనుంది. ఉపసంహరణకు ఈ నెల 24 వరకు గడువు ఉంది.



# రియాజ్ ఎన్‌కౌంటర్‌ను సుమోటోగా స్వీకరించిన మానవ హక్కుల కమిషన్




**మొదటిపేజీ తరువాయి** – నిజామాబాద్ కానిస్టేబుల్ హత్య కేసులో నిందితుడు రియాజ్ ఎన్‌కౌంటర్‌ను తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (ఎస్‌హెచ్‌ఆర్‌సీ) సుమోటోగా స్వీకరించింది. ఈ ఎన్‌కౌంటర్‌కు సంబంధించి నివేదికను సమర్పించాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది. నిజామాబాద్‌లో జరిగిన సంఘటన గురించి వార్తాపత్రికల్లో వచ్చిన కథనాలను మానవ హక్కుల కమిషన్ పరిగణనలోకి తీసుకుంది.నిందితుడు రియాజ్ సాయుధ రిజర్వ్ కానిస్టేబుల్ సర్వీస్ ఆయుధాన్ని లాక్కుని పారిపోవడానికి ప్రయత్నించాడని, ఆ తర్వాత పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారని, ఫలితంగా అతను మరణించాడని పోలీసులు చెబుతున్నారు. ఆత్మరక్షణ కోసం జరిగిన కాల్పుల్లో నిందితుడు రియాజ్ మృతి చెందినట్లు డీజీపీ కూడా ప్రకటించారు.రియాజ్ ఎన్‌కౌంటర్ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద జీవించే హక్కుకు సంబంధించిన ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తుతుందని ఈ సందర్భంగా మానవ హక్కుల కమిషన్ పేర్కొంది. నవంబర్ 24వ తేదీ లోగా ఈ సంఘటనకు దారి తీసిన పరిస్థితులను, కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్, పోస్టుమార్టం నివేదికను అందజేయాలని డీజీపీని ఆదేశించింది.అక్టోబర్ 17న నిజామాబాద్ సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను రౌడీషీటర్ రియాజ్ పొడిచి చంపాడు. పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న రియాజ్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకు వెళుతుండగా రియాజ్ కత్తితో దాడి చేశాడు. కానిస్టేబుల్ ప్రమోద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ క్రమంలో రియాజ్‌ను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. గాయపడిన రియాజ్‌ను పోలీసులు నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఓ కానిస్టేబుల్ నుంచి గన్ లాక్కుని పారిపోయే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో పోలీసులు ఆత్మరక్షణ కోసం జరిపిన కాల్పుల్లో రియాజ్ మరణించాడు.

# అధికారుల నిర్లక్ష్యంతో.!

రోడ్డున పడ్డ హరితహారం మొక్కలు..!!

ఏదుల రిజర్వాయర్ డ్యాం దగ్గర పడేసిన మొక్కలు

ఎండిపోతున్న హరితహారం మొక్కలు



**అక్షర విజేత గోపాల్పేట్ ,రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని కొంకలపల్లి గ్రామం నుండి ఏదుల మండల కేంద్రానికి వెళు న్న ఏదుల రిజర్వాయర్ దగ్గర హరితహారం మొక్కలు విచ్చలవిడిగా రోడ్డు పక్కన పడేయడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రభుత్వం హరితహారం మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని ఆదేశాలు ఇవ్వగా, అధికారులు మాత్రం తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. మొక్కలను సరిగ్గా నాటక వాటికి నీరు పోయాక హరితహారం మొక్కలు విలవిలలాడుతున్నాయి. పూర్తి మొత్తంలో ఇష్టానుసారంగా పడేయడంతో కెనాల్ దగ్గర నీరు ఉన్నా కనీసం మొక్కలకు తేమ లేదపోయిందని స్థానికులు పేర్కొన్నారు. ఇట్టి మొక్కలను రోడ్డు పక్కన విచ్చలవిడిగా పడేసిన వారిపై పై అధికారులు చర్య తీసుకోవాలని స్థానికులు తెలిపారు.

## మహా అన్న ప్రసాద వితరణలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వడ్డెబోయిన





**అక్షర విజేత ఖమ్మం టౌన్ :** ఖమ్మం నగరంలోని ప్రభాత్ టాకీస్ దగ్గరలో గల భక్త ఆంజనేయ హనుమాన్ మందిరం వద్ద హనుమాన్ అన్న ప్రసాద వితరణ భక్త బృందం వారి ఆధ్వర్యంలో జరిగిన మహా అన్నదాన కార్యక్రమానికి.ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం జరిగిన మహా అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు అని తెలియజేయుచున్నాము. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ హనుమాన్ అన్నప్రసాద వితరణ భక్త బృందం నెల నెల అమావాస్య రోజున అమావాస్య అన్న ప్రసాదం జరుపుటకు నిర్ణయించి . మంగళవారం మహా అన్నప్రసాద కార్యక్రమానికి నన్ను ముఖ్యఅతిథిగా పిలవటం ఎంతో సంతోషంగా ఉందని భక్త బృందానికి మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ పూజారి గట్టు హరీష్,హనుమాన్ మహా అన్నప్రసాద వితరణ భక్త బృందం సభ్యులు నోముల శ్రీనివాసరావు, పంతంగి అశోక్, ఎం భాస్కర్, అశోక్,రేణుక 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి పూర్ణ, నగర కాంగ్రెస్ నాయకులు బండారు శ్రీనివాసరావు, మైనార్టీ అధ్యక్షులు ఎస్కె ఖాజా, ఏరువా కృష్ణమూర్తి, టిప్ టాప్ శ్రీనివాసరావు, గోజే వీరన్న, కూతురు రమేష్, గుజ్జురు శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నే కోరుకుంటున్న బస్తీ జనం

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి







**అక్షర విజేత షాద్నగర్ :** బస్తీ దవాఖానను పర్యటించిన ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి,ఎల్ రమణ 276,278 బూత్ లలో మాగంటి సునీతమ్మ గెలుపు కోసం ప్రచారం జూబ్లీహిల్స్ ప్రజలందరూ కేసీఆర్ నే కోరుకుంటున్నారని జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార సందర్భంగా ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి,ఎల్ రమణ అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా మాగంటి సునీతమ్మ గెలుపు కొరకు సోమాజిగూడ డివిజన్లోని అంబేద్కర్ నగర్ పోలింగ్ బూత్ 276, 278 లో ఎన్నికల ప్రచార అనంతరం బస్తీ దవాఖానను పర్యటించారు ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి,ఎల్ రమణ.ఈ ప్రచారంలో భూత్ ఇంచార్జిలు,స్థానిక నాయకులు, కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ వైపే

మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని మోమిన్ పేట్ మండల మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం మోమిన్ పెట్ మండల మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. ప్రజా పాలనలో ప్రజలందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, ప్రజలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ లాంటి అనేక పథకాలను ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు అందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు.

# పోలీసుల త్యాగం సమాజ బాధ్యతలు, మానవత్వం మేల్కొలుపు



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా

మారపాక రమేష్ కుమార్ అడ్వకేట్.









**అక్షర విజేత ఖమ్మం:-** నిజామాబాద్ లో జరిగిన కానిస్టేబుల్ ప్రమోద్ ఘటన మన మనస్సులను కలచివేసింది. నేరస్తుడు కత్తితో విచక్షణారహితంగా దాడి చేస్తుంటే, అక్కడున్న పౌరులు అడ్డుకోవడం గానీ, సహాయం చేయడం గానీ చేయలేదు. వీడియోలు, ఫోటోలు తీస్తూ నిలబడ్డారు. ఆ దృశ్యం ఒక ప్రశ్నలా మారింది "ఆపదలో ఉన్న సాటి మనిషికి సాయం చేయలేని సమాజంలో మనం ఉన్నామా?" అని పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సింది మనందరం, ఎందుకంటే ఇది కేవలం ఒక ఘటన కాదు, ఇది మన మనసుల్లోని మానవత్వం ఎక్కడ దాక్కుందో చూపించిన అద్దం. ప్రమోద్ లాంటి పోలీసు సిబ్బంది రోజూ మన రక్షణ కోసం నిద్ర మానేస్తారు, పండగలు మానేస్తారు, ప్రాణాలు పణంగా పెట్టి ప్రజల కోసం పని చేస్తారు. నేరస్థులను పట్టుకోవడం, ప్రజలను కాపాడడం, చట్టాన్ని నిలబెట్టడం, వీటన్నీ వారి రోజువారీ కర్తవ్యాలు. కానీ ఒక పోలీస్ తన విధిలో గాయపడుతున్నప్పుడు, రోడ్డుపై ఉన్నవారు చూసి కూడా సహాయం చేయకపోవడం మన సామాజిక చైతన్యం ఎక్కడికి చేరిందో ఆలోచించాల్సిన సమయం ఇది. స్వామి వివేకానంద చెప్పినట్లు ు "ఇఫ్ యు వాంట్ టూ నో హౌ మోరల్ ఏ మాన్ ఇస్, ఇమేజనీ ఏ సొసైటీ విత్అౌట్ ది పోలీస్ ు థెన్ యు విల్ సీ హిస్ ట్రూ నేచర్."

**"మనిషి ఎంత నీతిమంతుడో తెలుసుకోవాలంటే పోలీసులు లేని వ్యవస్థలో అతన్ని ఉంచితే తెలుస్తుంది."**

ఆ మాటలు ఇవాళ్టి పరిస్థితుల్లో గట్టిగా నినదించాలి. ఎందుకంటే పోలీసులు లేకుంటే సమాజం అస్తవ్యస్తమవుతుంది. శాంతి భద్రతలు కూలిపోతాయి. రక్షణ లేకుండా మనం ఒక్క అడుగు కూడా వేయలేము. కానీ అటువంటి రక్షకులు ప్రమాదంలో ఉన్నప్పుడు మనం చేతులు ముడిచి నిలబడటం అన్యాయం కాదు, అది మనిషితనానికే అవమానం. పోలీసుల త్యాగం మనం ఊహించలేనిది. వర్షంలోనూ, ఎండలోనూ, అర్ధరాత్రిలోనూ వీరు విధుల్లో ఉంటారు. మనం సురక్షితంగా నిద్రపోవడం, పండగలు జరుపుకోవడం, పిల్లలు పాఠశాలలకు వెళ్లడం ఇవన్నీ వీరి కృషి ఫలితం. ప్రమోద్ లాంటి ధైర్యవంతులే ఈ దేశపు అసలైన రక్షకులు. వాళ్ల కోసం ఒక మౌనం కాకుండా, ఒక చైతన్యం మనలో మేల్కొలవాలి. సమాజం అంటే కేవలం మనం సుఖంగా ఉండడం కాదు ఇతరుల బాధను కూడా మనదిగా భావించడం. ఎవరైనా ప్రమాదంలో ఉన్నప్పుడు సహాయం చేయడం మన పౌరబాధ్యత. చిన్నపాటి సాయం కూడా ఒక ప్రాణాన్ని నిలబెట్టగలదు. ఎమర్జెన్సీ సర్వీసుకు కాల్ చేయడం, గాయపడిన వారిని ఆసుపత్రికి తీసుకెళ్లడం ఇవన్నీ ఒక సజీవ సమాజం లక్షణాలు. మనం "వీడియో" తీసే సమాజంగా కాకుండా, "విలువలతో స్పందించే" సమాజంగా మారాలి. ప్రమోద్ ఘటన మనకు చెబుతున్నది చాలా స్పష్టంగా ఉంది పోలీసులు మన కోసం ఉన్నారు, కానీ మనం కూడా వారి కోసం ఉండాలి. వారి కుటుంబం బాధలో ఉన్నప్పుడు మనం కనీసం ఒక సానుభూతి చూపించాలి. వారి త్యాగం మన రక్షణ కవచం అని గుర్తుంచుకోవాలి. స్వామి వివేకానంద మరోసారి చెప్పిన మాటలు ఇక్కడ అత్యంత ప్రాసంగికం "థె అలొనె లైవ్ హూ లైవ్ ఫర్ అ దర్స్బీ ది రెస్ట్ అర్ మోర్ డెడ్ ధాన్ అలీవ్." "ఇతరుల కోసం జీవించే వారే నిజంగా బ్రతికినవారుబీ మిగతావారు చనిపోయినట్టే." ఈ మాటలు మన సమాజానికి దిశ చూపాలి. మనం బాధపడే వారిని పక్కన పెట్టి జీవిస్తే, మనిషితనం మృతమవుతుంది. మన చుట్టూ ఉన్న పోలీస్ అన్నలు మన భద్రతకు బలమైన అడ్డుకట్ట. వారి జీవితమే మన శాంతి భద్రతలకు మూలం. వారిని గౌరవించాలి, వారిని రక్షించాలి, వారికి సహాయం చేయాలి. వారు మనకోసం ఒక ప్రమాదంలో ఉన్నప్పుడు మనం నిర్లక్ష్యం చేయడం కాదని, బాధ్యతగా వ్యవహరించడం మన సమాజం యొక్క నిజమైన మానవత్వం.

ప్రమోద్ సంఘటన మనకు ఒక పాఠం,మనం స్పందించని ప్రతిసారీ ఒక ప్రాణం మాయమవుతుంది. మనం ఒక్క అడుగు ముందుకు వేసిన ప్రతిసారీ ఒక ప్రాణం నిలబడుతుంది. పోలీసులు దేశానికి రక్షకులు అయితే, పౌరులు సమాజానికి నైతిక రక్షకులు కావాలి. ప్రమోద్ త్యాగం మనందరికీ ఒక మేల్కొలుపు కావాలి. మనమందరం కలసి నిలబడి చెప్పాలి "మనకు రక్షణ ఇచ్చే పోలీస్ అన్నలకు, మేమే రక్షణగా ఉంటాం."

# పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నది







రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం.

నేలపట్ల గ్రామ అభివృద్ధికి 6 కోట్ల 31 లక్షల నిధులు మంజూరు.

ధర్మ తండా గ్రామ అభివృద్ధికి 5 కోట్ల 95 లక్షల నిధులు మంజూరు.

కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి.

**అక్షర విజేత ఖమ్మం:-** పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.

**ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ**

నేలపట్ల గ్రామంలో ముదిగొండ రోడ్డు నుంచి కొత్త చెరువు వరకు 2 కోట్ల 75 లక్షలతో బీటి రోడ్డు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. మునిగేపల్లి నుంచి వీరేంద్ర స్వామి దేవస్థానం వయా వెంకటాపురం మీదుగా 8 కిలోమీటర్ల మట్టి రోడ్డు 3 కోట్ల రూపాయలతో మంజూరు చేశామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. నేలపట్ల గ్రామంలో 34 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, మరో 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అంగన్వాడి భవనానికి 5 లక్షల రూపాయలు, త్రాగునీటి మరమ్మతు పనులకు రెండు లక్షల రూపాయలు, ప్రజా ప్రభుత్వంలో గడిచిన 22 నెలల కాలంలో 6 కోట్ల 31 లక్షల రూపాయలు నేలపట్ల గ్రామ అభివృద్ధికి మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ధర్మతండ గ్రామంలో 3 కోట్ల 75 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. లోక్య తండా నుంచి ధర్మ తండా వరకు కోటి 26 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన రోడ్డు ప్రస్తుతం టెండర్ దశలో ఉందని, వర్షాకాలం లోపు ఆ రోడ్డు శంకుస్థాపన చేస్తామని, రాబోయే వర్షాకాలంలోపు ఈ రోడ్లు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు. గత 22 నెలల కాలంలో ప్రజల ఆశీర్వాదంతో ధర్మతండా గ్రామానికి 46 లక్షలతో అంతర్గం సిసి రోడ్లు నిర్మించుకున్నామని అన్నారు. 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనం నిర్మించామని, మొత్తం ధర్మతండా గ్రామానికి 5 కోట్ల 95 లక్షల నిధులు అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పేదల ఆశీర్వాదంతో వచ్చిన ప్రజా ప్రభుత్వం పేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తు, ఉగాది నుంచి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం, నూతనంగా పేద కుటుంబాలకు రేషన్ కార్డుల జారి, పాత రేషన్ కార్డులలో నూతన సభ్యుల పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.రైతును రాజు చేయడంలో భాగంగా మొదటి ఏడాదిలో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని, ప్రస్తుత సీజన్లో కూడా బోనస్ ఇవ్వడానికి క్యాబినెట్ నిర్ణయించిందని, రాబోయే వారం నుంచి పది రోజులలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు. పేద ప్రజలకు భరోసా, ధైర్యం అందించేలా ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం నిర్మిస్తుందని, పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫాలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున రాష్ట్రంలో మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, మన నేలపట్ల గ్రామంలో మొదటి విడత క్రింద 18 ఇండ్లు మంజూరు చేశామని, పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. పేదల పక్షపాతిగా ఉన్న ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు.

**కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

నేలపట్ల గ్రామంలో 2 కోట్ల 75 లక్షలతో ముదిగొండ రోడ్డు నుంచి కొత్త చెరువు వరకు, ధర్మతండ గ్రామంలో 3 కోట్ల 75 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి వెంకట్రామాపురం ఆర్ అండ్ బి రోడ్డు వరకు వయా ధర్మతండ బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు నేడు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గ్రామాలలో నిర్మించబోయే బీటీ రోడ్ల వల్ల రైతులకు రోడ్ కనెక్టివిటీతో పంట కొనుగోలు కేంద్రాలకు తరలింపుకు వెసులుబాటు కలుగుతుందని, రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో ఇంజనీరింగ్ అధికారులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం



జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం అని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అన్నారు.ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా నిర్వహించే పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్, ప్రతీక్ జైన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పోలీస్ అమరవీరుల బలిదానం దేశానికి గర్వకారణమని కొనియాడారు. పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు అత్యంత విలువైనవని సమాజంలో భద్రత, శాంతిని కాపాడటంలో పోలీసులు నిరంతరం పోరాడుతున్నారని ఆయన అన్నారు. దేశ సరిహద్దుల్లో 1959లో జరిగిన చైనా దళాల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 10 మంది వీరుల స్మారకార్థం ఈ రోజును జరుపుకోవడం మనందరి బాధ్యత అని వారి ధైర్యసాహసాలు, దేశభక్తి భావితరాలకు ఎంతో ఆదర్శమన్నారు. జిల్లా పరిపాలనలో పోలీస్ వ్యవస్థ పాత్ర చాలా కీలకమని, జిల్లా ప్రజల తరఫున అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ,దేశ అంతర్గత భద్రతను కాపాడుతూ, చట్టాన్ని అమలు చేస్తూ ప్రాణాలు కోల్పోయిన వీర పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. పోలీస్ ఉద్యోగం కేవలం విధి నిర్వహణ మాత్రమే కాదని, ప్రజలకు సేవ చేసే మహత్తర అవకాశంగా భావించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో మన జవాన్లు చేసిన, చేస్తున్న కృషి వెలకట్టలేనిది. వారి నిస్వార్థ సేవ మరియు త్యాగాలు జిల్లా పోలీసులకు నిత్య స్ఫూర్తిగా నిలుస్తాయని ఆయన అన్నారు. అమరవీరుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా నేటి నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన "జాతీయ ఐక్యత దినోత్సవం" అక్టోబర్ 31వ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి సంధార్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లో విద్యార్థులకు, పోలీస్ అధికారులకు వ్యాసరచన పోటీలు, రక్తదాన కార్యక్రమాలు, సైకిల్ ర్యాలీలు మొదలగు వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయ వంతం చెయ్యాలని జిల్లా ఎస్పి కే. నారాయణ రెడ్డి కోరారు. పోలీస్ పరేడ్ అనంతరం అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, అదనపు ఎస్పి బి.రాములు నాయక్ జిల్లా లోని పోలీస్ అధికారులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయుధ దళాల గౌరవ వందనం మధ్య జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు.ఇట్టి కార్యక్రమం వికారాబాద్ డిఎస్పి లు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ , బాల కృష్ణ రెడ్డి , డిసిఆర్బి డిఎస్పి జానయ్య , డిటిసి డిఎస్పి శ్రీనివాసులు ,ఆర్ డిఎస్పి వీరేష్ ఇన్స్పెక్టర్ లు,ఆర్ఐ లు,ఎస్ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల సంరక్షణలో పోలీసుల పాత్ర కీలకం











జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

విపత్కర సమయాల్లో మొదటగా స్పందించేది పోలీసులు మాత్రమే.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సహకారం మరువలేనిది.

ప్రతి పౌరులు పోలీసుల గొప్పతనం తెలుసుకోవాలి

పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:-** శాంతి భద్రతల సంరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా మంగళవారం పోలీసు పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించిన పోలీసు అమరవీరులకు ప్రతి ఒక్కరూ నివాళులు అర్పించాలని అన్నారు. ప్రభుత్వంలో ప్రతి శాఖ పని తీరులో పోలీస్ సహకారం సంపూర్ణంగా ఉంటుందని అన్నారు. భూ సేకరణ, ధాన్యం కొనుగోలు, ఎన్నికల నిర్వహణ, శాంతియుతంగా వేడుకలు జరగాలన్నా కూడా ప్రతి ఒక్క అంశంలో పోలీస్ సహకారం అవసరమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఖమ్మం జిల్లా యంత్రాంగానికి పోలీసులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని అన్నారు. దీపావళి, హోళి, వినాయక నిమజ్జనం వంటి అనేక పండుగలు ప్రశాంతంగా జరుపు కోవడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రతి పౌరులు పోలీసుల గొప్పతనం తెలుసుకోవాలని, కృతజ్ఞతగా ఉండాలని, కానిస్టేబుల్ నుంచి డీజీపి వరకు నేర నియంత్రణ కోసం పాటు పడుతారని అన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన వెంటనే 100 కు ఫోన్ చేస్తారని, అన్ని విపత్కర సమయాలలో మొదటగా స్పందించేది పోలీసులు మాత్రమే నని, 24 గంటల పాటు డ్యూటీలో ఉంటారని అన్నారు. పోలీసులు ప్రతిరోజు కుటుంబ సమయాన్ని త్యాగం చేస్తూ మన కోసం విధులు నిర్వహిస్తున్నారని, అటువంటి వారిపట్ల మనం నిరంతరం గౌరవ భావంతో ఉండాలని అన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు శాంతి చేకూరాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

**కార్యక్రమంలో పోలీసు కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ**

21 అక్టోబర్ 1959 లద్దాక్ ప్రాంతంలో దేశ సరిహద్దు కాపాడటంలో 10 మంది సిఆర్పిఎఫ్ సిబ్బంది చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి మరణించారని, విధులలో ఉండి మరణించిన పోలీసుల త్యాగాలకు చిహ్నంగా మనం నేడు పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. గత సంవత్సర కాలంగా భారత దేశ వ్యాప్తంగా శాంతిభద్రతలు కాపాడేందుకు 191 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రతి పోలీసు వ్యక్తికి దేశం మొదటి ప్రాధాన్యతగా ఉండాలని అన్నారు.

**డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ**

పోలీస్ యూనిఫామ్ చాలా పెద్ద బాధ్యత అని, ప్రతి రోజు క్రిమినల్స్ తో పోరాటం, చాలా కష్టాలతో విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. సమాజంలో శాంతి భద్రతలు పకడ్బందీగా ఉండాలంటే పోలీసులు సరిగ్గా పని చేయాలని అన్నారు. పోలీసులు సరిగ్గా పనిచేస్తున్నారు అంటే దానికి వారి కుటుంబాలు కూడా చాలా సహకరిస్తున్నాయని తెలిపారు. అనంతరం విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు స్మారక స్థూపం వద్ద జిల్లా కలెక్టర్, పోలీసు కమీషనర్, అటవీశాఖ అధికారి పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ పేరడ్ మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించగా, పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబీకులు పూలమాలలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. తొలుత, అమర వీరుల స్మృత్యర్థం సాయుధ బలగాలు పెరేడ్, గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించారు. అనంతరం పోలీసు ఆయుధాలు కిందకు దింపి వందనం చేసి రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి లు ప్రసాద రావు, రామానుజం, పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి













సంస్మరణ దినోత్సవంలో ఐ.జీ, కలెక్టర్, సీ.పీ

విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహరహం శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని మల్టీ జోన్ ఐ.జీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్టీ జోన్ ఐ.జీ, కలెక్టర్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, విరామం లేకుండా అనునిత్యం, ప్రతి క్షణం పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో నిమగ్నం అయి ఉంటారని అన్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే అనేక సవాళ్లను తమ ప్రాణాలను పణంగా పెట్టీ ధైర్యంగా ఎదుర్కొంటారని ఐ.జీ అన్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవలే నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అసాంఘిక శక్తుల చేతిలో ప్రమోద్ కుమార్ అనే పోలీసు వీర మరణం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరుల త్యాగాలను వృధా కానివ్వమని, వారి స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. శాంతి భద్రతలు సజావుగా ఉన్నప్పుడే సమాజం, దేశం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు సమర్ధవంతంగా అందాలంటే శాంతిభద్రతలు నెలకొని ఉన్నప్పుడే సాధ్యపడుతుందని అన్నారు. ఈ దిశగా అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసుల సేవలు, వారి త్యాగాలు అనన్యసామాన్యమైనవని కొనియాడారు. కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా ఎలాంటి విపత్తు సంభవించినా, ముందుగా స్పందించేది పోలీసులేనని గుర్తు చేశారు. పండుగలు, వీ.వీ.ఐ.పీల పర్యటనలు ఇలా ఏ రకంగా చూసినా పోలీసులు అందిస్తున్న సేవలు అనితర సాధ్యమైనవని కలెక్టర్ శ్లాఘించారు. మన దేశంలో, ముఖ్యంగా రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఎంతో పటిష్టంగా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో మారుతున్న నేర స్వరూపానికి అనుగుణంగా పోలీసులు సైతం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అతి తక్కువ వ్యవధిలో ఎంతో చాకచక్యంగా సైబర్ నేరాలను ఛేదిస్తూ, నేరస్థుల ఆటకట్టిస్తున్నారని అన్నారు. పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ, ఈ ఏడాది దేశవ్యాప్తంగా 191 మంది పోలీసులు అమరులయ్యారని అన్నారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 1986 నుండి ఇప్పటివరకు 18 మంది పోలీసులు అసాంఘిక శక్తులతో పోరాడుతూ అసువులు బాశారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా తమ కర్తవ్య నిర్వహణలో ఎల్లవేళలా పోలీసులు ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లవేళలా చేదోడువాదోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబీకులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఏసీపీలు, సీఐలు, ఎస్.ఐలు, పోలీసు సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పంచాక్షరి అన్నదాన సేవా సమితికి ఏడు వసంతాలు

ప్రతి అమావాస్యకు అన్నదానం.

పంచాక్షరి అన్నదాన సేవా సమితి, ఖమ్మం.

**అక్షర విజేత ఖమ్మం:-** 'అన్నదానం అన్ని దానాల కంటే మిన్న' అనే నినాదంతో ప్రతి నెల అమావాస్య రోజున నిరుపేదలకు అన్నదానం చేస్తూ పంచాక్షరి అన్నదాన సేవా సమితి ఏడు వసంతాలు పూర్తి చేసుకుంది. 2018 దీపావళి రోజున ఐదుగురు స్నేహితులు ఆకలితో ఉన్నవారికి భోజనం పెట్టాలనే సేవా దృక్పథంతో ఖమ్మం వైరా రోడ్ లో గల జలాంజనేయ స్వామి గుడి ముందర ప్రారంభించిన ఈ సమితి, నేటికీ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తోంది.

**కరోనా కాలంలో మానవత్వాన్ని చాటుకున్న పంచాక్షరి సభ్యులు.**

కోవిడ్ కాలంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్ బాధితులకు, ఇతర రోగులకు ప్రతిరోజు అల్పాహారం అందించడం తో పాటు వెనుకబడిన కాలనీలలోని పేద కుటుంబాలకు, పేపర్ బాయ్స్‌కు గుడ్లు, నిత్యావసర సరుకులు, మాస్కులు పంపిణీ చేయడం జరిగింది.



**పంచాక్షరి ఆధ్వర్యంలో దుర్గా నవరాత్రులు.**

2021 నుండి ప్రతి సంవత్సరం దుర్గానవరాత్రి వేళ కుంకుమపూజ, సరస్వతీ పూజ, అన్నవితరణ కార్యక్రమాలు, సద్దుల బతుకమ్మ వేడుకలను బోనకల్ రోడ్ జవ్వాజి రెసిడెన్సీ వద్ద అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారు.

**2023 లో సొసైటీ రిజిస్ట్రేషన్.**




సేవా కార్యక్రమాలు నిరంతరంగా సాగుతుండడంతో సమితిని ఆగస్టు 28, 2023న 165/2003 నంబరుతో అధికారికంగా సొసైటీగా నమోదు చేశారు.

**పంచాక్షరి అన్నదాన సేవా సమితి సభ్యులు.**

సమితి అధ్యక్షులుగా జవ్వాజి వీరాంజనేయులు, కోశాధికారులుగా తాటికొండ మల్లికార్జున్, గాయత్రి, జనరల్ సెక్రటరీగా చిలుకూరు ఉపేందర్, సభ్యులుగా పంతంగి శ్రీ కోటేశ్వరరావు, జంజీరాల శ్రీకాంత్, శ్రీజ, గుంటూరు నాగేశ్వరరావు, పడాల శ్రీనివాసరావు, జనార్ధన్ గుప్త, చుండూరు అజయ్, రమేష్, గుడిపూడి సుహాసిని, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## కృష్ణ రైల్వే స్టేషన్‌లో ప్రమాదం.. వ్యక్తికి గాయాలు



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తికి గాయాలైనట్లు రైల్వే పోలీసులు తెలిపారు రైలు నుంచి ఆయన జారిపడినట్లు అనుమానిస్తున్నారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు ఆ వ్యక్తిని రాయచూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన వివరాలు ఇంకా తెలియరాలేదని రైల్వే పోలీసులు తెలిపారు.

## దీపావళి అమావాస్య విశిష్ట మైంది

కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** దీపావళి అమావాస్యను పురస్కరించుకుని న్యూ బోయినపల్లి బాపూజీనగర్ శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయంలో దాత మర్రి పుష్పల్ రెడ్డి ఆధ్వర్యంలో, అలాగే చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ దీపావళి అమావాస్య ఎంతో విశిష్టమైన రోజు. చెడుపై మంచిని సాధించడానికి ప్రతీకగా ఈ రోజు దీపాలు వెలిగించడం జరుగుతుంది, దీపావళి సందర్భంగా భక్తి, దానం, సేవ అనే మూడు విలువలను మన జీవన విధానంలో ఆచరించడం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమాల్లో రామరావు, నరేందర్, అజిత్, పుట్టినరసింహ, ప్రేమ్ ముదిరాజ్, శ్రీకాంత్, దుర్గయ్య, అలాగే కట్టమైసమ్మ ఆలయం వద్ద క్రాంతి, అరుణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివి... ఎస్.హెచ్.ఓ మధు

ఘనంగా మంచాల పోలీస్ స్టేషన్ లో అమరవీరుల దినోత్సవం.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని మంచాల ఎస్.హెచ్.ఓ మధు తెలిపారు. రంగారెడ్డి జిల్లా మంచాల పోలీస్ స్టేషన్ లో పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరులైన మంచాల పోలీసులకు ఘనంగా నివాళులు అర్పించారు. సిఐ మధు 2001 సంవత్సరంలో విధి నిర్వహణలో అమరులైన ఎస్సై సైదయ్య, కానిస్టేబుల్ సాయిలు చిత్రపటాలకు పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ అమరులైన పోలీసుల త్యాగాలను గుర్తించుకుంటూ పోలీసుల సేవలు కొనియాడారు. పోలీసులు తమ విధి నిర్వహణలో భాగంగా భార్యా పిల్లలకు, కుటుంబ సభ్యుల సమయం కేటాయించలేని పరిస్థితులు ఉన్న శాంతి భద్రతల పరిరక్షణ, కర్తవ్యాసాధనతో దేశం రక్షణ కోసం పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వంశీ, ఎఎస్ఐ సతీష్, హెడ్ కానిస్టేబుల్స్ దేవానంద్, కృష్ణ, దామోదర్, వేణుగోపాల్, శ్రీను, గాలిబ్, సాయిరాం, ప్రభు కుమార్, స్వాతి, చైతన్య, శిరీష, జంగమ్మ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డి కి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వజ్రష్ యాదవ్ పరమేశ్వర్ రెడ్డి



**అక్షర విజేత ఉప్పల్ కాప్రా :** మేడ్చల్ జిల్లా పరిధిలోని ఉప్పల్ మేడ్చల్ నియోజకవర్గం పార్టీ అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి మరియు తోటకూర వజ్రష్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని ఉప్పల్ ,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ,వజ్రేష్ యాదవ్ టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి బూపతి రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం వేం నరేందర్ రెడ్డిగారికి పరమేశ్వర్ రెడ్డి ,వజ్రేష్ యాదవ్,బూపతి రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు.

## అందెల ఆగమయ్య పార్థవా దేహానికి నివాళులు అర్పించిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు







**అక్షర విజేత మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు తండ్రి అందెల ఆగమయ్య, పార్థివ దేహానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,, భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకటరమణారెడ్డి,పైడి రాకేష్ రెడ్డి,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, మాజీ రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు..హాజరై పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు శ్రీరాములు కుటుంబ సభ్యులను పరామర్శించరు,

# మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి నివాసంలో ఉప ఎన్నికలపై సమావేశం

హాజరైన ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి,యల్ రమణ,

ఎమ్మెల్యేలు లక్ష్మా రెడ్డి,మర్రి రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



**అక్షర విజేత, షాద్ నగర్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి,యల్ రమణ,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి,మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి.ఈ సందర్భంగా సోమాజిగూడ డివిజన్లోని అన్ని పోలింగ్ భూతులలో ప్రచార కార్యక్రమాల ఏర్పాటు పై చర్చించి మాగంటి సున్నితమ్మకు సోమాజిగూడ డివిజన్లో అధిక మెజారిటీ అందించేలా కృషి చేయాలని చర్చించారు.

# కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడులు

26 ద్విచక్ర వాహనాలు, కోడిపుంజులు, నగదు స్వాధీనం



**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు :** వెంకటాపురం మండలం తిప్పాపురం అడవి ప్రాంతంలో కోడి పందాలు జరుగుతున్నాయన పక్కా సమాచారంతో వెంకటాపురం పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. పోలీసుల రాకను పసిగట్టిన పందెం రాయుల్లు ద్విచక్ర వాహనాలను వదిలి అడవుల్లోకి పరారయ్యారు. ఈ దాడుల్లో 26 ద్విచక్ర వాహనాలు. మూడు కోడిపుంజులు, 8 కోడి కత్తులు 4000 నగదును స్వాధీనం చేసుకొని నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను వస్తువులను వెంకటాపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ దాడుల్లో వెంకటాపురం సీఐ. ముత్యం రమేష్, ఎస్సై తిరుపతిరావు, ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతిరావు. మీడియాకు ప్రకటనలో తెలిపారు.

# పత్తి రైతులు విధిగా కపాస్ కిసాన్ యాప్ స్మార్ట్ ఫోన్లో ఇన్స్టాల్ చేసుకోవాలి





**అక్షర విజేత నర్సింహులపేట :** మండలంలోని జయపురం, బాసు తండా మరియు బక్క తండా గ్రామాలలో పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి జి. వినయ్ కుమార్ మంగళవారం రోజున పరిశీలించి రైతులకు భారత ప్రభుత్వం పత్తి కొనుగోలు కోసం నూతనంగా ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ గురించి రైతులకు వివరించడం జరిగింది. రైతులు వారి యొక్క స్మార్ట్ ఫోన్లో యాప్ ను ఇన్స్టాల్ చేసుకొని దానిలో స్లాట్ బుకింగ్ చేసే విధానం గురించి వివరించడం జరిగింది. మరియు జయపురం గ్రామంలో మొక్కజొన్న పంటను విత్తనం వేసే పద్ధతిని మరియు విత్తనశుద్ధి గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.


# గోదావరిలో గల్లంతైన మృతదేహం లభ్యం





**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు :** వెంకటాపురం మండలంలోని ఆలుబాక గ్రామానికి చెందిన షేక్ పాషా (35) ఆదివారం గోదావరిలో మునిగిపోయిన విషయం తెలిసిందే. సమాచారం అందుకున్న వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు. సిఐ. ముత్యం రమేష్. ఆధ్వర్యంలో రెండు రోజులగా గాలింపు కొనసాగగా మంగళవారం ఉదయం అతని మృతదేహం లభ్యమయింది. పూర్తి వివరాల్లోకి వెళితే. ఆదివారం గోదావరి మధ్యలోని గడ్డకు కూలి పని నిమిత్తం వెళ్లి తిరిగి వస్తున్న సమీపంలో డ్యామ్ మడుగులో గల్లంతయ్యాడు షేక్ పాషా కు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ కుటుంబానికి ఆధారం మృతుడు షేక్ బాషా కావడంతో దిక్కుతోచని స్థితిలో కుటుంబం వెళ్ళిపోయింది.షేక్ బాషా మృతి పట్ల ఆలుబాక గ్రామం శోక సముద్రంలో మునిగిపోయింది. మృతదేహాన్ని పోలీసు వారి ఆధ్వర్యంలో పోస్టుమార్టం కోసం పంపించారు. మృతుడు పేద కుటుంబానికి చెందిన వాడు కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# వార్డు 2లో ఘనంగా అమావాస్య అన్నదాన కార్యక్రమాలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** అమావాస్య సందర్భంగా వార్డు 2 పరిధిలోని ఉషా గోడౌన్స్, రసూల్‌పురా ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా, బోయిన్‌పల్లి కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్, మాజీ మార్కెట్ డైరెక్టర్ అరు?ణ్ యాదవ్, దేవళ్లపల్లి శ్రీనివాస్ పాల్గొని, భక్తులకు అన్నదానం చేసి సేవా కార్యక్రమాల్లో భాగమయ్యారు. అన్నదాన కార్యక్రమాలను ఓం ప్రకాష్, పావన్, చైతు, నిర్వాహకులు జాజుల సాయి, జాజుల క్రాంతి సమన్వయంతో నిర్వహించారు. అలాగే వార్డు 2 నిర్వాహకులు రవికుమార్, నర్సింహరెడ్డి, సంగా రెడ్డి, కృష్ణా రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలో సేవా భావం, భక్తి, ఐక్యతా స్ఫూర్తిను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాలలో ఘనంగా పోలీస్ అమర వీరుల దినోత్సవం








పోలీస్ అమర వీరులకు వందనం

శాంతిభద్రతలు కాపాడడంలో పోలీసుల పాత్ర ప్రధానం

సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ ఉషారాణి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పోలీసుల అమరవీరుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. అమరులైన పోలీస్ స్థూపం గల చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ముందుగా పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి పోలీసు అమరవీరులకు వందనాలు తెలుపుతూ కొన్ని విషయాలు పాఠశాల విద్యార్థులకు తెలియజేశారు. అసాంఘిక కార్యక్రమాల పై ఉక్కు పాదం మోపుతూ శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంలో పోలీసులది కీలక పాత్ర అని ఆమె విద్యార్థులకు తెలియజేశారు. ప్రజలకు రక్షణ కల్పించే క్రమంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ఆమె తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన వారి సేవలను స్మరించుకునేందుకు ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామ న్నారు.

**ఆ త్యాగం మరవలేము**

భారత చైనా సరిహద్దులోని లడక్ ప్రాంతంలో 1959 అక్టోబర్ 21న చైనా సైనికుల దాడిలో పదిమంది పోలీస్ జవాన్లు నేలకొరిగారన్నారు. వారి మృత దేహాలను సొంత ప్రాంతాలకు తరలించలేని పరిస్థితి. దీంతో అక్కడే ఖననం చేశారన్నారు. వారి త్యాగాలకు గుర్తుగా అప్పటినుంచి ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని జరుపుకోవడం సాంప్రదాయంగా వస్తుందన్నారు.

**శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసుల పాత్ర ప్రధానం**

దేశ సరిహద్దులు, దేశ ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ పాత్ర ప్రధానమైందని ఉషారాణి విద్యార్థులకు తెలిపారు. దేశ రక్షణలో ప్రాణ త్యాగం చేసిన వారిని గుర్తించుకోవాలని చెప్పారు. దేశ సరిహద్దులు, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ సిబ్బందికి జోహార్లు తెలియజేశారు.

**పోలీస్ అంటేనే బాధ్యత**

పోలీసు ఉద్యోగం అంటే బాధ్యతతో కూడుకున్నదని ఉషారాణి విద్యార్థులకు వివరించారు. ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణలో భాగంగా కొన్నిసార్లు అసాంఘిక శక్తుల చేతుల్లో వీరమరణం పొందక తప్పదు అన్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకునేందుకె ఈ అమరుల సంస్మరణ దినోత్సవం అన్నారు.పోలీస్ అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం




రాజ్యాంగానికి,రాజ్యానికి సలాం చేస్తాం

విధి నిర్వహణకు బానిసలం, ప్రజలకు స్నేహితులం

కాపలా కాయడంలో విశ్వాస పరులం, ఖాకీ వస్త్రం మాకు ఆభరణం

**అక్షర విజేత ఎర్రుపాలెం :** శాంతి భద్రతలకు పరిరక్షణ సమాజ శ్రేయస్సు కోసం లాటి పట్టి దేశ రక్షణకై విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన ఓ అమర పోలీస్ వీరులారా, త్యాగదనులారా మీకివే మా జోహార్లు.ఎర్రుపాలెం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ముద్దిన రమేష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా నివాళు లర్పించారు.తొలత అమరులకు శ్రద్ధాంజలి ఘటించి జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసు అంటే ప్రజలకు సమాజానికి ఒక ఆత్మీయ అనుబంధంతో పెను వేసుకున్న బంధం లాంటిది. విధి నిర్వహణలో అనేక ఆటుపోటులు రాజకీయ ఒత్తులు వీటన్నిటిని సమర్థంగా ఎదుర్కొని తమ డ్యూటీలు చేస్తుంటారు.ఆ క్రమంలోప్రాణాల సైతం లెక్కచేయకుండా రాత్రి అనక, పగలనకా, కాపలా కాయటం లో విశ్వాస పరులం,లా అండ్ ఆర్డర్ అదుపుపెట్టే దీరులం, సూర్యులం,వీరులం.కర్తవ్యం నిర్వహణలో రాజీపడని ప్రజలకు స్నేహితులం,విధి నిర్వహణ ప్రక్రియలో బానిసలం. చట్టం ముందు అందరు సమానులేని ఎవరు చుట్టం కాదని, రాజ్యాంగానికి రాజ్యానికి అందుకే సలాం చేస్తాం.మా సేవలకు యావత్ అవని లో చిన్న పెద్ద తేడా చూపని హృదయ సుమనసుకులం. కాకి వస్త్రం మాకు ఆభరణం,కులమత ప్రాంత జాతి భేదం లేని ప్రపంచ పరిసేవకులం. ప్రతి ఒక్కరూ పండగలు చేసుకుంటారు కానీ మాకు మాత్రం పండగ లేదు,పబ్బం లేదు, బంధువు లేదు, బాంధవ్యాలు లేవు డ్యూటీ ఏ మాకు ప్రాణం. సరిహద్దులు గాని పట్టణం ఏదైనా మా విధి నిర్వహణ మాకు మార్గ నిర్దేశం అందుకే మా త్యాగమయ్య జీవితం మీ సుఖ జీవనం కోసం రక్షణ కవచంలా విడువము, మిమ్ము ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుతాము, ప్రపంచాన్ని పోలిక లేని సేవకులం, జాతి జాగిలీలం ప్రగతి సహాయకులం. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల సంస్మరణ ఉత్సవాలు జరుపుకోవటం మన కర్తవ్యం వారికి ఘనమైన నివాళులర్పించడం మనందరి బాధ్యత. జోహార్లు పోలీసు అమరవీరులకు

# కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం






**అక్షర విజేత నర్సింహులపేట :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నికను మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆవరణలో మంగళవారం రోజున, కల్లు గీత కార్మిక సంఘం ఐదవ మండల మహాసభ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న హజరై వీరి ఆధ్వర్యంలో మండల కల్లుగీత కార్మిక సంఘ నూతన కమిటీని ఏకగ్రీవం చేశారు

**అధ్యక్షులు:**- డొనికెని రామన్న
**ప్రధాన కార్యదర్శి:**- చిర్ర సతీష్
**ఉపాధ్యాక్షులు:**- గుండగాని వెంకన్న
**కోశాధికారి:**- దొంతు రాంమూర్తి
**సహాయక కార్యదర్శి:**-చలమల్ల వెంకన్న
**గౌరవ అధ్యక్షులు:**- చలమల్ల యాదగిరి
**సోషల్ మీడియా కన్వీనర్:**-కోల యాకయ్య
ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

**ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి**

గౌని వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ప్రతి సొసైటీకి 5 ఎకరాలు భూమి ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలని, గీతకార్మికుల వృత్తి రక్షణ కోసం 500 కోట్లతో కార్పోరేషన్ ఏర్పాటు చేసి గీత వృత్తి చేసే ప్రతి కార్మికునికి మోటార్ బైక్, 50 ఏండ్లు నిండిన కార్మికులకు పింఛన్, గీత కార్మికులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా నూతన కల్లుగీత కార్మిక సంఘ అధ్యక్షుడు డొనికెన రామన్న మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవ ఎన్నుకకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపుతు, కల్లుగీత కార్మిక సంఘం హక్కుల సాధన కోసం పోరాడతానని గీత కార్మికుల అభ్యున్నతి, ఐక్యత కోసం కృషి చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారు గునిగంటి మోహన,గౌడ కుల అధ్యక్షులు డొనికెన జంపన్న, సీతారాములు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బారి నుండి రక్షించండి....




ములుగు అటవీ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా




**అక్షర విజేత,ములుగు ప్రతినిధి :** కోతుల భారీ నుండి ప్రజలను పంట పొలాలను రక్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అటవీ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేయడం జరిగింది. అనంతరం రేంజర్ శంకర్ గారికి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్ మాట్లాడుతూ జిల్లాలోని అనేక గ్రామాల్లో కోతుల సమస్యతో గడిచిన 10 సంవత్సరాలనుండి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పంటపొలాలను కోతులు సర్వనాశనం చేస్తున్నాయని అన్నారు. పెరట్లో ఏ పంట వేసుకున్న, కూరగాయలు పెట్టుకున్న , పండ్ల చెట్లు పెట్టుకున్న నాశనం చేస్తున్నాయని అన్నారు. కోతులు ఉదయం నుండి సాయంత్రం ఏడు గంటల వరకు ఎవరు దొరుకుతే వారి పైన దాడులు చేస్తూ కొరుకుతున్నాయని రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు సైతం కోతుల వల్ల ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయని అన్నారు. స్కూల్ పిల్లల సైతం ధైర్యంగా టిఫిన్ బాక్సులు పట్టుకొని వ్యాన్ ఎక్కే పరిస్థితి లేదన్నారు. అందుకనే కోతులను ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మరియు రెవెన్యూ డిపార్ట్మెంట్ గ్రామపంచాయతీలు సంయుక్తంగా కోతులను పట్టుకొని దట్టమైన అడవి ప్రాంతాల్లో వదిలివేయాలని అన్నారు. అదేవిధంగా కోతులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు కూడా చేయాలని అన్నారు. అడవిలో వదిలేసిన కోతులు తిరిగి గ్రామాల్లోకి రాకుండా అడవిలో వాటికి పండ్ల చెట్లను పెంచాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని తీసుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండిగపూర్ పాషా, అలువాల ఐలయ్య, రత్నం ప్రవీణ్, కుర్ర రాజు, పసుల కోటయ్య, కలువల రవీందర్, రెడ్డి రామస్వామి, జన్ను దేవేందర్, బాలేశ్వర్ , పల్లె నరసయ్య, చంటి, తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల పోలీసులు యువతకు స్ఫూర్తి

మహా రక్తదానంతో వందలాది ప్రాణాలకు రక్షకులయ్యారు ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌కు నిమ్స్ డైరెక్టర్ సన్మానం



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** హైదరాబాద్ నగర పోలీసుల సేవా మనసు మరోసారి చాటుకుంది. ప్రజల రక్షణలో నిర్విరామంగా పనిచేస్తూనే, సమాజ సేవలోనూ ముందంజలో నిలుస్తున్న జీడిమెట్ల పోలీసులు మహా రక్తదానం ద్వారా వందలాది ప్రాణాలకు రక్షకులయ్యారు. ఈ సందర్భంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌ను నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, అదనపు సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్ లు మంగళవారం నిమ్స్ ఆసుపత్రిలో సన్మానించారు.పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మహా రక్తదాన శిబిరంలో 412 మంది స్థానికులు పాల్గొని రక్తదానం చేశారు. వీరిలో 146 మంది దాతలు నిమ్స్ బ్లడ్ బ్యాంక్‌కు రక్తాన్ని అందజేశారు. ఈ రక్తనిధులు వేలాది ప్రాణాలను రక్షించగలవని డైరెక్టర్ బీరప్ప ప్రశంసించారు. యువతకు స్ఫూర్తినిచ్చేలా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని సూచించారు. ప్రస్తుతం అత్యవసర కేసులు, అవయవ మార్పిడి సమయంలో రక్తం కొరత పెద్ద సవాలుగా మారిందని తెలిపారు.ఈ సందర్భంగా జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ మాట్లాడుతూ, "రక్తదానం అంటే భయమని అనుకునే వారు ఒకసారి చేస్తే దాని విలువను అర్థం చేసుకుంటారు. ఆ భయాన్ని తొలగించేందుకు, రక్తదానం ప్రాముఖ్యతను తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం" అని చెప్పారు. 412 మంది పాల్గొనడం సంతోషకరమని, అందులో ఎక్కువ మంది మొదటిసారి రక్తదాతలేనని వెల్లడించారు. నిమ్స్‌కు 146 యూనిట్లు, తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీకి మిగతా రక్తనిధులు అందజేశామని తెలిపారు.

# రేవల్లి మండల కేంద్రంలో వీధి కుక్కలకు వింత రోగాలు.!










**కుక్కలపై బొచ్చు ఊడిపోవడం దద్దుర్లు రావడం చిన్న చిన్న పండ్లు..!!**

**పిల్లలు, వృత్తులకు ప్రమాదం, రోగ నివారణ చర్యలు శూన్యం**

**గ్రామ సింహాలుగా కుక్కల స్వర విహారం, తక్షణమే చర్యలు చేపట్టాలని గ్రామస్తుల ఆరోపణ**

**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో వీధి కుక్కలకు సోకుతున్న చర్మ వ్యాధులతో ప్రమాదం పొంచి ఉంది. గత నెల రోజులుగా వీధి కుక్కలకు కొత్త రోగం అంటుకుంది. కుక్కల ఒంటిపై బొచ్చు ఊడి పోవడం, దద్దుర్లు రావడం, చిన్న చిన్న పుండ్లు ఏర్పడుతున్నాయి. పశువులకు లంపీ స్కిన్ వైరస్ సోకినట్టే కుక్కలకు కూడా వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నాయి. ఈ వ్యాధి ఒకదాని నుంచి మరొక దానికి వ్యాపిస్తుండటం ఆందోళన కలిగిస్తుంది. మండలంలో సుమారు 900 కుక్కలు పైగా ఉన్నాయి స్థానిక సమాచారం. వీటిలో చాలా కుక్కలకు ప్యారాసైట్ ఇన్ఫిస్టేషన్ వ్యాధి బారిన పడ్డాయి. ఇది రెండు రకాలుగా ప్రభావం చూపుతోంది. వాటి శరీరంపై బొచ్చు ఊడిపోయి గజ్జి లాంటి దద్దుర్లు వస్తున్నాయి. రెండో రకం కొన్ని కుక్కల్లో మాత్రమే కనిపిస్తున్నాయి. మరికొన్నిటి వాటిలో కడుపులో లివర్ ఇన్ఫెక్షన్లు ఏర్పడవచ్చు అని మరికొందరు అంటున్నారు.

**రోగ నివారణకు చర్యలు శూన్యం**

వ్యాధి బారిన పడిన కుక్కలకు ట్రీట్మెంట్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించడం లేదు. ప్రస్తుతం ఈవ్యాధి బారిన పడిన కుక్కలు చనిపోకున్నా వాటి ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తోంది. దాదాపు ఆరు నెలల పాటు వైరస్ వాటి శరీరంపై ఉండే అవకాశం ఉన్న వాటి పశువైద్యశాల అధికారులు చికిత్స అందించే పరిస్థితి లేదని స్థానిక ఆరోపిస్తున్నారు.

**గ్రామ సింహాలుగా కుక్కల స్వైర విహారం**

మండల పరిధిలోని పలు గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది. కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నా, పెద్దా అని తేడా లేకుండా అందరి పైనా దాడి చేస్తున్నాయి. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో మండల కేంద్రంతో పాటు, వివిధ గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది. గతంలో ఆయా గ్రామాలలో కుక్కలను బంధించి అటవీ ప్రాంతాల్లో విడిచిపెట్టడం వంటివి చేపట్టేవారు. ప్రస్తుతం అలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కుక్కల సంతతి సైతం పెరిగింది. కుక్కలు దాడులు చేస్తుండడంతో పలువురు గాయాలపాలై ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. రహదారుల వెంట వెళ్లే ప్రజలు, మూగజీవాలు, పశువులపై కుక్కలు దాడులు చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారిని వెంబడిస్తుండడంతో వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లేవారు కుక్కల బారిన పడి గాయాలపాలవుతున్నారు.

**పిల్లలు, వృద్ధులకు ప్రమాదం**

రేవల్లి మండల కేంద్రంలో చాలా రోజులుగా కుక్కల శరీరం మీద ఉన్న బొచ్చు ఊడిపోతుంది. రాలిపోయిన చోట పురుగులు ఉంటున్నాయి. ఆ కుక్కలను చూస్తే భయం వేస్తుంది. అవి నివాసాల్లోకి రావడంతో పిల్లలు, ముసలోల్లకు అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉంది.

**తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలి.**

వీధి కుక్కలకు చర్మ సంబంధ రోగాలు వ్యాప్తి ఎక్కువ అంటువ్యాధులు కాకముందే అధికారులు చర్యలు తీసుకొని కుక్కల బారి నుండి కాపాడాలని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# దేశాయి యజమాన్యం ఆర్థిక దోపిడిని ఐక్యంగా ఎండగడదాం

**ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్, సీపీఐ(ఎం.ల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి**

**కార్మికుల నిలువుదోపిడీ చేస్తున్న దేశాయి యాజమాన్యం**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** దేశాయి యజమాన్యం ఆర్థిక దోపిడిని ఐక్యంగా ఎండగడదామని,కార్మికుల నిలువు దోపిడీ చేస్తున్న దేశాయి యాజమాన్యం దోపిడీని అరికడదాం అని వక్తలు స్పష్టం చెశారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో దేశాయి బ్రదర్స్ యాజమాన్యం ఇల్లీగల్ గా వేయి భీడీలకు రూ.10 చొప్పున బలవంతంగా తినుబండరాలను అంటగడుతూ అక్రమంగా ఆర్జిస్తున్నారని, దానికి వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఆయా పార్టీల నాయకులతో కలసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్ బిన్ హందన్, సీపీఐ(ఎం.ఎల్.)మాస్ లైన్ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా కార్యదర్శి వి. ప్రభాకర్ మాట్లాడుతూ దేశాయి యజమాన్యం చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ నిరుపేద కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారని, వీరి ఆగడాలను ఇక సాగనివ్వమని వారు ముక్త కంఠంతో హెచ్చరించారు. బీడీ యాజమమాన్యాలు అక్రమార్జనే ధ్యేయంగా కనీసం కార్మిక చట్టాలను పట్టించుకోకుండా కార్మికులను దోపిడీచేస్తుంటే కార్మికశాఖ అధికారులు ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. రోజు వారీగా బీడీలు చుట్టే బీడీ కార్మికులకు రోజు వెయ్యి బీడీలకు గాను చెల్లించలసిన మొత్తంలో నుంచి 10 రూపాయల చొప్పున కోత విధించి వారి పొట్టగొడుతున్నారని దీనిని సహించేదిలేదని మండిపడ్డారు. అమాయక పేద బీడీకార్మికులనుంచి కోట్ల డబ్బును దోపిడీ చేయడం దారుణం అన్నారు. బీడీ పరిశ్రమలో బీడీ కార్మికులకు బలవంతంగా తినుబండారాలను అమ్మడం ఏ కార్మిక చట్టాలు దేశాయ్ యజమాన్యంకు అనుమతించాయని వారు ప్రశ్నించారు. కార్మికుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని దోపిడి చేసే వారి ఆగడాలను ఇక ఏమాత్రం సహించేది లేదన్నారు. దేశాయి యజమాన్యమే కాకుండా ఏ బీడీ కంపెనీ అయినా కార్మికులపై తమ బుద్ది ప్రదర్శించి ఆర్థిక దోపిడికి పాల్పడితే సహించేది కార్మికులతో కలిసి వారికి వ్యతిరేకంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తో పాటు, కార్మిక శాఖ మంత్రి, లేబర్ కమిషనర్ ప్రకృతి బృందంగా వెళ్లి దేశాయి బ్రదర్స్ ఆర్థికంగా దోచుకున్న డబ్బులు తిరిగి చెల్లించే లాగా చర్యలు తీసుకుంటామన్నారు. దేశాయ్ యాజమాన్యం తమ చట్టవ్యతిరేక ఆర్థిక దోపిడీని మానుకోవాలని సీనియర్ కార్మిక నాయకులు, కామ్ గర్ కార్మిక సంఘం అధ్యక్షులు ఏ. ఎస్. పోశెట్టి లేనిపక్షంలో వారికి వ్యతిరేకంగా కార్మికులతో ఉద్యమం చేపడతామన్నారు. కార్మికుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని దేశాయ్ యాజమాన్యం తమ ఆర్థిక దోపిడీని వెంటనే నిలిపి వేయాలని లేకుంటే సాహించేది లేదని సీనియర్ కార్మిక నాయకులు, కామ్ గర్ కార్మిక సంఘం అధ్యక్షులు ఏ. ఎస్. పోశెట్టి హెచ్చరించారు. ప్రపంచంలో ఏ రంగంలో లేని విధంగా ముడిసరుకులకు సొంత ఖర్చులతో భరించడం కేవలం బీడీ పరిశ్రమలోనే చూస్తున్నమన్నారు. ఇప్పటికైనా దేశా యజమాన్యం తమ అడ్డదారిలో చేస్తున్న దోపిడీని నిలిపివేయాలని, పది సంవత్సరాలనుండి చేసిన వేయికి 10 రూ. తిరిగి కార్మికులకు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులను దేశాయ్ యాజమాన్యం దోచుకోవడం చట్టవిరుద్దాం అని మాజీజడ్పీ చైర్మన్ విఠల్ రావు, దేశాయ్ బ్రదర్స్ యాజమాన్యం కార్మికులను దోచుకోవడం చట్టావిరుద్ధాం అని వెంటనే అన్నిరకాల దోపిడీని ఆపివేయాలని మాజీ జెడ్పి చైర్మన్ విఠల్ రావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టియుసిఐ జిల్లా అధ్యక్షుడు ఎం.ముత్తేన్న కార్యక్రమమానికి అధ్యక్షత వహించగా ఎఐపికెఎంఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి. రామకృష్ణ, ఎఐయుకెఎస్ రాష్ట్ర కార్యదర్శి బి.దేవరాం, సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, రైతు జేఏసి నాయకులు యాదగౌడ్, టియుసిఐ ప్రధానకార్యదర్శి ఆర్.రమేష్, ఉపాధ్యక్షురాలు వి.సత్తేవ్వ, కె.రాజేశ్వర్ లు ప్రసంగించగా రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐపి ఎంఎల్ మాస్ లైన్ నాయకులు బి. కిషన్, ఆర్ దామోదర్, నిఖిల్, టియుసిఐ కోశాధికారి, అరవింద్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం





**అక్షర విజేత, కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లోశాంతి భద్రతలకు పరిరక్షణ సమాజ శ్రేయస్సు కోసం లాటి పట్టి దేశ రక్షణకై విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన ఓ అమర పోలీస్ వీరులారా, త్యాగదనులారా మీకివే మా జోహార్లు.కాప్రా మండల కేంద్రంలోని స్థానిక జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై బానోతు రాము ఆధ్వర్యంలో మంగళవారం పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగానివాళులర్పించారు.తొలత అమరులకు శ్రద్ధాంజలి ఘటించి జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసు అంటే ప్రజలకు సమాజానికి ఒక ఆత్మీయ అనుబంధంతో పెను వేసుకున్న బంధం లాంటిది. విధి నిర్వహణలో అనేక ఆటుపోటులు రాజకీయ ఒత్తిడిని వీటన్నిటిని సమర్థంగా ఎదుర్కొని తమ ద్యూటీలు చేస్తుంటారు.ఆ క్రమంలోప్రాణాల సైతం లెక్కచేయకుండా రాత్రి అనక, పగలనకా, కాపలా కాయటం లో విశ్వాస పరులం,లా అండ్ ఆర్డర్ అదుపుపెట్టే దీరులం, సూర్యులం,వీరులం.కర్తవ్యం నిర్వహణలో రాజీపడని ప్రజలకు స్నేహితులం,విధి నిర్వహణ ప్రక్రియలో బానిసలం. చట్టం ముందు అందరు సమానులేని ఎవరు చుట్టం కాదని, రాజ్యాంగానికి రాజ్యానికి అందుకే సలాం చేస్తాం.మా సేవలకు యావత్ అవని లో చిన్న పెద్ద తేడా చూపని హృదయ సుమనసుకులం. కాకి వస్త్రం మాకు ఆభరణం,కులమత ప్రాంత జాతి భేదం లేని ప్రపంచ పరిసేవకులం. ప్రతి ఒక్కరూ పండగలు చేసుకుంటారు కానీ మాకు మాత్రం పండగ లేదు,పబ్బం లేదు, బంధువు లేదు, బాంధవ్యాలు లేవు డ్యూటీ ఏ మాకు ప్రాణం. సరిహద్దులు గాని పట్టణం ఏదైనా మా విధి నిర్వహణ మాకు మార్గ నిర్దేశం అందుకే మా త్యాగమయ్య జీవితం మీ సుఖ జీవనం కోసం రక్షణ కవచంలా విడువము, మిమ్ము ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుతాము, ప్రపంచాన్ని పోలిక లేని సేవకులం, జాతి జాగిలీలం ప్రగతి సహాయకులం. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల సంస్మరణ ఉత్సవాలు జరుపుకోవటం మన కర్తవ్యం వారికి ఘనమైన నివాళులర్పించడం మనందరి బాధ్యత. జోహార్లు పోలీసు అమరవీరులకు.

# పత్తి రైతులను ఆదుకునేందుకు పటిష్ట కార్యాచరణ

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.**

**తిరుమలయపాలెం మండలం గోల్ తండాలో ఏర్పాటు చేసిన సీసీఐ సెంటర్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి.**







**అక్షర విజేత ఖమ్మం:-** పత్తి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి, తిరుమలాయపాలెం మండలం గోల్ తండ గ్రామంలోని శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మీ బాయి తో కలిసి ప్రారంభించారు.

**ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ**

ప్రస్తుత వానాకాలం సీజన్ 2025లో మొట్టమొదటి సిసిఐ కేంద్రం పాలేరు నియోజకవర్గం తిరుమలయపాలెం మండలంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుత సీజన్ లో అతి భారీ వర్షాలు పడిన కారణంగా రైతులకు దిగుబడి తగ్గిపోయిందని అన్నారు. పత్తి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిసిఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. రైతులకు పత్తి పై మద్దతు ధర గిట్టుబాటు అవడం లేదని, దీనిపై పత్తి పంట మద్దతు ధర పెంచాలని రాబోయే పార్లమెంటు సెషన్ లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో సమన్వయం చేసుకుంటూ పత్తికి మద్దతు ధర పెంచే విషయం చర్చను లేవదీసి, పత్తి మద్దతు ధర పెంపుకు కృషి చేస్తామని అన్నారు. తేమ పేరుతో రైతులను అనవసరంగా ఇబ్బందులు పెట్టాలని చూస్తే ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి సిసిఐ కేంద్రం వద్ద వచ్చే అభ్యంతరాలను పరిష్కరించేందుకు స్థానిక వ్యవసాయ రెవెన్యూ, పోలీస్ అధికారులతో కమిటి ఏర్పాటు చేశామని అన్నారు. రైతులకు ఎవరైనా అన్యాయం చేయాలని చూస్తే స్థానిక కమిటీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రతి వ్యవసాయ అధికారి వద్ద తేమ యంత్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. రైతుల పొలాల వద్ద తేమ శాతం పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని, ఇంటి వద్దే ఆన్ లైన్ లో స్లాట్ బుకింగ్ ఎలా చేసుకోవాలి అనే దానిపై రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి వ్యవసాయ అధికారులకు సూచించారు. పత్తి రైతులకు నష్టం చేయాలని ఏ అధికారి ప్రయత్నించిన కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆత్మ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బి. రాజశేఖర్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం

**రాజ్యాంగానికి,రాజ్యానికి సలాం చేస్తాం**

**విధి నిర్వహణకు బానిసలం, ప్రజలకు స్నేహితులం**

**కాపలా కాయడంలో విశ్వాస పరులం, ఖాకీ వస్త్రం మాకు ఆభరణం**



**అక్షర విజేత ఎర్రుపాలెం :** శాంతి భద్రతలకు పరిరక్షణ సమాజ శ్రేయస్సు కోసం లాటి పట్టి దేశ రక్షణకై విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన ఓ అమర పోలీస్ వీరులారా, త్యాగదనులారా మీకివే మా జోహార్లు.ఎర్రుపాలెం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ముద్దిన రమేష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా నివాళు లర్పించారు.తొలత అమరులకు శ్రద్ధాంజలి ఘటించి జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసు అంటే ప్రజలకు సమాజానికి ఒక ఆత్మీయ అనుబంధంతో పెను వేసుకున్న బంధం లాంటిది. విధి నిర్వహణలో అనేక ఆటుపోటులు రాజకీయ ఒత్తులు వీటన్నిటిని సమర్థంగా ఎదుర్కొని తమ డ్యూటీలు చేస్తుంటారు.ఆ క్రమంలోప్రాణాల సైతం లెక్కచేయకుండా రాత్రి అనక, పగలనకా, కాపలా కాయటం లో విశ్వాస పరులం,లా అండ్ ఆర్డర్ అదుపుపెట్టే దీరులం, సూర్యులం,వీరులం.కర్తవ్యం నిర్వహణలో రాజీపడని ప్రజలకు స్నేహితులం,విధి నిర్వహణ ప్రక్రియలో బానిసలం. చట్టం ముందు అందరు సమానులేని ఎవరు చుట్టం కాదని, రాజ్యాంగానికి రాజ్యానికి అందుకే సలాం చేస్తాం.మా సేవలకు యావత్ అవని లో చిన్న పెద్ద తేడా చూపని హృదయ సుమనసుకులం. కాకి వస్త్రం మాకు ఆభరణం,కులమత ప్రాంత జాతి భేదం లేని ప్రపంచ పరిసేవకులం. ప్రతి ఒక్కరూ పండగలు చేసుకుంటారు కానీ మాకు మాత్రం పండగ లేదు,పబ్బం లేదు, బంధువు లేదు, బాంధవ్యాలు లేవు డ్యూటీ ఏ మాకు ప్రాణం. సరిహద్దులు గాని పట్టణం ఏదైనా మా విధి నిర్వహణ మాకు మార్గ నిర్దేశం అందుకే మా త్యాగమయ్య జీవితం మీ సుఖ జీవనం కోసం రక్షణ కవచంలా విడువము, మిమ్ము ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుతాము, ప్రపంచాన్ని పోలిక లేని సేవకులం, జాతి జాగిలీలం ప్రగతి సహాయకులం. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల సంస్మరణ ఉత్సవాలు జరుపుకోవటం మన కర్తవ్యం వారికి ఘనమైన నివాళులర్పించడం మనందరి బాధ్యత. జోహార్లు పోలీసు అమరవీరులకు

# అకాల వర్షాలకు పత్తి పంటకు అపారనష్టం

**కుదేలైన పత్తి పంట రైతులు అగమ్య గోచారంలో బ్రతుకులు**

**వర్షాల వలన నష్టపోయిన పత్తి రైతులను తక్షణమే ఆదుకోవాలి సిపిఎం మధిర డివిజన్ సెక్రెటరీ మడుపల్లి గోపాలరావు డిమాండ్**



**అక్షర విజేత ఎర్రుపాలెం :** అకాల వర్షాలతో మధిర నియోజక వర్గం ఎర్రుపాలెం మండలంలో ఎడతెరిపి లేని వర్షాలకు పత్తి పంట దెబ్బతిని అపార నష్టం వాటిల్లందని రైతులు ఆవేదన చెందుతున్న. ఎర్రుపాలెం మండలం పరిధిలోని మామునూరు, భీమవరంలో దెబ్బతిన్న పంట పొలాలను సిపిఎం నాయకులు రైతులతో కలిసి మంగళవారం పరిశీలించి చలించి పోయారు. గోపాలరావు మాట్లాడుతూ ఎడతెరిపి లేని వర్షాల వల్ల పత్తి పంట పూర్తిగా దెబ్బ తినటం వల్ల దిగుబడి వచ్చే పరిస్థితి కాన రావటం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.అప్పులు తెచ్చి ఫైర్లు వేస్తే వర్షం కారణంగా ప్రకృతి ప్రకోపానికి బలి అయి పత్తి ఎందుకు పనికి రాకుండా పోయింది అన్నారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ పంటలు దెబ్బతినీ రైతులు వేదన చెందుతుంటే పంటలను పరిశీలించి వారిని ఆదుకునే ప్రయత్నం చేయకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యానికి తాత్కారణమని పేర్కొన్నారు. రైతులను ఆదుకునే క్రమంలో ప్రభుత్వాలు ఎటువంటి ఆంక్షలు లేకుండా కింటాలకి మద్దతు ధర సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని వేలాది ఎకరాల వరి పైరు రైతులు సాగు చేస్తున్నారని ఒక్కొక్క ఎకరానికి 40 బస్తాలు దిగుబడి రావాల్సిన పరిస్థితి ఉన్న అకాల వర్షానికి అతివృష్టి వల్ల చీడపీడలతో వెండి తెగులు వ్యాధి సోకి వరి పంట మొత్తం దెబ్బతిని 15 నుంచి 20 బస్తాలు మధ్య దిగుబడి కూడా రాకపోవచ్చు అన్నారు. ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే స్థానిక శాసనసభ్యులు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తక్షణమే స్పందించి పట్ట నష్టపోయిన రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి రైతులకు సంయోచితమైన ధరలు నిర్ణయించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ దిశగా రైతులను ఆదుకోకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ధర్నాలు, పోరాటాలు చేసైనా ప్రభుత్వ మెడల వంచి రైతుకు న్యాయం చేసే వరకు పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మద్దల ప్రభాకర్ రావు రైతులు తదితరులు పాల్గొన్నారు

# జన్మదిన శుభాకాంక్షలు అందుకున్న ఎమ్మెల్యే వివేకానంద్



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ తన పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఎమ్మెల్యే వివేకానంద్‌కు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే వివేకానంద్ సేవాభావం, ప్రజల పట్ల అంకితభావాన్ని ప్రశంసిస్తూ కేటీఆర్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.వివేకానంద్‌కి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూడా పెద్ద సంఖ్యలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# చీకట్లపై వెలుగుల విజయాన్ని సూచించే దీపావళి పండుగ

**అర్బన్ ఎమ్మెల్యే అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ**





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** చీకట్లపై వెలుగుల విజయాన్ని సూచించే దీపావళి పండుగ అని ప్రజల ఇంటింటా ఆనందోత్సహాలను నింపుతుందని అర్బన్ ఎమ్మెల్యే అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ అన్నారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ ప్రజలకు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ చీకట్లపై వెలుగుల విజయాన్ని సూచించే వేడుక అని, "దీపావళి పండుగ వెలుగులు ప్రతి ఇంటిని ఆనందంతో, ప్రతి హృదయాన్ని ఆశతో నింపాలని కోరుకుంటున్నామని అన్నారు. అలాగే నగర ప్రజలు తమ తమ వృత్తుల్లోనూ, వ్యాపారాభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం, ప్రజల సంక్షేమం ఈ పండుగతో మరింతగా వృద్ధి చెందాల అని తెలిపారు. అలాగే శ్రీరాముడు రాక్షసరాజు రావణుడిని సంహరించి అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంలో వెలిగించిన దీపాలతో ప్రారంభమైన ఈ పండుగ చెడుపై మంచి గెలుపు అనే సందేశాన్ని ఈ పండుగ తరతరాలుగా మనకు అందిస్తుందని అన్నారు.

## మంత్రి సీతక్క నివాసంలో దీపావళి సంబరాలు






**అక్షర విజేత,ములుగు ప్రతినిధి :** ములుగు శాసనసభ్యురాలు మరియు రాష్ట్ర మంత్రి అయిన దనసరి అనసూయ (సీతక్క) దీపావళి పండుగను మంగళవారం రోజున ఘనంగాజరుపుకున్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఉన్న తన అధికారిక నివాసంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ, "చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పండుగను జరుపుకోవడం మన ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం. ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను," అని ఆకాంక్షించారు. అనంతరం, మంత్రి సీతక్క తన నివాసానికి వచ్చిన ప్రజలు మరియు కార్యకర్తలతో కలిసి బాణసంచా కాల్చి సంబరాల్లో పాల్గొన్నారు

## అయ్యప్ప మహాపాదం చేసిన అయ్యప్ప భక్తుడికి ఘన స్వాగతం



**అక్షర విజేత ఇల్లంతకుంట :** ఇల్లంతకుంట గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి అంతటి రామచంద్రం ముస్తాబాద్ గురుస్వామి రాజు వారి ఆధ్వర్యంలో 60 రోజుల క్రితం ప్రారంభమైన అయ్యప్ప స్వామి మహా పాదయాత్ర విజయవంతంగా ముగిసింది. ఈ యాత్రలో భాగంగా మొత్తం 1400 కిలోమీటర్లు శబరిమల నడిచి స్వామివారి దర్శనం పూర్తి చేసుకొని సోమవారం రోజున తిరిగి స్వగ్రామానికి చేరుకున్న నేపథ్యంలో అయ్యప్ప భక్తుడు అంతటి రామచంద్రం కు గ్రామ ప్రజలు, అయ్యప్ప భక్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామ ప్రవేశద్వారం వద్ద పూలమాలలు, శాలువాలతో గ్రామస్తులు, అయ్యప్ప సేవా సంఘ సభ్యులు సన్మానించి ఆయనను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ, స్వామి భక్తుడి నిబద్ధత అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు. గ్రామ యువత, పెద్దలు, మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమం భక్తి పరవశ వాతావరణంలో సాగింది. స్వామి సన్నిధిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు ఈ సందర్భంగా అదే పవిత్ర నిష్టతో అయ్యప్ప మాలధారణ చేస్తే ఎప్పుడూ అయ్యప్ప ఆశీర్వాదం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రోజు గోపాల్ చారి, ఈదుల రవీందర్ రెడ్డి, మంద చక్రదర్ రెడ్డి, కట్ట ఎల్లా రెడ్డి, ముంజ భూపతి, ఎర్రోజు సత్యం,కొట్టె వెంకన్న, నాగసముద్రాల కృష్ణ, కర్ణాకర్ రెడ్డి, యాదన్న, జింకే రవి, కొయ్యడ రాజయ్య, గోదుగు హరి, శ్రీనివాస్, కొయ్యడ భాస్కర్,మెట్ట రాములు,రమేష్, బాల గౌడ్, రవి తేజ, భాను, రవి,రాజు,ప్రశాంత్, శేఖర్, అంజి, శ్రీనివాస్, రాకేష్, మహేష్ లతో పాటు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మొరం తరలిస్తున్న వాహనాల పట్టివేత





**అక్షర విజేత, ఏర్గట్ల :** ఏర్గట్ల మండలంలోని తాళ్ళ రాంపూర్ గ్రామంలోని బోడగుట్ట ప్రాంతం ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తవ్వుచున్న టాటా హిటాచి ఎక్స్ ఎ-140 పోక్లేన్, ట్రాక్టర్ ( టిఎస్ 16ఎఫ్ హెచ్6828), టిఎస్ 35ఎఫ్ 8125 నెంబర్ గల 2 ట్రాక్టర్లు రెవిన్యూ సిబ్బంది పట్టుకోవడం జరిగినది. అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న పోక్లేను, 2 ట్రాక్టర్లు గురించి పోక్లేను యజమాని బత్తుల రమణయ్యకు పోక్లేనుకు రూ. 20 వేలు, అలాగే 2 ట్రాక్టర్లు కు రూ. 10వేల చొప్పున మొత్తము రూ. 30 వేల జరిమానా విదించి వాహనాలను విడుదల చేశారు. మండలములో ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టినిగాని, ఇసుకను గానీ రవాణా చేసినట్లు అయితే చట్ట ప్రకారం వాహనాలు సీజు చేసి కేసులు నమోదు చేస్తామని మండల తహసిల్దార్ తెలిపారు.

## మంచిర్యాల జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా ఎర్రవెల్లి మెర్సీ రాణి





**అక్షర విజేత రామకృష్ణాపూర్ :** తెలంగాణా రాష్ట్రంలోని ప్రముఖ కూచిపూడి,జానపద కళాకారిణి ఎర్రవెల్లి మెర్సీ రాణి, రామకృష్ణాపూర్ లో గల సమీక్ష ఆర్ట్స్ అకాడమీ ద్వారా అనేకమంది ప్రతిభావంతులను తీర్చిదిద్దుతూ, కళాసేవను ఒక సత్యదీపంలా వెలిగిస్తున్నారు. ఇప్పుడు అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సంస్థ శ్రీ శ్రీ కళావేదిక, మంచిర్యాల జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా ఆమె నియామకం చేయడం మా అందరికీ గర్వకారణం. తెలంగాణా రాష్ట్ర అధ్యక్షురాలు కట్ల భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో, శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో నియామకం జరిగింది. మెర్సీ రాణి యాంకర్‌గా, యోగా కోచ్‌గా, కళాకారిణిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా వెలుగొందుతున్నారు. ఆమె ప్రతిభకు మా హృదయపూర్వక అభినందనలు. ఆమె కళాజ్యోతి ఇంకా ప్రకాశిస్తూ, శ్రీ శ్రీ కళావేదిక ప్రతిష్ఠను మరింత ఎత్తులకు చేర్చాలని కోరుకుంటున్నాము. జయహో కళా తార జయహో శ్రీ శ్రీ కళావేదిక శ్రీ శ్రీ కళావేదిక టీం

# ధైర్యంగా ఉండండి... అండగా నిలుస్తాం







### రాష్ట్ర డీ.జీ.పీ బి. శివధర్ రెడ్డి
### కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబికులను పరామర్శించిన డీ.జీ.పీ
### పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇళ్ళ పట్టాలు అందజేత
### పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే, కలెక్టర్, ఐ.జీ, సీ.పీ

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వం, పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని, ధైర్యంగా ఉండాలని రాష్ట్ర డీ.జీ.పీ బి.శివధర్ రెడ్డి బాధిత కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబీకులకు భరోసా కల్పించారు. నిజామాబాద్ నగరంలో ఇటీవల రియాజ్ అనే నేరస్థుడిని అరెస్టు చేసి తీసుకువస్తున్న క్రమంలో హత్యకు గురైన సీ.సీ.ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబీకులను డీ.జీ.పీ శివధర్ రెడ్డి మంగళవారం మల్టీ జోన్ ఐ.జీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులతో కలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆదేశాల మేరకు తాను వచ్చానని వారికి వెల్లడించారు. కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ హత్యకు గురైన సంఘటన దురదృష్టకరమని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపర్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ. కోటి ఎక్స్ గ్రేషియాతో పాటు 300 గజాల ఇంటి స్థలం, పెన్షన్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని ప్రకటించిందని డీ.జీ.పీ గుర్తు చేశారు. అందరితో కలిసిమెలిసి ఉండే సిన్సియర్ పోలీసు ప్రమోద్ కుమార్ ను కోల్పోవడం బాధ కలిగించిందని, బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా, తమ శాఖ తరపున అవసరమైన అన్ని సదుపాయాలు, సహాయ సౌకర్యాలు అందేవిధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కమిషనరేట్ కార్యాలయంలో పోలీసు అమరవీరుల 9 కుటుంబాలకు డీ.జీ.పీ బి.శివధర్ రెడ్డి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలిసి ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. నిజామాబాద్ జిల్లాలో 1989 నుండి ఇప్పటివరకు 18 మంది పోలీసులు అమరులయ్యారని, వారిలో 9 కుటుంబాలకు ఇందల్వాయి మండలం గన్నారం శివారులో 300 గజాల చొప్పున ఇంటి స్థలాలు అందించడం జరుగుతోందని డీ.జీ.పీ వెల్లడించారు. మిగతా 9 కుటుంబాలు కూడా ముందుకు వస్తే, వారికి సైతం అదే ప్రాంతంలో నివేశన స్థలాలు అందించడం జరుగుతుందని సూచించారు. ఈ మేరకు సంసిద్ధత తెలిపిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి పోలీసు శాఖ తరపున డీ.జీ.పీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించే విధుల్లో నిమగ్నమవుతూ ప్రాణాలు త్యాగం చేసిన పోలీసులు, వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే గత ఎంతో కాలం నుండి పెండింగ్ లో ఉంటూ వస్తున్న పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం గాజులరామారంలో 200 గజాల చొప్పున ఇళ్ళ స్థలాలను పంపిణీ చేసిందని హర్షం వ్యక్తం చేశారు. 2008లో ఆంధ్రా %-% ఒడిశా సరిహద్దు ప్రాంతంలో చోటుచేసుకున్న దుస్సంఘటనలో 33 మంది పోలీసులు అమరులయ్యారని డీ.జీ.పీ గుర్తు చేశారు. ఆ అమరవీరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నివేశన స్థలాలను అందించి, పోలీసు అమరుల త్యాగాలను స్మృతి పథంలో నిలిచిపోయేలా తోడ్పాటును అందించిందని అన్నారు.

**ఆసిఫ్ కు హోంగార్డు ఉద్యోగం ఇవ్వాలి : ఎమ్మెల్యే భూపతిరెడ్డి**

కాగా, అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్న కరుడుగట్టిన నేరస్తుడు రియాజ్ ను పట్టుకునే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సారంగాపూర్ యువకుడు సయ్యద్ ఆసిఫ్ కు వీలైతే పోలీసు శాఖలో హోంగార్డు ఉద్యోగం కల్పించాలని ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రతిపాదించారు. దీనిపై డీ.జీ.పీ శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే రాష్ట్ర పోలీసు శాఖలో హోంగార్డు పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ వెలువరించనుందని, ఆ సందర్భంగా సయ్యద్ ఆసిఫ్ కు హోంగార్డు ఉద్యోగం కల్పించేలా కృషి చేస్తామని అన్నారు. అంతకుముందు సుభాష్ నగర్ లోని పోలీస్ విశ్రాంతి గృహం వద్దకు చేరుకున్న డీ.జీ.పీ శివధర్ రెడ్డిని ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, సీ.పీ సాయి చైతన్య తదితరులు పూల మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలుకగా, డీ.జీ.పీ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

# క్వారీ గుంతల పడి పదవ తరగతి విద్యార్థి మృతి






### రాజేంద్రనగర్ బిసి గురుకుల విద్యార్థిగా గుర్తించిన మహేశ్వరం పోలీసులు
### రెస్కి టీంతో మృద్విహాన్ని వెలికి తీసిన పోలీసులు,
### దీపావళి రోజే మృతి చెందిన అంకిత్
### మా కొడుకును కావాలని చూసి చంపారు తల్లిదండ్రుల ఆరోపణ

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలో క్వారీ గుంతలో పడి ప్రమాదవశాత్తు ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది తల్లిదండ్రులు వివరాలు ప్రకారం రాజేంద్రనగర్ మండలానికి చెందిన బిసి వెల్ఫేర్ హాస్టల్ మహేశ్వరం మండలం కేంద్రంలో జే జే కాలేజీలో ప్రభుత్వం అద్దెకి అద్దెకు నిర్వహిస్తుంది నిర్వహిస్తుంది ఆదివారం సాయంత్రం పదవ తరగతి అంకిత్ అనే విద్యార్థి తో పాటు మరో ఇద్దరు విద్యార్థులు కలిసి ఈత కొట్టడానికి సమీపంలో ఉన్న క్వారీ లో కి వెళ్లారు, ముందుగా అంకిత్ నీళ్లలోకి దింకి ఈదుకుంటూ బయటకు రావడానికి ఇబ్బంది పడుతూ నీళ్లలోనే మునిగిపోయాడు అక్కడే ఉన్న మిగతా ఇద్దరు విద్యార్థులు పరుగు పరుగున హాస్టల్ కి చేరుకొని సిబ్బందికి సమాచారం అందించారు, హాస్టల్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించడంతో మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని రాత్రంతా క్వారీ వద్దనే ఉండి రిస్కీ దీంతో ఎదికించాడు సోమవారం ఉదయం వెలికి తీశారు, %మీఘర్‌బతీఎ్‌అశీఅ% నిమిత్తం విద్యార్థి మృతి దేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు, విద్యార్థి తల్లిదండ్రులు తమ కొడుకును కావాలని విద్యార్థులు క్వారీ దగ్గరికి తీసుకెళ్లి దోశ చంపేశారని ఆరోపిస్తున్నారు బీసీ వెల్ఫేర్ హాస్టల్లో గతంలో కులాల పేరుతో మరో కులానికి చెందిన విద్యార్థి మృతి చెందిన అంకిత్ గొంతుపై చేయి వేసి పైకి లేపి బెదిరించే బెదిరించిన విషయాన్ని తమకు చెప్పాడని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు, అది దృష్టిలో పెట్టుకుని తమ కొడుకును ఇలా క్వారీ దగ్గరికి తీసుకెళ్లి చూసి చంపారని వారు భావో ద్వేగ నికి ఎదురవుతున్నారు, గతంలో హౌస్ మాస్టర్ కు ఫిర్యాదు చేసిన బెదిరించి విద్యార్థులపై ఇలాంటి చర్యలు తీసుకోలేదని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు, తమ కొడుకు 8 సంవత్సరాల వయసు నుండి స్విమ్మింగ్ చేసాడని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, నిర్లక్ష్యానికి కారణమైన హాస్టల్ సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలి తల్లిదండ్రులు కోరారు,

# పోలీసు సేవలు మరువలేనివి

### కానిస్టేబుల్ ప్రమోద్ ప్రాణత్యాగం వెనకట్టలేనిది
### విధి నిర్వహణలో త్యాగం చేసిన వారికి కోటి రూపాయల ఆర్థిక సాయం చేస్తున్న ప్రజా ప్రభుత్వం
### దొంగ రియాజ్ ను పట్టుకోడానికి సహకరించిన ఆసిఫ్ కు హోంగార్డ్ ఉద్యోగం ఇవ్వాలని డీజీపీని కోరిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి
### పోలీస్ అమరవీరుల ప్రతి కుటుంబానికి రూరల్ నియోజకవర్గంలో 200 గజాలు స్థలం ఇప్పించిన రూరల్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పోలీసు అంటే సమాజంకి ఒక నమ్మకం, భరోసా, విధి నిర్వహణలో ఒక్కసారి ప్రాణాలు సైతం ఫణంగా పెట్టాల్సి వచ్చిన వెనుకడుగు వేయరని, నెత్తురు చిందిస్తున్న మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులుఎందరో ఉన్నారని, విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మన అందరి కర్తవ్యం అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలోని పోలీస్ కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి మాట్లాడుతూ పోలీసు సేవలు మరువలేనివని అన్నారు. గత మూడు రోజుల కిందట సిసిఎఫ్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ ప్రాణాలకు తెగించి రియాజ్ అనే దొంగను పట్టుకోవడంతో రియాజ్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ పై దాడి చేసి చంపడం జరిగిందని ప్రమోద్ కుమార్ ప్రాణాలు తెగించి, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. పోలీస్ శాఖ అప్రమత్తమై 48 గంటల్లో దొంగ రియాజ్ ను పట్టుకోవడం జరిగిందని అన్నారు. దొంగను పట్టుకోడానికి సహకరించి ఆసిఫ్ కు తీవ్ర గాయాలు అవడంతో ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. పోలీస్ శాఖలో హోంగార్డుగా ఆసిఫ్ కు ఉద్యోగం ఇవ్వాలని డిజిపి శివధర్ రెడ్డికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి కోరారు. ఈ విషయంపై డిజిపి శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందించి హోంగార్డ్ ఉద్యోగాం ఇస్తామని హామీ ఇచ్చారు. భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవి వివరణ వరకు లాస్ట్ పే డ్రాన్ వేతనంతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం జరిగిందని అన్నారు. పోలీస్ సిబ్బంది పిల్లలకు ప్రత్యేక విద్యా సంస్థలు ఏర్పాటు చేశామని, అందులో భాగంగా పోలీస్ పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా మంచి రేవులలో "యంగ్ ఇండియా పోలీసులు స్కూల్" ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. పడకల్, కోరట్ పల్లి గ్రామాల్లో జరిగిన మావోయిస్టు ఎన్కౌంటర్ లల్లో అమరవీరులైన పోలీసు కుటుంబాలకు, అలాగే వివిధ ప్రాంతాల్లో తమ విధి నిర్వహణలో అమరులైన ఇతర 19 పోలీస్ కుటుంబాలకు 200 గజాల స్థలం కావాలని నిజామాబాద్ సీపీ సాయి చైతన్య నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకుల పల్లి భూపతి రెడ్డిని కోరడంతో, సానుకూలంగా స్పందించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఇందల్వాయి టోల్ గేట్ సమీపంలో అమరవీరులైన పోలీస్ కుటుంబాల ఇళ్లకోసం భూమిని కేటాయించడం జరిగింది. మంగళవారం తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో స్థల పట్టాలను అందజేయడం జరిగింది. అమరుల పోలీస్ కుటుంబాలకు స్థల పట్టాలు అందజేస్తూ, గిఫ్ట్ బాక్స్ లో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, అడిషనల్ డీజీపీ ఇంటలిజెన్స్ విజయ్ కుమార్, ఐజి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, నిజామాబాద్ సిపి సాయి చైతన్య, కుటుంబాలు, పోలీస్ సిబ్బంది తదితరులు. పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాలు విస్మరించలేనివి







**అక్షర విజేత నర్సింహులపేట :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ శాఖ,వివిధ ప్రజాసంఘాల, విద్యార్థి సంఘాల, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం రోజున సాయంత్రం 6 గంటల సమయంలో ప్రధాన చౌరస్తా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాలను పోలీస్ శాఖ సేవలను స్మరించుకుంటూ స్లోగన్స్ ఇచ్చారు, ఈ సందర్భాన్ని ఉద్దేశించి నర్సింహులపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోత్ సురేష్ మాట్లాడుతూ సమాజంలో పోలీస్ శాఖ,ఆకాశంలో నిష్క్రమించని సూర్యచంద్రుల వలె ప్రతినిత్యం 24 గంటల సమయం ప్రజల శాంతి భద్రతలను కాపాడుటలో నిమగ్నమై ఉంటారని, ప్రతి పోలీసు తన కుటుంబ శ్రేయస్సు కంటే సమాజ శ్రేయస్సుకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని, ప్రస్తుత సమాజంలో టెర్రరిజం, మావోయిస్టులు, రౌడీ షీటర్లు వారు చేసే అరాచకాలను కట్టడి చేయడంలో పోలీసు వారు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వారిని ఎదుర్కోవడం జరుగుతుంది. కొన్ని సందర్భాలలో పోలీస్ వారు ప్రాణాలను సైతం కోల్పోవడం జరుగుతుంది అలాంటి వారి ప్రాణ త్యాగాలను వారి సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుండి వారం రోజులపాటు సంస్మరణ దినోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పైండ్ల రవికుమార్ , రమేష్, సింగ్ మమత, ఉష్రశ్రీ, నహీం పాషా, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, బి.ఆర్.ఎస్ మండల పార్టీ మాజీ యూత్ అధ్యక్షులు బండి రమేష్, కొమ్ములవంచ మాజీ సర్పంచ్ దాసరోజు వెంకటేశ్వర్లు, కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు దొనికన రామన్న గౌడ్, గుద్దేటి శంకర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మందుల యాకుబ్, డి. ఎస్.ఎఫ్, ఐ,రాష్ట్ర నాయకులు ఎర్ర దిలీప్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొమిర ఉపేందర్, దూరు శ్రీపాల్, దూరు మధు, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు నేలకుర్తి వీరారెడ్డి, జాతీయస్థాయి క్రీడాకారుని, చందు లావణ్య, మాల మాహనాడు రాష్ట్ర నాయకులు గుండాల బిక్షం, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు కాశ యాకయ్య, ఎండి మున్వర్, తదితరులు పాల్గొన్నారు.

## దత్తాయపల్లిలో కుమ్మరసంఘం గ్రామ కమిటీ ఎన్నిక



**అక్షర విజేత,తుర్కపల్లి :** మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో మంగళవారం కుమ్మరసంఘం గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు.మండల కమిటీ అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య,జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు దేవరుప్పుల మల్లేష్,మండల ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు, కోశాధికారి జాగిల్లపురం సత్తయ్య,ప్రచార కార్యదర్శి కొలనుపాక కొండల్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికలో దేవరుప్పుల బాలయ్య ను గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దేవరుప్పుల రాములు(వేల్పుపల్లి), ఉపాధ్యక్షులుగా అల్లదుర్గం సత్యనారాయణ (వెంకటాపురం),దేవరుప్పుల చిన్న ఐలయ్య,ప్రధాన కార్యదర్శిగా దేవరుప్పుల శ్రీధర్,కోశాధికారిగా దేవరుప్పుల మల్లేష్,గౌరవ సలహాదారులుగా దేవరుప్పుల గోపాల్,ఎల్లయ్యలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ కార్యవర్గ సభ్యులు దేవరుప్పుల పెద్దరాములు, ఐలయ్య,శ్రీను,నరసింహులు,రాజు, ఆంజనేయులు,చిన్న ఎల్లయ్య, చిన్న శ్రీను,నాగరాజు, భాస్కర్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మా బీసీల రిజర్వేషన్లు ఎవరి బిక్ష కాదు మా జన్మ హక్కు



**అక్షర విజేత తెలకపల్లి :** బొపల్లి గ్రామంలో బీసీలకు జరుగుతున్నటువంటి విద్య, ఉద్యోగ, రాజకీయలలో జరుగుతున్న అన్యాయాల గురించి మాట్లాడుతూ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో 69 శాతం రిజర్వేషన్ ఏ విధంగా అమలు జరుపుతున్నారో అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కూడా 69 శాతం రిజర్వేషన్ అమలయ్యేంతవరకు ఈ ఉద్యమం విడతలవారీగా రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు మరియు మా బీసీల రిజర్వేషన్ ఎవరి బిక్ష కాదు మా జన్మ హక్కు అని తెలిపారు. ఈ రిజర్వేషన్లు సాధించడం ద్వారా బిసి యువతకు విద్యా, ఉపాధి, రాజకీయ అవకాశాలు మరిన్ని వస్తాయని, అంతే కాకుండా నిజమైన తెలంగాణ ఆమర వీరుల ఆశయం కూడా నెరవేర అవుతుంది అని తెలిపారు. కాబట్టి తక్షణమే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మా యొక్క డిమాండ్ ను నెరవేర్చాలని లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీసీల యువత సంఘాల నాయకులు రాలి నిర్వహించి పాల్గొనడం జరిగింది

## సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి ఈనెల 25 తో ముగియనున్న సర్వే తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. తెలంగాణ గవర్నమెంట్.ఇన్ / తెలంగాణ రైజింగ్ అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఒక ప్రకటనలో తెలియ చేశారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని సన్మానించిన షేక్ మౌలానా...



**అక్షరవిజేత మామడ :** ఇటీవల వెలువడిన నీట్ పరీక్షా ఫలితాలలో నిర్మల్ పట్టణం ఆదర్శనగర్ కు చెందిన మక్బుల్ కూతురు అష్ఫా జబీన్ ఎంబీబీఎస్ ర్యాంకు సాధించి వరంగల్ వైద్య కళాశాల లో సీటు సంపాదించింది. కాగా నిర్మల్ జిల్లా రేషన్ డీలర్ల సంఘం సెక్రటరీ షేక్ మౌలానా వైద్య విద్యార్థిని కుటుంబసభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి ప్రశంసించారు. ఆడబిడ్డ చదువు పలువురికి ఆదర్శం అని అభినందించి శాలువా తో చిరుసత్కారం చేశారు.

## ఆసిఫ్ను ఆసుపత్రిలో పరామర్శించిన డీజీపీ శివధర్రెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కానిస్టేబుల్ హత్య కేసు నిందితుడు రియాజ్ దాడిలో గాయపడిన ఆసిఫ్ను ఆసుపత్రిలో డీజీపీ శివధర్రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఆయన పేరును గ్యాలంట్రీ మెడల్ కోసం సిఫార్సు చేస్తామని తెలిపారు. నిజామాబాద్ నగరంలో గత మూడు రోజుల కిందట సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ను కత్తితో గాయపరిచి హత్య చేసిన అనంతరం రియాజ్ పారిపోయిన విషయం విదితమే. ఈ సంఘటన అనంతరం నిందితుడి కోసం పోలీసులు బృందాలుగా ఏర్పడి గాలించారు. ఈ క్రమంలో పోలీసులు పట్టుకునే క్రమంలో రియాజ్ మళ్లీ దాడి చేసి పారిపోయే యత్నం చేశాడు. ఆ సమయంలో ఆసిఫ్ ధైర్య సాహసాలు ప్రదర్శించి రియాజ్ను పట్టుకోవడానికి యత్నించాడు. అయితే నిందితుడు ఆసిఫ్పై కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడ్డ ఆయన ప్రస్తుతం నాంపల్లిలోని మల్లారెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం ఆసిఫ్ను డీజీపీ శివధర్రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరామర్శించారు. అనంతరం ఆసిఫ్ ఆరోగ్య పరిస్థితిపై డీజీపీ ఆరా తీశారు. ఆయన వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. ఆసిఫ్ ధైర్యసాహసాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి గ్యాలంట్రీ మెడల్ కోసం సిఫార్సు చేస్తామని డీజీపీ తెలిపారు. రియాజ్ను పట్టుకునే క్రమంలో ఆసిఫ్ తీవ్రంగా గాయపడ్డాడగా రెండు చేతులపై నిందితుడు కత్తితో దాడి చేశాడని లోతైన కత్తిగాట్లు కావడంతో బాధితుడిని హైదరాబాద్కి తరలించడం జరిగిందని తెలిపారు. ఆసిఫ్కు చేతి నరాలు కట్ అయినట్టు డాక్టర్లు తెలిపారు. ప్రస్తుతం ఆయనకు శస్త్ర చికిత్స జరగడంతో కోలుకుంటున్నట్లు చెప్పారు. కాగా కానిస్టేబుల్ను హత్య చేసిన రియాజ్ను పట్టుకున్న తర్వాత జీజీహెచ్లో చికిత్స అందిస్తుండగా పోలీసుల తుపాకీ లాక్కొని పారిపోయే యత్నం చేశాడు. దీంతో పోలీసులు కాల్పులు జరపడంతో నిందితుడు చనిపోయిన విషయం తెలిసిందే.

## తప్పనిసరి పరిస్థితుల్లో నేరస్తుడు రియాజ్ పై కాల్పులు

రియాజ్ ఎన్ కౌంటర్ పై స్పందించిన సిపి సాయి చైతన్య



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ఖైదీ వార్డులో ( ఐసో లేషన్ వార్డు) లో చికిత్స పొందుతున్న రియాజ్ పై తప్పనిసరి పరిస్థితుల్లో కాల్పులు జరుపాల్సి వచ్చిందని పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. సోమవారం జీజీహెచ్ లో జరిగిన రియాజ్ ఎన్ కౌంటర్ పై పోలీసు కమిషనర్ స్పందించారు. విలేకరులతో సీపీ మాట్లాడుతూ ఆదివారం రియాజ్ ను 6వ టౌన్ ఏరియాలో అరెస్టు చేసి గాయాలు ఉండడంతో జీజీహెచ్ కు తరలించాం. అక్కడ చికిత్స పొందుతున్న రియాజ్ సోమవారం మధ్యాహ్నం ఆసుపత్రిలోని ఖైదీల వార్డులో న్యూసెన్స్ చేశాడు. ఆసుపత్రి కిటికిలు, వాటి అద్దాలు ధ్వంసం చేశాడు. అదే సమయంలో విధి నిర్వహణలో ఉన్న ఏఆర్ పోలీసులు ప్రిజనరీ వార్డును తనిఖీ చేసేందుకు వచ్చారు. అప్పుడు అక్కడికి చేరుకున్న రిజర్వ్ సిబ్బంది రియాజ్ ను వారించారు. కానీ వారిని పట్టించుకోకుండా ఏఆర్ కానిస్టేబుల్ తుపాకీని లాక్కున్నాడు. తుపాకిని పారేయాలని పోలీసులు చెబుతున్న వినకుండా తుపాకీ తో కాల్చేందుకు ( ట్రిగ్గర్ నొక్కేందుకు) ప్రయత్నించడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఏ ఆర్ ఎస్ ఐ ఆత్మ రక్షణార్థం మూడు రౌండ్లు జరిపిన కాల్పులలో రియాజ్ హతమయ్యాడని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. తప్పనిసరి పరిస్థితులలోనే కాల్పులు జరపడం జరిగిందని అందులోనే రియాజ్ హతమయ్యారని అన్నారు. రియాజ్ కిందపడి తిరిగి లేవ లేదని అన్నారు. ఇందుకు సంబంధించిన కేసు నమోదు చేయడం జరుగుతుందని దీనిపై విచారణ జరుపుతామని తెలిపారు. రియాజ్ ఎన్ కౌంటర్ కు గల కారణాలు విచారణలో తేలుతాయని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## వర్తక వ్యాపారవేత్త కట్కం వీరేందర్ షాప్ లో ఘనంగా దీపావళి వేడుకలు



**అక్షర విజేత, తాండూరు :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని తాండూరు నియోజకవర్గం వ్యాపారస్తులు రైతులు ఉద్యోగస్తులు ఘనంగా దీపావళి సంబరాలు నిర్వహించారు. ఈ క్రమంలో తాండూర్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత కట్కం వీరేందర్ వర్తక వాణిజ్య సముదాయంలో పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చీకట్లపై వెలుగుల విజయాన్ని సూచించేలా



దీపావళి పండుగ విద్యుత్ కాంతులతో వర్తక వాణిజ్య సముదాయాలు మరోవైపు భారీ బాణాసంచార టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం కట్కం వీరేందర్ కుటుంబ సభ్యులతో కలిసి గుమస్తాలకు కార్మికులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ కానుకలను అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండగ అందకార చీకట్లు పోయి వెలుగులు నిండాలని భగవంతుని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు పట్టణ ప్రముఖ వ్యాపారస్తులు కార్మికులు పాల్గొన్నారు

## రంగనాయక స్వామిని దర్శించుకున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

ఆలయ ప్రాంగణంలో దీపావళి సంబరాలు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకుని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణంలో దీపావళి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అర్థం లక్ష్మణ్,కోశాధికారి బల్లి శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షుడు అభిలాష్ మాట్లాడుతూ అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు, శ్రీ రంగనాయక స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని, ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, సబ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి మహాధర్నాను విజయవంతం చేయాలి



**అక్షర విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలో ధర్మసమాజ్ పార్టీ బీసీ, ఎస్సీ,ఎస్టీ జాక్ ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో 24 న ఇందిరా పార్కు దగ్గర హైదరాబాదులో జరగబోయే మహా ధర్నాకు సారాధ్యం వహిస్తున్న ఉమ్మడి ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవిలు, బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ నేతృత్వంలో చేయబోయే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయలని పిలుపునివ్వడం జరిగింది. దేశ జనాభాలో 133 కులాలు 60 శాతం ఉన్న బీసీలు కేవలం 29 శాతం రిజర్వేషన్ ని మాత్రమే అనుభవిస్తున్నారు తద్వారా వీరు ఆర్థికంగా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాలలో అగ్రకుల పార్టీల చేతిలో 70 సంవత్సరాలు దగా పడ్డది చాలు వీరికి న్యాయబద్ధంగా రావాల్సిన 42% రిజర్వేషన్ ని రాజ్యాంగబద్ధంగా 9వ షెడ్యూల్లో చేర్చితేనే బీసీలకు సంపూర్ణ విముక్తి జరుగుతుంది.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గణపురం మండల కేంద్రంలోని బీసీలు, బహుజన సంఘాల వారందరూ మహాధర్నా కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సైదులు పాష, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, రజక సంఘం నాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్, కోగిల జితేందర్, కుర్రి స్వామినాథన్, ఇంజపల్లి విక్రమ్, ఎస్.కె ఇమామ్, ఇంజపెల్లి రవి పాల్గొన్నారు.

## కార్తీక మాస ఉత్సవాలకు ముస్తాబైన కోట గుళ్ళు

కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు కార్తీక మాస ఉత్సవాలకు ముస్తాబైంది.ఈనెల 22 బుధవారం నుండి , నవంబర్ 20వ తేదీ వరకు ఆలయంలో ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. కార్తీకమాసం నెలరోజులపాటు సాయంత్రం కార్తీక పురాణం హనుమాన్ చాలీసా పఠనం జరుగుతుంది. అదేవిధంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 5న కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో మట్టి ప్రమిదలతో 21 వేల దీపాలను ఏర్పాటు చేయనున్నారు.దీపోత్సవానికి నూనెను అందజేసే భక్తులు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సెల్ నెంబర్ 91005 12458 ను సంప్రదించాలని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేసింది.నెల రోజులపాటు జరిగే పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందగలరని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ కోరారు.

## రియాజ్ ఎన్ కౌంటర్ కేసులో విచారణ జరుగుతుంది

ప్రమోద్ కుటుంబానికి సీఎం కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా

డీజీపీ శివధర్ రెడ్డి








**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పోలీసు శాఖలో విధి నిర్వహణలో భాగంగా జరిగిన రియాజ్ ఎన్ కౌంటర్ పై పోలీసు శాఖ ఆధ్వర్యంలో విచారణ జరుగుతుందని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజామాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయంలో డీజీపీ విలేకరులతో మాట్లాడుతూ ప్రమోద్ కుటుంబానికి పోలీసు శాఖ తరపున సానుభూతి ప్రకటించారు. ప్రమోద్ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడంతో ఆయన కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారని, వాటిని కుటుంబానికి అందజేయనున్నట్లు తెలిపారు. ప్రమోద్ కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల స్థలం ప్రభుత్వం ఇవ్వనుందని తెలిపారు. ప్రమోద్ ను హత్య చేసిన రియాజ్ ఎన్ కౌంటర్ కేసు విచారణ జరుగుతుందన్నారు. విచారణ బాధ్యతలను పొరుగు జిల్లా అధికారికి అప్పగించినట్లు డీజీపీ పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన 65 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మావోయిస్టులు నిర్భయంగా లొంగిపోవాలని కోరారు. పోలీసు, రెవెన్యూ, మీడియా ఆధ్వర్యంలోనూ వారు లొంగిపోయినా ప్రభుత్వం తరపున అందజేయాల్సిన రివార్డును అందిస్తామని తెలిపారు. ఇప్పటికే దండకారణ్యంలో పని చేస్తున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో డీఐజీ చంద్రశేఖర్ రెడ్డి, పోలీసు కమిషనర్ సాయిచైతన్యలు పాల్గొన్నారు.

## చెత్త గుట్టలుగా మారిన సింగరేణి కార్మికుల రామప్ప కాలనీ



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం దేశం మొత్తం దీపావళి దీపాలతో వెలుగులు నింపుకుంటున్న శుభసమయంలో గణపురం మండల పరిధిలోని రామప్ప కాలనీలోని సింగరేణి కార్మికుల కుటుంబాలు మాత్రం ఇబ్బందికర పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నాయి. కాలనీ లోపల పేరుకుపోయినచెత్త, దుర్వాసనతో వాతావరణం పూర్తిగాఅసహనంగా మారి దుర్వాసనతో ముక్కులు మూసుకుని బయటకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళనవ్యక్తంచేస్తున్నారు.కాలనీ శుభ్రత పనులపట్ల సింగరేణి అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని కాలనీ వాసులు మండిపడ్డారు.పండుగ రోజుల్లో కూడాచెత్తకుప్పలు తొలగించకపోవడం వారినితీవ్రంగాకలచివేసింది. ఇది అధికారుల నిర్లక్ష్యమా,లేక రాజకీయ దురుద్దేశమాఅని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. సింగరేణి కార్మికులు కాలనీ శుభ్రతపై పలు ఫిర్యాదులు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోతున్నారు. దీపావళి వంటి పండుగ రోజుల్లో కూడా తమ ఇళ్ల చుట్టూ చెత్త గుట్టల మధ్య ఊపిరి తీసుకోవడం కష్టమైందని చెబుతున్నారు.ఈ అంశంపై వెంటనే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ స్థానిక నాయకులు సింగరేణి అధికారులను కాలనీ మొత్తాన్ని శుభ్రపరిచి కాలనీ వాసులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షణా పెద్దఎత్తున ఆందోళనలు చేయబడతామని తెలిపారు.

# మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి జీవన్ రెడ్డి



**అక్షర విజేత :** అక్టోబర్ 21 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ బూర్గుల రాజేందర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీమంత్రి జీవన్ రెడ్డి పరామర్శించి, మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులనుఓదార్చారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి వెంట రమేష్, నరసయ్య, కొయ్యడి మహిపాల్ రెడ్డి, భూమయ్య, షాకీర్,గంగాధర్ జగిత్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపీరాజరెడ్డి,తలారి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోళ్లు ప్రారంభం



**అక్షరవిజేత మామడ :** మండలం లో ని పొన్కల్ గ్రామంలో మంగళవారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ గంగారాం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం లోనే విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర పొందాలని అన్నారు. జిల్లాల్లో మళ్ళీ వర్షాలు మొదలయ్యే పరిస్థితి ఉంది కావున రైతులు వెంటనే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. కార్యక్రమం లో ఏఈఓ సంతోష్, రైతులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, నాయకులు తదితరులున్నారు.

# షాబాద్‌లో బి.సి., ఎస్సీ, మైనార్టీ సమావేశం





**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండలంలోని బి.సి., ఎస్సీ, మైనార్టీ మరియు యూత్ జె.ఎ.సి. రౌండ్ టేబుల్ సమావేశం ఘనంగా జరిగింది. వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. సమావేశంలో నిర్ణయించిన ప్రకారం, అక్టోబర్ 23న గురువారం షాబాద్ మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రతినిధులు పాల్గొనేలా బి.సి. మండల కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా బి.సి. సేన జాతీయ అధ్యక్షులు బర్ర కృష్ణ యాదవ్ పాల్గొని బి.సి., ఎస్సీ, మైనార్టీ సంఘాల ఐక్యతపై పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం సాధన కోసం యువత ముందుకు రావాలని, బి.సి. సమాజ హక్కుల కోసం బలమైన వేదికగా జె.ఎ.సి. నిలవాలని పిలుపునిచ్చారు. అలాగే జనచైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లిగె గౌతం, మైనార్టీ నాయకుడు డా. బిలాల్ అహ్మద్, జాతీయ అధ్యక్షుడు అన్వర్ నిసార్, వెంకటేష్ గౌడ్, నేథా అంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణలో యువజన విభాగం అధ్యక్షుడు బండ అజేయ్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమాన్ని కవర్ చేసిన జర్నలిస్ట్ దర్శనాల కృష్ణ సామాజిక అంశాలపై అంకితభావంతో రిపోర్టింగ్ చేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో విశేష గుర్తింపు పొందారు. ఆయన జర్నలిజం సేవలు సామాజిక చైతన్యానికి దోహదం చేస్తున్నాయని నాయకులు ప్రశంసించారు. ఈ సమావేశంలో ఎ. జంగయ్య, షేకర్, మల్లేష్, నరేష్, మహేష్, పాను గంటి రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తులతో ర్యాలీ



**అక్షర విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి ఠాగూర్ స్టేడియం మైదానంలో గల క్రీడాకారులు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో పోలీస్ సంస్కరణ దినోత్సవం సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ ఎస్ ఐ జి.రాజశేఖర్ హాజరై ర్యాలీని ప్రారంబించారు. ఈ ర్యాలీ ఠాగూర్ స్టేడియం నుండి సూపర్ బజార్ చౌరస్తా వరకు చేపట్టారు. రెండు నిమిషాలు అమరులైన వారికోసం మౌనం పాటించిన అనంతరం ఎస్ ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని తెలిపారు. అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ జనరల్ సెక్రటరీ పిన్నింటి రఘునాథ్ రెడ్డి, రంజిత్, శ్రీనివాస్, రాజేశం, డిప్పు శ్రీనివాస్, దుబ్బ శ్రీనివాస్ రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# అమరవీరుల కుటుంబ సభ్యులతో అల్పాహారం చేసిన కలెక్టర్

**పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో**

**కలెక్టర్ రాహుల్ రాజ్**





**అక్షర విజేత మెదక్ :** పోలీసు అమరుల త్యాగాన్ని స్మరించుకుంటూ మెదక్ పట్టణంలోని ఎస్పీ పేరేడు గ్రౌండ్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అంతరం కలెక్టర్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ, వారి కుటుంబ సభ్యులతో వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అమరుల కుటుంబ సభ్యులతో అల్పాహారం తిన్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు ధైర్యసహసాలె ప్రధానమన్నారు. ప్రజలందరూ నిర్భయంగా ఏ విధమైన విఘాతాలు కలగకుండా నివసించడంలో పోలీసుల ప్రధాన పాత్ర ఉందన్నారు. మారుమూల, కూ..గ్రామానికి వెళ్లి అధికారులు సేవచేయడం ,ప్రజలు ఏలాంటి భయాందోళనకు గురికాకుండా నివసించడం పోలీసు గొప్పతనం అన్నారు. హైదరాబాద్ దగ్గరలో ఉన్న మెదక్ జిల్లాలో కూడా గత 20 సంవత్సరాలలో అసాంఘిక కారణాలవల్ల చాలామంది పోలీసులు చనిపోవడం బాధాకరమన్నారు. పోలీసు వారికి ప్రజలు, ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని పిలుపునిచ్చారు. అమరుల త్యాగాలు మరువలేనివని , వారి చూపించిన ఆశయాల కొనసాగింపే వారికి నిజమైన నివాళి అని తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు చాలా గొప్పవి అని, ప్రతి సంవత్సరం అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ ధైర్యసహసాలతో పోలీసు డిపార్ట్మెంట్ మరింత ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు 5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి

**ప్రతి సొసైటీ అకౌంట్ లో 10 లక్షల నగదు జమ చేయాలి.**

**మత్స్యకారుల సహజ మరణానికి ఇన్సూరెన్స్ వర్తింప చేయాలి.**

**టీఎంకేఎంకేయాస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చెనమోని శంకర్ డిమాండ్.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం ఆవిర్భవించి 25సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా మత్స్య కార్మిక సోదరి సోదరులందరికీ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తున్నామని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శనమోని శంకర్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో మత్స్యకారుల జెండా ఆవిష్కరణ చేశారని అందులో భాగంగా రంగారెడ్డి జిల్లాలో ఇబ్రహీంపట్నం చెరువు కట్టమీద టిఎంకెఎంకెఎస్ జెండా ఆవిష్కరణ జిల్లా అధ్యక్షులు చెన్నమోని శంకర్ చేసిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం ఆవిర్భాయించి. 2025 అక్టోబర్ 21 నేటికి 25 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మత్స్యకారుల కోసం తెలంగాణ ప్రభుత్వం 5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని ప్రతి మత్స్య సొసైటీ బ్యాంక్ అకౌంట్ లలో 10 లక్షల నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులు సహజగా మరణిస్తే ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని రైతుకు ఒక గుంట భూమి వుండి సహజగా మరణిస్తే తెలంగాణ ప్రభుత్వం రైతుకు 6 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇస్తున్నారు. అదే విధంగా మత్స్యకారులకు కూడా సహజ మరణానికి ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడమనే జరిగింది. మత్స్యకారుల జీవిత భద్రత, ఇన్సూరెన్స్, జల వనరులపై పూర్తి హక్కులు మత్స్యకారులకే ఉండే విధంగా చట్టాలు చేయించడం, ఉచిత చేప పిల్లల పంపిణీ, చెరువులు కుంటలు కబ్జాలు కాలుష్యాలకు, గురికాకుండా పోరాడి సాధించే దాంట్లో విజయం సాధించడంలో సంఘం కీలకమైన పాత్ర పోషించిందని అన్నారు. అక్టోబర్ 23న సిల్వర్ జూబ్లీ ఉత్సహాలను హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామని చెనమోని శంకర్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బోద్రమోని నరసింహ మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారుల జీవనస్థితి అఘోర గోచరముగా తయారయిందని, ముందు నుయ్యి వెనుక గొయ్యి లాగా ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లలు ఇప్పటికీ పంపిణీ జరగలేదు నవంబర్ మాసం వస్తున్న చలి తీవ్రత కావడం అనేది జరుగుతా ఉంది చేప పిల్లలు చలిలో పెరగడం అనేది ఉండదు. కాబట్టి ఇకనైనా త్వరగా ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నల్ల గొడుగు బాలరాజ్ ముదిరాజ్ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఇబ్రహీంపట్నం, మత్స్య మహిళా జిల్లా కో కన్వీనర్ యెలమోని సప్న, మాదర మోని భాస్కర్ జిల్లా నాయకులు, బెస్త అశోక్ షాద్నగర్ నాయకులు, డి.బాలరాజ్, బండ శ్రీధర్, బోళ్ల గణేష్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లోపం లేకుండా నిర్మాణ పనులు త్వరగతిన పూర్తి చేయాలి







**అక్షరవిజేత,రాయికల్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈ.జీ.ఎస్) నిధుల ద్వారా మంజూరైన నూతనంగా నిర్మిస్తున్నఅంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లాకలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులను పరిశీలించారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులు సకాలంలో జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించార మంగళవారం రాయికల్ మండలంలోని సింగరావుపేట, శ్రీరాం నగర్, ఇటిక్యాల గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు, అంగన్వాడీ, గ్రామ పంచాయతీ,మరియు హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను పరిశీలించి, సింగరావుపేట్ లోని ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్ధిదారులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు మొదలుపెట్టని లబ్ధిదారులు ఉన్నట్లయితే వారిని వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. ఇంటి నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని ఆరా తీశారు. గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరుఎన్ని, ఇంతవరకు బేస్ మెంట్, స్లాబ్ దశల కు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారికి సెర్ప్, ద్వారా రుణాలు మంజూరయ్యేలా చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని రవాణా కూలీల వేతనాలు మాత్రం లబ్ధిదారులు చెల్లిస్తే ఇసుక ఉచితంగా సమకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. శ్రీరాంనగర్ లోని అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము ద్వారా మంజూరై నూతనంగా నిర్మిస్తున్న పనులను పరిశీలించారు. అంగన్వాడీ, గ్రామ పంచాయతీ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అదేవిధంగా త్వరగా పనులు పూర్తిచేయాలనీ అధికారాలకు సూచించారు నిర్మాణ పనులు వేగవంతం చేయాలనీ అదేవిధంగా నాణ్యతలోపం లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. నిర్మాణ పనులు పూర్తిచేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, ఈఈపిఆర్ లక్ష్మణ్ రావు,జిల్లా హౌసింగ్ పిడి ప్రసాద్, ఎమ్మార్వోలు,ఎంపీడీవోబింగి చిరంజీవి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల కాల్పుల్లో నేరస్తుడు రియాజ్ హతం



**జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పరారీకి ప్రయత్నించి పోలీసుల పై దాడికి యత్నం**

**రియాజ్ పై మూడు రౌండ్ల కాల్పులు జరిపిన పోలిసులు**





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సీసీఎస్ కానిస్టేబుల్ పై కత్తి దాడి చేసి పరారీ అయి సంచలనం సృష్టించిన నేరస్తుడు రియాజ్ ను పోలిసుల కాల్పులలో హతమయ్యాడు. నగర శివారులో అదివారం పోలిసులకు గాయాలతో చిక్కిన రియాజ్ ను వైద్యం కోసం జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే. సోమవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రియాజ్ పారిపోయేందుకు ప్రయత్నించాడు. అడ్డుకునేందుకు యత్నించిన పోలీసులపై దాడికి యత్నించడంతో వారు కాల్పులు జరిపారు. పోలీసులు మూడు రౌండ్ లు కాల్పులలో రియాజ్ హతమయ్యాడు. ఈ నెల 17న సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య చేసి పరారీ అయిన రియాజ్ ఈ నెల 19న నిజామాబాద్ ఆరవ టౌన్ పోలిస్ స్టేషన్ పరిధిలో పోలీసులకు చిక్కిన విషయం తెలిసిందే. అంతకు ముందు అదివారం సైతం రియాజ్ అతడిని పట్టుకునేందుకు వచ్చిన అసిఫ్ అనే యువకుడిపై కత్తితో దాడి చేసిన విషయం విధితమే. అక్కడ పోలీసులు పట్టుకునే సమయంలో గాయపడిన రియాజ్ ను చికిత్స నిమిత్తం జిజిహెచ్ కు తరలించారు. జిజిహెచ్ లో పోలీసులు ఎన్ కౌంటర్ సంచలనం రేపుతోంది. సంఘటన స్థలాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పరిశీలించారు. పోలీసు అధికారులు సైతం రియాజ్ ఎన్ కౌంటర్ ను ధ్రువీకరించారు. గత నాలుగు రోజులుగా పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన పాత నేరస్తుడు రియాజ్ ఎన్ కౌంటర్ విషయం సంచలనంగా మారింది.

**హ్యాట్సప్ నిజామాబాద్ పోలీస్**

నేరస్తుడు రియాజ్ ను పోలీసు కాల్పుల్లో హతమవ్వడంతో పోలీస్ శాఖ పై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సీసీఎస్ కానిస్టేబుల్ ను కత్తితో పొడిచి హత్య చేసిన నాలుగు రోజుల వ్యవధిలోనే కానిస్టేబుల్ ను హత్య చేసిన హంతకుడిని ఎన్ కౌంటర్ చేయడంపై హ్యాట్సప్ నిజామాబాద్ పోలీస్ అంటు పోస్టింగ్ లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల ప్రారంభం లోనే కానిస్టేబుల్ హత్యకు గురికావడంతో దీపావళి పండుగ నాడు నరకసుర వధ జరిగిందంటూ పోస్టింగ్ లు పెడుతున్నారు.

**రియాజ్ ఎన్ కౌంటర్ నేపథ్యంలో సంబరాలు**

పోలీస్ కానిస్టేబుల్ ను హతమార్చి తప్పించుకు తిరుగుతున్న రియాజ్ చివరకు పోలీస్ కాల్పుల్లో హతమవ్వడంతో సంబరాలు నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక మూడవ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంతానికి చెందిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ ఈనెల 17న పాత నేరస్తుడు రియాజ్ ను పట్టుకుని స్టేషన్ కు తరలిస్తుండగా అతడు కత్తితో పొడిచి హత్య చేసి పరారైన విషయం తెలిసిందే. అనాడు మరో ఇద్దరు సిసిఎస్ ఎస్ఐలు కూడా రియాజ్ గాయపరిచాడు. ఈ నేపథ్యంలో రియాజ్ ను పట్టుకుని ఖచ్చితంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ పెరిగింది.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నివాళులు.**

**దేశ సరిహద్దులో సైనికుడు - రాష్ట్ర భద్రతలో పోలీసు.**

**అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి.**

**పోలీసు అమరుల నివాళులు, కుటుంబ సభ్యులకు పరామర్శ**

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్.**






**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి పోలీస్ ఫ్లాగ్ డే" ను పురస్కరించుకొని పోలీసు పరేడ్ మైదానంలో స్మృతి పరేడ్ నిర్వహించి, అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన. దేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో, రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని అన్నారు. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజా అవసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ, పోలీసు వ్యవస్థని జిల్లా ఎస్పీ అన్నారు.మంగళవారం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఎస్పీ పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవంలి (ఫ్లాగ్ డే) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి అమరుల పోలీసు కుటుంబ సభ్యులు మరియు అధికారులు సిబ్బందితో కలిసి అమరవీరుల స్థూపానికి పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఎస్పీ అమరుల కుటుంబ సభ్యులను పేరుపేరునా పరామర్శించి శాలువాతో సన్మానించి చిరుకానుకలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్మృతి పరేడ్ కు పరేడ్ కమాండర్ గా రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.సమాజంలో శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని , అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని తెలిపారు. 1959 అక్టోబర్ 21వ తేదీన సి ఆర్ పి ఎఫ్ ఎస్పై, కరమ్ సింగ్ నాయకత్వం లోని భారత జవాన్లు ఈశాన్య లడక్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో చైనా సైనిక దళాలు జరిపిన ఆకస్మిక దాడిలో 10 మంది భారత జవాన్లు వీరమరణం పొందారని, వీరి ప్రాణ త్యాగాలకు ప్రతీకగా ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21వ తేదిని పోలీస్ ఫ్లాగ్ డే గా జరుపుకుంటున్నట్లు తెలిపారు. అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్ల లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆన్లైన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు, సాంకేతిక వినియోగం, ప్రజారక్షణ లో పోలీసుల సేవలు , ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ మొదలైన విషయాలను స్కూల్ పిల్లలకు తెలియజేయడం జరుగుతుంది. విద్యార్థులకు ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు, షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ, రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలి వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అసాంఘిక శక్తులతో పోరాడుతూ కార్యనిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బందికి పేరు పేరునా నివాళు లర్పిస్తూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ తామరగి మనకు, మన సమాజానికి శాంతిని స్థిరత్వాన్ని అభివృద్ధిని అందించిన మన సోదరులకు మరో గుర్తు చేసుకుంటూ వారికి జోహారులు . అనంతరం అమర పోలీసు కుటుంబ సభ్యులతో జిల్లా పోలీసు కార్యాలయంలో వారి సమస్యలు, సంక్షేమం గురించి ఎస్పీ ప్రత్యేకంగా చర్చించి వారికి అండగా ఉంటామని, వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు , డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏ ఓ, సునందన, వనపర్తి సీఐ, కృష్ణయ్య,, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూర్ సీఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, మరియు పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లాలోని ఎస్సైలు,పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# జాయ సేనాపతి

చారిత్రక కాల్పనిక నవల



నీలాంబ ఉరివేసుకుని చనిపోయిన మరునాడే.. కళామందిరానికి వచ్చింది లలితాంబ. వెళ్లి దూరంగా కొందరు మహిళా కవయిత్రుల మధ్య కూర్చుంది. ఎక్కడో ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి.. విడిపోయాయి. ఇద్దరి మధ్య పూర్తి నిశ్శబ్దం! అదొక నృత్త విన్యాసం.. దాని అర్థం ఆ పరమేష్టికే తెలియాలి!! జీవితం.. కసిగుపు శరీరకళ్ళ కూడా తీరని ఓ ఎండిన మోడుగానే బతుకు ముగిసిపోతుందా!? నీలాంబక్కను తల్చుకొని అలా చూసేసరికి ఆరోజు లలితాంబ చేతిని తన గుండెకు తాకించడం తప్పయిందా?.. అప్పటికే తమమధ్య ఆమె కోరుకున్న భోగిని పండుగ జరిగినట్టు భావించి ఆ సంతోషంలో.. శరీరక బాధల నుంచి విముక్తి కోరుకుని ఉరి వేసుకుందా!? అని కూడా ఖర్మకర్మ్యే ఆ రోజునే.. ప్చ్! నీలాంబ మరణం కలిగించిన లోలోన ఘర్షణను మర్చిపోవడానికి అన్నట్లు ఈ పెళ్లిపనులు మీదేసుకున్నాడు జాయచోడుడు. రాత్రింబవళ్లు మరో ఆలోచన రాకుండా అన్నీ తానై నిర్వహిస్తున్నాడు.కాకతీయ సామంత రాజ్యాలన్నీ కూడా గణపాంబ వివాహం తెచ్చిన ఉత్సవ వాతావరణంలో సంబరాలను జరుపుకొంటున్నాయి. సంబరాలతో పులకించిపోతోంది అనుమకొండ మహానగరం. నగరమంతా చలువ తాటాకులతో పెళ్లిపందిరులు వేస్తున్నారు. ఇక శరీరయుకోట.. అందులో ఉన్న నియోగాలు, భవనాలు, రాజప్రాసాదాలు, రాజనగరి అన్నిటా సంతోష సందడులే. రాజనగరి మరీమరీ వెలిగిపోతోంది. రాజ్యమంతటా ఆనందసంద్రాలు పొంగి పొరలుతున్నాయి. పెళ్లి బరువు బాధ్యతల నడుమ కాబోయే కాకతీయ వారసుపై ఓ కన్నేసి ఉంచాడు జాయచోడుడు. ముఖ్యంగా పెద్ద మేనల్లుడు రుద్రమదేవుడు, రెండవ మేనల్లుడు మురారిదేవుడు.. వాళ్లిద్దరి కదలికలు, ఉత్సాహ ఉద్వేగాలు.. పెళ్లి సంబరాల్లో వాళ్ల ఆటపాటలు.. అన్నీ పరిశీలిస్తున్నాడు. హరిహరుడు, మురారి వినుకొండలోని గురుకులంలో యుద్ధవిద్యలు అభ్యసిస్తుండగా.. హరిహరుడు కాస్త కాఠిన్యం చెందాడు. మురారి అక్కడే చదువు కొనసాగిస్తున్నాడు. గణపాంబ పూర్తిగా రాజప్రాసాదంలోనే రాజగురువుల వద్ద చదువుకుంటుండగా.. రుద్రమదేవుడు త్రిపురాంతకం గోళకీమఠంలోని విద్యాకేంద్రంలో చదువుతున్నాడు. చదువుతోపాటు యుద్ధవిద్యల్లో కూడా నిష్ణాతుడని విన్నాడు. జాయచోడుని నాజూకు శరీరం రాలేదు గానీ.. అందంలో మేనమామకు తీసిపోడు మురారి. చుట్టూ పదిమంది మిత్రులను వెంటేసుకుని ఎప్పుడూ ఘళ్లుఘళ్లున నవ్వుతూ కేరింతలతో కనిపిస్తున్నాడు మురారి. రుద్రమదేవుడి పక్కన కూడా ఉన్నారు మిత్రులు.. కాదుకాదు అంతా మిత్రురాళ్లు! ఆశ్చర్యపోయాడు. రుద్రమదేవుడు.. గణపతి %-% సోమల దంపతుల ద్వితీయ సంతానం. చూపులకు ఏదో వింత శరీరధీల తోచాడు జాయచోడునికి. కాకతీయవంశానికి కాబోయే వారసుడు.. అతని ఆహార్యం వింతగా ఉంది. కంఠంపై బంగారపు కవచం ధరించడమేమిటి? పరీక్షగా చూస్తే.. అది వక్షస్థలాన్ని నొక్కిపెడుతున్నట్లు! మరింత పరీక్షగా చూస్తే.. చూడకూడని యుక్తవయస్కురాలి యువ నుమున్నతాలను దాచడానికి ప్రయత్నం చేస్తున్నట్లుగా తోచింది. సాధారణంగా యుద్ధవీరులైన మహిళలు అలాంటి కవచాలను ధరిస్తారు. కానీ యువ రాజాల, యుద్ధరంగంలో ఉన్నట్లు అక్క పెళ్లిసంబరాల్లో దుస్తులపై కవచం ధరించడం ఏమిటి?! రుద్రమదేవుని జనన సమయంలో రాజ్యంలో చెలరేగిన వాద ప్రతివాదాలు గుర్తొచ్చాయి జాయచోడునికి. చతుష్పథం వద్ద మిత్రుల చర్చలు కళ్లముందు కదలాడాయి. ఇతనికోసమా అప్పట్లో రాజ్యమంతా అట్టుడికిపోయింది?! ఇతనా కాబోయే చక్రవర్తి? ఇతనా పరిణత రాజకీయవేత్త, రణరంగ నిపుణుడు, ఆయన కలలోకి వచ్చినా శత్రువు గుండె ఆగి మరణిస్తాడని కవులు కీర్తించే గణపతిదేవుని వారసుడు? అతణ్ని ఎగాదిగా చూసి జాయచోడుని ఆనందం ఆవిరైపోయింది. అప్పుడే రుద్రమదేవుడు కూడా జాయచోడుణ్ని పరిశీలనగా చూస్తున్నాడు. తననే చూస్తున్న రుద్రమదేవుణ్ని చూసి పలకరింపుగా నవ్వాడు జాయచోడుడు. అతను తిరస్కారంగా చూసి మూతి తిప్పుకొని వెళ్లిపోయాడు.

**దిమ్మెరపోయాడు జాయచోడుడు. వీరయువకుడు అలా మూతి తిప్పడం!??**

అభినయాలు ఎన్నిరకాలో, ప్రతి శరీరభాగ కదలికలు ఎలా ఉండాలో సప్రమాణంగా చెప్పగల మహానాట్యకారుడు జాయచోడుడు విభ్రాంతి చెందాడు. ఆ మూతి తిప్పడం?? ఎటువెళ్లినా.. ఏమి చేస్తున్నా.. ఆ మూతి తిప్పుడు దృశ్యమే మరీమరీ జాయచోడుని కళ్లముందు కదలాడుతోంది. అతనిపై దృష్టిపెట్టాడు జాయచోడుడు. అతడు ఎవ్వరితో కలవడంలేదు. పక్కన ఇద్దరు పరిచారికలు అన్నీ సమకూరుస్తూ అతని వెన్నంటి ఉన్నారు. 'వెన్నంటి ఉన్నారు' అనే కంటే.. ఎవ్వరినీ కలవకుండా కాపలా కాస్తున్నారు అనొచ్చు.వెలనాడు కార్యాలయంలోనే పనిచేస్తూ జాయచోడుడు అనుమకొండ వచ్చిన నాటినుంచి తిరిగి ఆయన ఆంతరంగిక వార్తాహరుడుగా వ్యవహరిస్తున్న వృద్ధుడైన అంకమరట్టని పిలిచి రుద్రమదేవుని కదలికలు పరిశీలించమన్నాడు. మరునాడు అంకమరట్ట చెప్పాడు చెవిలో.. "యువరాజుగారిలో అబ్బాయి కంటే అమ్మాయి లక్షణాలు ఎక్కువగా ఉన్నాయని యువకులే నవ్వుకుంటున్నారు. పైగా యువరాజుగారు యువకుల చెయ్యి తగిలినా చిరాకు పడిపోతున్నారట మహారాజా! ఇక భుజంపై చెయ్యి వేస్తే యుద్ధమేనట!". చలువపందిళ్లు వేస్తున్నచోట ఉన్నాడు రుద్రమదేవుడు. యువకులంతా కబుర్లు చెప్పుకొంటూ పనిచేస్తుంటే.. అతను మాత్రం ఇద్దరు చెలికత్తెల మధ్య చెంపకు చెయ్యి ఆన్చి విస్ఫారిత నేత్రాలతో చూస్తున్నాడు. చెలికత్తెలు ఏదో చెప్తున్నారు. ముగ్ధ మనోహరంగా అచ్చమైన తెలుగింటి ఆడపిల్లలా నవ్వుతున్నాడు. నవ్వుతున్నప్పుడు ఆ బుగ్గలపై బుజ్జిబుజ్జి చొట్టలు చూడముచ్చటగా కనిపించీ కనిపించకుండా వచ్చి పోతున్నాయి. జాయచోడుని మనసంతా విచారం అలుముకుంది. రుద్రమదేవుడు కేవలం స్త్రీ అయితే ఎంత కన్నులపండువగా ఉంటుంది! తల్లిలా ఛాయ తక్కువైనా.. అందానికి తిరుగులేదు!!

**భగవంతుడా.. బావగారికి ఎంత పెద్ద పరీక్ష పెట్టావయ్యా!!**

ప్చ్.. బావగారితో వీడి గురించి చర్చించాలి అనుకుంటూ గణపాంబ ఉన్న మందిరంలోకి ప్రవేశించాడు. ఎదురుగా గణపాంబను అలంకరిస్తున్నారు సైరంధ్రిలు, పుష్పలావికలు. సహకరిస్తూ హాస్యమాడుతున్న మిత్రురాళ్లు, బంధువుల్లోని యువతులు. అదొక యువ యవ్వన కెరటాలు ఎగసిపడుతున్న సంద్రం. ఆ మందిరమంతా విరిసిన నవ్వుల నవ సుమపరిమళంతో పల్లవించి ప్రవహిస్తోంది. 'తను ఆ యవ్వనప్రాయపు సవ్వడులను దాటిపోయాడేమో..' పలకరింపుగా నవ్వి వెనుదిరిగాడు. "మామా.." పిలిచింది గణపాంబ. ఆగి వెనుదిరిగి చూశాడు. గణపాంబ ఆత్మీయంగా పరిగెత్తుకు వచ్చింది. "వీడు.. నా తమ్ముడు. రుద్రమదేవుడు!". "ఆరోజు తండ్రిగారు పరిచయం చేశారుగా పెద్దతల్లి. కానీ, మాట్లాడలేదు" అన్నాడు రుద్రమదేవుణ్ని ఎగాదిగా చూస్తూ. "రుద్రా.. జాయచోడదేవుడు మామ. వినే ఉంటావు. దైవం ప్రసాదించిన మామ. ఎవరికోగానీ, ఇలాంటి మామ దొరుకడు. మహాయోధులు, మహానాట్యకారులు కూడా. అంతేకాదు తండ్రిగారికి అత్యంత నమ్మకస్తులు.." గొప్పగా చెప్పింది గణపాంబ. "విన్నాను. విన్నాను. పిఠాపుర యుద్ధంలో తండ్రిగారికి ఆయుధం అందించిన తీరు తండ్రిగారు ఎప్పుడూ చెబుతుంటారు. త్రిపురాంతకంలో మా యుద్ధగురువులు కూడా మామ ప్రతిభను పాఠాల వేళ ప్రస్తావిస్తుంటారు. ఇప్పుడు దగ్గరగా చూస్తున్నాను" అన్నాడు రుద్రమదేవుడు తిప్పుకొంటూ.అతని గొంతు.. హతవిధీ! ఎంత అన్యాయం చేశాడు దేవుడు. గొంతుకూడా స్త్రీలాలిత్యంతో ఎంత శ్రావ్యంగా ఉంది! రాత్రి ఆంతరంగిక మందిరంలో గణపతిదేవుడితో అన్నాడు జాయచోడుడు. "రుద్రమదేవుడి అంశంలో.. దేవుడు అన్యాయం చేశాడు బావగారు!". పెళ్లి ఏర్పాట్లలో చాలా అలసిపోయినట్లు ముఖం పెట్టాడు గణపతిదేవుడు. "వాడు.. అక్కడే ఇంకా బాగాచదివి ప్రవర్ధిష్ణువు కావాలి. కానీ, అక్కపెళ్లి చూడాల్సిందేనని పట్టుబట్టి మరీ వచ్చాడు. ప్చ్! నిద్ర వస్తోంది జాయా.." అన్నాడు ఆవులిస్తూ. ఆయన ముక్తసరిగా సంభాషణ ముగించి.. 'వెళ్లిపో!' అన్నట్లు మాట్లాడటం ఆశ్చర్యపరచింది. మరునాడు రాజనగరిలో వివాహానికొచ్చిన అతిథులకు నాట్య ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. మొదటి ప్రదర్శనే జాయచోడుని నృత్తం. తొలి ప్రదర్శన కావడం.. అదీ జాయచోడుడు నర్తించనుండటంతో రాజనగరి నాట్యమండపం కిక్కిరిసిపోయింది.అందరూ ఆయన నృత్త విన్యాసాన్ని శారీరక కదలికలను విభ్రాంతితో చూస్తున్నారు. సాక్షాత్తూ నటరాజు కైలాసం వీడి అనుమకొండ వచ్చినట్లు.. ఆడుతున్నాడు జాయచోడుడు. కానీ, అతనిలో ఏకాగ్రత లేదు. భావప్రకటన విరుద్ధంగా ఉంది. పాద ముద్రలు తడబడుతున్నాయి. హస్తముద్రలైతే ఘోరం. కానీ, ప్రేక్షకులు ఎప్పటిలాగే విస్మయంతో చప్పట్లు కొట్టి ఆయనను అభినందనలతో ముంచెత్తారు. తీవ్ర విషాదంలో కూరుకుపోయాడు జాయచోడుడు. మొదటిసారి తను నృత్తంలో తప్పటడుగులు వేశాడు. నటుని తాదాత్మ్యత కోల్పోయాడు. విన్యాస విచిత్రాలకు మాత్రమే సాధారణ ప్రేక్షకులు మైమరుస్తారు. కానీ నాట్య ప్రవీణులు చూస్తే ముఖాన ఊస్తారు. పూర్తిగా ఘోరమైన మార్గనృత్తం. దీనికంటే ఓ మారుమూల పల్లెటూరిలో దేశీ ప్రదర్శన ఉత్తమం. తల వంచుకుని రంగమండపం దిగిపోతున్న జాయచోడుడు.. ప్రేక్షకుల్లో ఓ యువతి తనను పరికించి చూడటం గుర్తించాడు. ఎవరీమె? ఎక్కడో చూచినట్లు తెలుస్తోంది. ఎవరీమె.. ఎవరై ఉంటారు?.. ఆమె చేతులు జోడించి అభినందనగా చప్పట్లు చరచి తిరిగి చేతులు జోడించి నమస్కరించి అభినందనగా చూసి మాయమైంది.ఆ పిల్లను చూశాక అతని నృత్త విఫలత తాత్కాలికంగా పక్కకుపోయింది. ఎవరీ పిల్ల?! ఎక్కడ చూశాను అనే ఆలోచన పెరిగిపోయింది. వివాహం క్రతువు పదిరోజులు. ముందువెనకా సంబరాలు మొత్తంగా నెలరోజులు. ఇటు వియ్యాలవారి ఆచార వ్యవహారాలను సమాదరిస్తూ, అటు గణపతిదేవునికి, సోమలదేవికి సహకరిస్తూ శాస్త్రీయ వివాహతంతులలోనూ జాయచోడుడే. యువకులతో చెడుగుడు, యువతులతో పాత్ర గొండ్లి, గుర్రం భంజలి.. అందరినీ కలిపి బిళ్లంగోడు.. అలాగే యువతీ యువకులకు లాస్యనాట్యం, దండరాసకం నేర్పించి, ఆడించి, ఆడి, నాట్యం చేసి నవ్వించి కవ్వించి పెళ్లి వేడుకలను మరపురాని మధుర సంఘటనగా లిఖించాడు. అప్పగింతల వేళ రాజ ప్రాసాదమంతా ఉద్వేగపు కన్నీటిలో తడిసి ముద్దయ్యింది. సహజంగా స్త్రీలందరూ తీవ్రంగా దుఃఖిస్తున్నారు కానీ కాస్త ఎక్కువగా ఏడ్చింది మాత్రం నారాంబతోపాటు రుద్రమదేవుడు! వెక్కివెక్కి ఏడ్చిన ఏకైక మగాడు!! కానీ, మరి కొన్నిరోజులలో ఓ వార్త రాజధానిలో పుట్టి పెద్దలను భయవిహ్వాలులను చేసింది. గణపతిదేవుని పెద్ద కుమారుడు.. యువరాజు రుద్రమదేవుడు ఆడమగ కానీ నపుంసకుడు!!

# దశాబ్దాల గిరిజనుల కల నెరవేరింది







**రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తొలి సంతకం**

**జగన్నాథ్ బ్రిడ్జి మంజూరు పైనే**

**జగన్నాథ్ పూర్,బోర్నపల్లి బ్రిడ్జికి నిర్మాణానికి**

**17.50 కోట్ల నిధులు**

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**అక్షరవిజేత,రాయికల్ :** జగన్నాథపూర్,బోర్నపల్లి వంతెన నిర్మాణం గిరిజనుల దశాబ్దాల కల ని మంత్రి అడ్లూరి దృష్టికి తీసుకెళ్లగా అడ్లూరి మంత్రిగా బాధ్యతలు చేపట్టి వెంటనే జగన్నాథ్ పూర్,బోర్నపల్లి గ్రామాల మధ్య బ్రిడ్జి మంజూరు పైనే తొలి సంతకం చేశారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ మండలంలోని జగన్నాథ్ పూర్ గిరిజన గ్రామంలో దీపావళి దండారి గుస్సాడీ వేడుకలకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆదివాసులు అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచే ఆరాధ్య దేవత 'ఏత్మాసార్ పేన్' పేరిట చేసే ప్రత్యేక పూజోత్సవం,డప్పుల దరువు, గజ్జెల మోత, గుస్సాడీలు వేసే స్టెప్పులు,ఒకవైపు కోలాట నృత్యాలు,మరోవైపు గోండి పాటల నృత్యం,హాస్యనాటికల ప్రదర్శనలతో అతిథులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఇంటి నిర్మాణం చేపట్టేలా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసీలకు పట్టాలు ఇప్పించేందుకు తనవంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు. జల్ ..జంగిల్.. జమీన్ అనే నినాదంతో ఆంగ్లేయుల గుండెల్లో వణుకు పుట్టించిన నాయకుడు కొమురం భీం అని ఆయన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు.జగిత్యాల నియోజకవర్గంలోని బోర్నపల్లి వంతెన నిర్మాణం చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకురాగా మంజూరు చేశారని బోర్నపల్లి,కమ్మునూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించానని తెలిపారు. రాయికల్ మండలం జగన్నాథపూర్,బోర్నపల్లి గ్రామాలను కలుపుతూ వంతెన నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రి అడ్లూరికి వినతి పత్రం అందించగా బ్రిడ్జ్,రహదారి నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు మంజూరుకు జీ ఓ 207 ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం 8 సంవత్సరాల క్రితం బ్రిడ్జ నిర్మిస్తానని హామీ ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోలేదు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం అన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితోపాటు,మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,నాయకులు కొయ్యేడి మహిపాల్, కోడిపెల్లి ఆంజనేయులు,శంకర్ ,బీర్ సాబ్, శిడెం భీం, మారుతీ, సచిన్,తలారి రాజేష్,బాపురపు రాజీవ్,బత్తిని నాగరాజు,ఉప్పు లక్ష్మణ్,రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమంటే ఏమిటంటే



'జనవరి జయం జయం.. ఫిబ్రవరి పెండ్లికి పిలుపు' అని చిన్నప్పటి గేయం. వాలంటైన్ పుణ్యమా అని ఫిబ్రవరి అంతా ప్రేమికుల మాసంగా మారిపోయింది. ఈ నెల కోసం యువత ఏడాదంతా ఎదురు చూస్తూ ఉంటుంది. ప్రేమను వ్యక్తం చేయడానికి, ప్రేమించిన వారితో సమయం గడపడానికి వాలెంటైన్ డేని చాలామంది ఓ ప్రత్యేకమైన సందర్భంగా భావిస్తారు. గిఫ్టులు, టూర్లు ప్లాన్ చేస్తారు. ఫిబ్రవరి 14వ తేదీ ఒక్కరోజులో ప్రపంచవ్యాప్తంగా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందంటే అతిశయోక్తి కాదు. గులాబీలు, చాక్లెట్లు, ఖరీదైన బహుమతుల కొనుగోళ్లతో అన్ని షాపులు బిజీ బిజీ. మనిషిని ఇంతలా వశపరచుకుంటున్న ఈ ప్రేమ ఎక్కడ మొదలవుతుంది? ఎన్ని రకాలుగా ఉంటుందో.. తెలుసుకుందాం.పరీక్షలఅప్పుడెప్పుడో గజినీ సినిమాలో సూర్య, అసిన్ 'హృదయం ఎక్కడున్నది.. హృదయం ఎక్కడున్నది..' అంటూ ప్రేమ గీతం పాడుకుంటే అందరూ ఫిదా అయ్యారు. ప్రేమ మనిషిలో ఎక్కడ ఉంటుందో తెలుసుకోవడానికి ఒక్కరూ ప్రయత్నించలేదు. సైకాలజిస్టులు మాత్రం ఈ అంశంపైన దృష్టి సారించారు. న్యూయార్క్‌లోని ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ మెడికల్ కాలేజ్‌కి చెందిన బినాక అస్విడో రొమాంటిక్ లవ్‌పై పరిశోధనలో భాగంగా ప్రేమ మెదడులో ఎక్కడ ఉంటుందో తెలుసుకోవడానికి ప్రయత్నించారు. ప్రేమలో ఉన్నవారికి ప్రేయసి లేదా ప్రియురాలు ఫొటో చూపించినప్పుడు మెదడులోని వెంట్రల్ టెగ్మెంటల్ ఏరియా (వీటీఏ), న్యూక్లియస్ అకమ్బన్స్, వెంట్రల్ పల్లిడియం, రఫే న్యూక్లియస్ ప్రాంతాలు ఉత్తేజితమయ్యాయని ఎఫ్.మ్యాగ్నెటిక్ రెజోనెన్స్ ఇమేజింగ్ ద్వారా తెలుసుకున్నారు.

**తొలి రోజుల్లో..**

వెంట్రల్ టెగ్మెంటల్ ఏరియా రివార్డ్ సిస్టంలో కీలకమైన ప్రాంతం. నూతన ప్రేమికుల్లో ఈ ప్రాంతం బాగా ఉత్తేజితమవుతుందని పరిశోధనలో తేలింది. వెంట్రల్ పల్లీడియం, రఫే న్యూక్లియస్ ప్రాంతాలు 20 ఏళ్ల తర్వాత కూడా ఒకరి పట్ల ఒకరికి ప్రేమ ఉండటానికి కారణమని తెలుస్తుంది. వెంట్రల్ పల్లీడియం అటాచ్‌మెంట్ హార్మోన్లను విడుదల చేసి బంధం నిలబడేలా చేస్తుంది. దీర్ఘకాలిక ప్రేమికుల్లో రఫే న్యూక్లియస్ సెరటోనిన్ హార్మోన్ రిలీజ్ చేసి బంధంలో కుదురుకునేటట్టుగా చేస్తుంది. మనుషుల్లో ప్రేమ భావన పెంపొందడంలో మెదడులోని రివార్డ్ సిస్టం కీలక పాత్ర పోషిస్తుందని న్యూరోసైన్స్ చెబుతుంది. మెదడులోని హిప్పో క్యాంపస్, మీడియల్ ఇన్సుల, యాంటీరియర్ సింగ్లేట్ భాగాలు రివార్డ్ సిస్టంలో ప్రధాన పాత్ర పోషించి ప్రేమ అనే భావన వృద్ధి చెందేలా చేస్తాయని పరిశోధనలో తేలింది.

**కెమికల్ గడబిడ ..**

ప్రేమ అనే ఫీలింగ్ కలిగినప్పుడు మెదడులో ఏం జరుగుతుందనే దానిపై హార్వర్డ్ మెడికల్ కళాశాల శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. మెదడులో విడుదలయ్యే కొన్ని రసాయనాల ఫలితమే ప్రేమ అని తేల్చి చెప్పారు. ప్రియురాలితో చూపు కలవగానే మెదడులో ఫినెల్ తలామిన్ అనే రసాయనం విడుదలవుతుంది. అరచేతుల్లో చెమట పట్టడం.. మోకాళ్లు వణకడం ఈ హార్మోన్ ప్రభావమే. ఈ లవ్ మాలిక్యూల్ కొద్ది మోతాదులో చాక్లెట్‌లా ఉంటుంది. అందుకనే వాలంటైన్ రోజు చాక్లెట్ల అమ్మకాలు ఊపందుకుంటాయి. ఒక మనిషిపై వ్యామోహం కలగడానికి మెదడు విడుదల చేసే అడ్రినలిన్, డోపమైన్, నారెఫీనెఫ్రిన్ హార్మోన్లే కారణం. నచ్చినవారి చూడగానే శరీరంలో ఈ హార్మోన్లు విడుదలై అనేక స్పందనలు కలిగిస్తాయి. అందుకే ప్రేమికులు గంటల కొద్దీ కబుర్లు చెప్పుకొంటారు. ప్రపంచాన్ని మర్చిపోతారు. ఈ దశలో వీరిలో ఆక్సిటోసిన్ అనే హార్మోన్ రిలీజ్ అవుతుంది. దీని ప్రభావంతో ఒకరిని ఒకరు టచ్ చేయాలని, హగ్ చేసుకోవాలని అనిపిస్తుంది. ఈ హార్మోన్ల ప్రభావం 3 నెలల నుంచి 18 నెలల వరకూ ఉంటుంది. ఆ తర్వాత కూడా ప్రేమ ప్రయాణం దీర్ఘ కాలం కొనసాగితే వాసోప్రెసిన్ అనే హార్మోన్ విడుదల అవుతుంది. ఇది ఇద్దరి మధ్య బంధం మరింత బలపడటానికి దోహదపడుతుంది.


**ఏడు రంగుల వాన**

నేటి యువత ప్రేమ అని అనుకుంటున్నది ప్రేమ కాదు. కేవలం వ్యామోహం మాత్రమే. నిజమైన ప్రేమ అంటే ఏమిటో సైకాలజిస్ట్ స్టర్న్ బెర్గ్ తన త్రిముఖ ప్రేమ సిద్ధాంతంలో వివరించారు. ఇంద్రధనుస్సులో ఏడు రంగులు ఉన్నట్టే ప్రేమకు మౌలికాంశాలు అయిన సాన్నిహిత్యం, వ్యామోహం, నిబద్ధతల కలయికలతో ఏడు రకాల ప్రేమలు పుడతాయని ఆయన వివరించారు. లైకింగ్, ఇన్ ఫ్యాట్, లవ్, ఎంప్టీ లవ్, రొమాంటిక్ లవ్, కంపానియట్ లవ్, ఫటస్ లవ్, కంజుమేటివ్ లవ్ అని ఏడు రకాల ప్రేమలు ఉంటాయని వివరించారు. వీటన్నిటిలోనూ కంజుమెట్ లవ్ అనేది అతి ముఖ్యమైనది. నేటి యువత రొమాంటిక్ లవ్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. అది పరిపూర్ణమైన ప్రేమ కాదు. సాన్నిహిత్యం, వ్యామోహం, నిబద్ధత కలగలిసిన ప్రేమే నిజమైనది, శాశ్వతమైనది. దాన్ని సాధించడం ఎంత కష్టమో, నిలుపుకోవడం కూడా అంతే కష్టం. ప్రేమ స్వరూపాన్ని, పరిపూర్ణత్వాన్ని అర్థం చేసుకున్న వారికి అది ఒక ఎమోషన్‌లా కాకుండా, మోటివేషన్‌లా పనిచేస్తుంది. ప్రేమ సఫలమైనా, విఫలమైనా జీవితంలో ముందుకు తీసుకువెళ్తుంది.

రమాయణం

# అమ్మగార్లు.. అయ్యగార్లు

మొదట్లో మా ఇంట్లో వంటకు అయ్యగారు ఉండేవారు. అయితే, మేము మిడిల్ స్కూల్‌కు వచ్చేసరికి అమ్మే వంట చేసేది. ఏరోజూ ఏడెనిమిది మందికి తక్కువ కాకుండా తను వండాల్సి ఉండేది. అయినా.. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో వంటల కోసం అయ్యగార్లు, అమ్మగార్లూ వచ్చేవారు. 'ఆడ ఇక మా నాన్న తన అమ్మమ్మకూ, తాతయ్యకూ దత్తపుత్రుడు కనుక వాళ్లిద్దరికీ తద్దినాలు పెట్టేవాడు. అది చాలా ఖర్చు, శ్రమతో కూడిందైనా, నాన్న తన ఎనభై మూడో ఏట చనిపోయేదాకా.. సుమారు తన పద్నాలుగో ఏట నుంచీ.. అంటే డబ్బై ఏళ్లపాటు ఎంతో శ్రద్ధగా ఆబ్దికాలు పెట్టేవాడు. "ఎందుకు నానా ఈ తద్దినం పెట్టడం?!" అని ఓసారి అడిగాను. దానికి నాన్న ఎంతో ఓపిగ్గా.. "మనం రోజూ అన్నం తింటం గద! మరి పై లోకానికి పోయినోళ్లకు ఎవరు పెడతరు?! మనకు ఒక సంవత్సరం అయితె వాండ్లకు ఒకరోజు అన్నట్టు. అందుకోసం వాండ్లకు ఏడాదికొక్కసారి పిండాలు పెట్టాలె. దాన్ని కాకులకో, పక్షులకో పెడుతం. వాండ్లు పక్షుల రూపంల ఒచ్చి తినిపోతరని, అట్ల వాండ్ల దీవెనలు ఉంటయని పెద్దవాండ్ల నమ్మకం!" అని చెప్పాడు. అట్లాగే ఇంకోమాట కూడా చెప్పాడు.. "పెద్దవాండ్ల విశ్వాసం కోసం అది చెయ్యాలె. ఆ పేరుతోటి ఆరోజు ఒక పదిమంది ఆకలితోటి ఉన్నవాండ్లకు భోజనం పెడితే బాగుంటదని నాకనిపిస్తది".. ఆ మాట నాకు ఇప్పటికీ గుర్తుంది. వారం ముందే ఓ జీతగాడిని వెంటపెట్టుకుని వెళ్లి కిరాణా సామాను తెచ్చేవాడు నాన్న. అప్పుడే కాదు.. నాన్న ఎప్పుడు ఇంట్లోకి సామాను తెచ్చినా నాకూ, అక్కకూ చెరో బిస్కట్ ప్యాకెట్ తెచ్చి ఇచ్చేవాడు. మేము వాటికోసమే ఎంతో ఆత్రంగా ఎదురు చూసేవాళ్లం. అదే మాకు చాలా గొప్ప ఔట్ సైడ్ ఫుడ్. అదికూడా తరచుగా ఉండేది కాదు. ఏదైనా ఇంట్లో చేసింది తినడమే! తద్దినం రోజు ఏడింటికల్లా మా పక్కఊరు చాగల్లు నుంచి సింహయ్యగారు, ఆయన కొడుకు కేశవయ్యగారు వచ్చేవారు. ఆరోజు వీలైనంత వరకూ నేను బడి ఎగ్గొట్టడం తప్పనిసరి అని వేరే చెప్పక్కర్లేదుగా! వాళ్లు వస్తూనే మడిపంచెలు కట్టుకుని వంటింట్లో దూరేవారు. అమ్మకు ఒక్క వంట తప్పేది కానీ, మిగతా అన్ని పనులూ పెరిగేవి. ఓ పది రకాల వంటకాల కోసం బోలెడు కూరగాయలు కోసి, మిగతా వంట సామానంతా సిద్ధం చేసి ఉంచేది. వాళ్లు పిలిస్తే చాలు.. "ఏం గావాలె అయ్యగారూ!" అంటూ సిద్ధంగా ఉండేది. దగ్గరి మూడు కుటుంబాల బంధువులు భోజనాలకు వచ్చేవారు. ఇంకా పదిమంది దాకా పనివాళ్లకు, ఆరోజున ఎందరొస్తే అందరు బిచ్చగాళ్లకు భోజనాలు పెట్టడం అమ్మవంతే అయ్యేది. మేము కాస్త పెద్దయిం తరువాత వడ్డనలు చేసేవాళ్లం. అప్పుడు గ్రైండర్లు, మిక్సర్లు లేవు గనుక.. అయ్యగార్లు పెద్దరోటి ముందు కూచుని పప్పు రుబ్బేవారు. వాళ్లు చేసే గారెలు భలే రుచిగా ఉండేవి. మమ్మల్ని వంట చేసేటప్పుడు ఆ దరిదాపులకూడా రానిచ్చేవారు కాదు. మాకేమో మగవాళ్లు ఎలా వండుతారో చూద్దామని కుతూహలం. "ఇటు దిక్కు రావొద్దు.. మడి!" అనేవారు. ఇంకొక బ్యాచ్ బ్రాహ్మలు వచ్చి ఏవో మంత్రాలు చదివి నాన్నచేత తద్దినం పెట్టించేవారు. తరువాత అందరం వరుసగా కింద చిన్న చాపల మీద కూచొని.. ముందు విస్తర్లు పరుచుకుని ఉంటే, వాళ్లే వడ్డన చేసేవారు. సింహయ్య గారు అప్పటికే చాలా పెద్దాయన. ఆయనకు వంగడం వచ్చేది కాదు. అన్నిటినీ నిలబడే అంతెత్తునుంచి తపుక్కున విస్తట్లో వేసేవాడు. అయినా మేము భయంతో ఏమీ అనేవాళ్లం కాదు. ఆ తరువాత చాలా ఏళ్లపాటు కేశవయ్యగారు కూడా వచ్చేవాడు. నాన్న చనిపోయాక ఇక మా పుట్టింట్లో తద్దినాలు పెట్టడం ఆగిపోయింది. కొన్నాళ్లకు కేశవయ్యగారు మంచాన పడ్డాడని తెలిసి వెళ్లి చూసొచ్చాను. ఆయన పోయినా ఇప్పటికీ ఆ కుటుంబంతో టచ్‌లోనే ఉన్నాం. మా చిన్నప్పుడు కూనూరు నుంచి లక్ష్మయ్యగారు, వాళ్లన్నయ్య మత్స్యయ్యగారు మా ఇంటికి వచ్చి పోతుండేవారు. "గీ మత్స్యయ్య ఏం పేరు? గీయిన మనిషే గద.. చేప పేరు పెట్టుకున్నడేంది?!" అని అమ్మను అడిగాను. "నీకు కోతి మాటలు బాగ ఎక్కువయినయ్! శ్రీ మహావిష్ణువు దశావతారాలల్ల మొదటిది ఏంది?!" అన్నది అమ్మ. నాకు ఠక్కున గుర్తొచ్చింది. "తిరుపతి, యాదగిరి, సింహాచలం.. అని దేవుని గుళ్లుండే ఊరి పేర్లు పెట్టుకున్నట్టే.. మత్స్యగిరి, వరాహగిరి, కూర్మనాథం అని కూడా పెట్టుకుంటరు" అన్నది అమ్మ. అప్పుడర్థమైంది. ఇంతకూ ఈ మత్స్యయ్యగారి గురించి చెప్పొచ్చేదేంటంటే.. ఈయన ఎప్పుడూ మా అక్కాచెల్లెళ్లిద్దరి మధ్యలో ఏదోఒక గొడవో, పోటీనో పెట్టి తమాషా చూద్దామనుకునేవాడు. మేమేం తక్కువా?! ఆదర్శ అక్కాచెల్లెళ్లం మరి! మాకు పెద్దగా కొట్లాటలే వచ్చేవి కావు. ఆయన మా పుట్టినరోజులు గుర్తు పెట్టుకుని ఒకరోజు ముందుగానే వచ్చేవాడు. పుట్టినరోజంటే పెద్దగా కేక్ కట్‌చేయడం, స్నేహితుల్ని పిలవడం, సెలెబ్రేట్ చేయడం లాంటివి మాకు తెలియదు. ఆరోజు తలంటు పోసుకోవడం, ఉన్నంతలో కొత్త బట్టలు వేసుకోవడం చేసేవాళ్లం. అమ్మ ఏదైనా స్వీట్ చేసేది. ఈ మత్స్యయ్యగారు రాగానే.. "పోయినేడు మీ చెల్లె పుట్టినరోజుకు లడ్డూలు చేయించింది అమ్మ. మరి నీ పుట్టిన్రోజుకు ఏం చెయ్యాలె చెప్పు?! మీ అమ్మను అడుగు" అంటూ అక్కను రెచ్చగొట్టేవాడు. ఇక అక్క లడ్డూలు చేయించమని అమ్మ వెంటపడేది. ఆ తరువాత వచ్చే నా పుట్టినరోజు కూడా అంతే! "మీ అక్క పుట్టినరోజుకు లడ్డూలు చేసిన్రు. నీకు గూడ గవ్వే అయితె ఏం బావుంటది?! మంచిగ మైసూర్ పాక్ చేయించుకో.. అమ్మ తోటి చెప్పుపో!" అనేవాడు. "ఏం జెయ్యాల్నో అమ్మకు తెల్సు" అనేదాన్ని నేను. ఈయన కథ ఇలా ఉంటే.. అప్పుడప్పుడూ మా ఇంటికి కూనూరు నుంచి అండమ్మగారూ, లక్ష్మయ్యగారూ వచ్చేవారు. వాళ్ల ముచ్చట్ల గురించి వచ్చేవారం చెప్పుకొందాం!



# బీసీలకు కుల గణనతోనే న్యాయం



భారతదేశ సామాజిక ముఖచిత్రం కులం పునాదిగా ఏర్పడింది. ఈ నేపథ్యంలో అన్ని కులాలకు, తరగతులకు సమాజంలోని వివిధ వర్గాల మధ్య తీవ్ర అసమానతలను తగ్గించి, బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక జీవన ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వాలను భారత రాజ్యాంగం నిర్దేశిస్తున్నది. ఇందులో భాగంగానే ప్రాతినిధ్యం లేని, లేదా తక్కువగా ఉన్న వివిధ కులాలకు, తరగతులకు అవకాశాలు కల్పించేందుకు అనేక మార్గాలను, చర్యలను ప్రభుత్వాలు తీసుకుంటూ వస్తున్నాయి. అనేక రకాలైన అభివృద్ధి, సంక్షేమ కార్యాచరణతో పాటు రిజర్వేషన్లను కూడా రాజ్యాంగం రచించిన పెద్దలు ఒక ఆసరాగా అణగారిన వర్గాల కోసం అందించారు. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో విద్య, ఉద్యోగాల్లో కొన్ని కులాలు తీవ్ర వెనుకబాటుకు గురవుతుండగా వారిని గుర్తించి, మిగతా వారితో సమానంగా అవకాశాలు కల్పించే ప్రయత్నమే రిజర్వేషన్ల ఏర్పాటు. దీనికి నేపథ్యం స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే ఉన్నది. అప్పట్లోనే బ్రిటిష్ వారి కాలంలో 1881–1931 మధ్య జరిగిన 5 జనాభా లెక్కల్లో ఈ వెనుకబాటును గుర్తించి రిజర్వేషన్లు కల్పించింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఈ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ స్థితిగతులను అధ్యయనం చేసిన రాజ్యాంగ ముసాయిదా కమిటీ అదే పద్ధతిని కాలానుగుణమైన మార్పులతో కొనసాగించాలని భావించింది. రాజ్యాంగంలోని అధికరణం 38 ప్రకారం ప్రభుత్వాలు సామాజిక క్రమాన్ని కాపాడటం ద్వారా ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలి. సామాజిక న్యాయం, ఆర్థిక, రాజకీయ న్యాయాలు సాధించాలి. అది ప్రభుత్వాల బాధ్యత. రాజ్యాంగంలో అత్యంత వెనుకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు చేర్చబడినాయి. అయితే అప్పటికి ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదు. చంపకం దొరై రాజన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తమిళనాడులో బీసీ రిజర్వేషన్లు చెల్లవని తీర్పు ఇచ్చింది. దీనికి వ్యతిరేకంగా తమిళనాడు అంతటా నిరసనలు పెల్లుబుకాయి. పెరియార్ రామస్వామి నాయకర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తమిళ ప్రజలు ఉద్యమించారు. దీంతో దిగొచ్చిన కేంద్రం 1951లో తొలి రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 15 (4), 16 (4)లను రాజ్యాంగంలో చేర్చింది. ఈ క్రమంలో 1961లో రాష్ట్రాలు తమ సొంత సర్వేలు నిర్వహించి, రాష్ట్ర-నిర్దిష్ట ఓబీసీ జాబితాలను రూపొందించాలని భారత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దానికనుగుణంగా ఉమ్మడి ఏపీలో ప్రయత్నాలు జరిగినా పాలకుల చిత్తశుద్ధి లేక విఫలమయ్యాయి. చివరగా అనంత రామన్ కమిషన్ 1970లో సమర్పించిన నివేదిక వల్ల తొలిసారి బీసీలకు రిజర్వేషన్లు దక్కాయి. ఇక కేంద్ర సంస్థల్లో రిజర్వేషన్ల విషయానికి వస్తే మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం సామాజికంగా లేదా విద్యాపరంగా వెనుకబడిన తరగతులను గుర్తించడానికి, కేంద్ర సంస్థల్లో రిజర్వేషన్ల కోసం 1979 జనవరి 1 నాడు మండల్ కమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఈ కమిషన్ 1980 డిసెంబర్ 31న ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. దురదృష్టవశాత్తు ఈ నివేదిక పదేండ్ల పాటు కాంగ్రెస్ పాలనలో కోల్డ్ స్టోరేజీలో పెట్టబడింది. మళ్లీ 1990లో నేషనల్ ఫ్రంట్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఉండగా ఈ నివేదిక వెలుగుచూసింది. సుప్రీంకోర్టు క్లియరెన్స్ ఇవ్వడంతో 1990 ఆగస్టు 7న అప్పటి ప్రధాని వీపీ సింగ్ పార్లమెంట్‌లో మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని ప్రకటించారు. బీసీలకు కేంద్రం నియంత్రణలోని విద్యా సంస్థల్లో, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ప్రకటించి అమలుచేశారు. 1993, సెప్టెంబర్ 8 నుంచి కేంద్ర విద్యాసంస్థలు, ఉపాధి రంగాల్లో ఓబీసీ రిజర్వేషన్లు అమలవుతున్నాయి.

**కుల, జనగణన అవసరం:** భారతదేశంలో ఇప్పుడు లభిస్తున్న రిజర్వేషన్లకు స్వాతంత్ర్యానికి పూర్వం 1931లో బ్రిటిష్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన మాత్రమే ఆధారం. ఆ తర్వాత ఇప్పటివరకూ కేంద్రం మళ్లీ ఆ పనికి పూనుకోలేదు. 2018లో అప్పటి కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తాము 2019లో మళ్లీ అధికారంలోకి వస్తే దేశవ్యాప్త కులగణన చేస్తామని హామీ ఇచ్చారు. తర్వాత వారు అధికారంలోకి వచ్చినా మళ్లీ ఆ మాటే ఎత్తలేదు. బ్రిటిష్ పాలనలో 1881 నుంచి 1931 మధ్య జరిగిన 5 జనాభా లెక్కల్లో అన్ని కులాలను లెక్కించారు. 1951లో నిర్వహించిన మొదటి జనాభా గణనలో, కులాన్ని లెక్కించరాదని జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలోని భారత ప్రభుత్వం ఆదేశించింది. అయితే, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు రాజ్యాంగంలో చేర్చారు కాబట్టి ఎస్సీ, ఎస్టీలను లెక్కించేందుకు మినహాయింపు ఇచ్చారు. 1951 నుంచి ప్రతి జనగణనలో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు), షెడ్యూల్డ్ తెగల (ఎస్టీలు) వారిని లెక్కించారు. అయితే అప్పటికే ఎస్సీ, ఎస్టీల అంత ఎక్కువ వెనుకబాటు కాకపోయినా మిగతా కులాల కన్నా వెనుకబాటుకు గురవుతున్న ఓబీసీల సమస్యలు తెరమీదికి వచ్చాయి. అయితే ఓబీసీ రిజర్వేషన్ల కోసం కులాలవారీగా, ప్రాంతాలవారీగా ఓబీసీల జనాభా లెక్కలు తప్పనిసరి. కాబట్టి భారత ప్రభుత్వం ఆ తర్వాత తొలిసారిగా వచ్చిన 2001 జనాభా లెక్కల ప్రకారం ఓబీసీలను లెక్కించి ఉండాలి. కానీ, అలా చేయలేదు. దీనివల్ల మొత్తంగా అన్ని రిజర్వేషన్లు కలిపి 50 శాతానికి మించినప్పుడు ఎవరో ఒకరు కోర్టుకు వెళ్తారు. విచారించిన కోర్టు ఓబీసీల కులగణన జరగలేదు కాబట్టి మొత్తంగా 50 శాతానికి దాటకుండా అందులోనే బీసీ రిజర్వేషన్లు సర్దుబాటు చేయాలని చెప్తూ వచ్చాయి. కాబట్టి ఓబీసీలకు తమ రిజర్వేషన్లు తమకు దక్కాలంటే కులగణన అనివార్యమవుతుంది. 2012లో ఉమ్మడి ఏపీ స్థానిక ఎన్నికల్లో నోటిఫికేషన్ రాగా అదే సమస్య మళ్లీ తెరపైకి వచ్చింది. విషయం కోర్టుకు చేరడంతో హైకోర్టు నిమ్మక జయరాజు వర్సెస్ స్టేట్ ఆఫ్ ఏపీ కేసులో రిజర్వేషన్లు 50 శాతం దాటుతున్నాయనే కారణం చేత బీసీ రిజర్వేషన్లను కొట్టివేసింది. ఇదే సందర్భంలో ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన మరో రెండు తీర్పులు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల మనుగడనే ప్రశ్నార్థకం చేశాయి. 2021లో మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించిన వికాస్ కిషన్‌రావు గవలి వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో అయినా, 2022లో మధ్యప్రదేశ్ ఎన్నికలకు సంబంధించి సురేష్ మహాజన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్ కేసులో అయినా సుప్రీంకోర్టు స్పష్టంగా ట్రిపుల్ టెస్ట్ ప్రకారం మాత్రమే బీసీ రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వాలని తీర్పునిచ్చింది. అంటే%ా% 1.డెడికేటెడ్ బీసీ కమిషన్ రిజర్వేషన్ ప్రక్రియ పర్యవేక్షించేందుకు నియమించాలి. 2.బీసీల జనాభా నమోదు చేయాలి. వారి వెనుకబాటును నిరూపించగలగాలి. 3.మొత్తంగా రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదు. ఈ నేపథ్యంలో 2023 తెలంగాణ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ చేసింది. ఇందులో భాగంగా బీసీలకు ఉపవర్గీకరణతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి తర్వాత అధికారంలోకి రావడం జరిగింది. ఆ మేరకు కాంగ్రెస్ చర్యలు తీసుకోవలసి ఉన్నది. బీసీ రిజర్వేషన్ల కోసం ఇదివరకే కోర్టులు సూచించిన మేరకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వల్ల చాలా జాప్యం జరిగింది. దాదాపు 12 నెలల కాలం వృథా కావడం జరిగింది. ఎట్టకేలకు ఏర్పర్చిన డెడికేటెడ్ కమిషన్ నిర్వహిస్తున్న సర్వేలో అనేక అంశాలు సరిచేసుకోవలసి ఉన్నది. ఇంకా ఎన్యుమరేటర్లు చాలా ఇండ్లకు రానట్టు తెలుస్తున్నది. అలాగే సమయాభావం ఉన్నందున ఎన్యుమరేషన్ నెమ్మదిగా జరగడం సరికాదు. కొన్నిచోట్ల కులగణన పత్రాలు రోడ్ల పక్కన కనిపిస్తుండటం ఆందోళనకరం. ప్రస్తుత బీసీల స్థితిగతుల నేపథ్యంలో వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ ముందడుగుకు ఈ కింది చర్యలు తీసుకోవలసి ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం కుల, జనగణనను పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించాలి. కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చినట్టుగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకనే ఎన్నికలు నిర్వహించాలి. బీసీల వెనుకబాటుకు, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇచ్చేందుకు రిజర్వేషన్ల మొత్తం పరిమితిని 50 శాతం దాటి పెంచేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణ చేయాలి. బీసీ విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్ ఎప్పటికప్పుడు విడుదల చేయాలి. సంక్షేమ హాస్టళ్లలో విద్య, వసతి, భోజనం మెరుగుపర్చాలి. శాసనసభలో మహాత్మా జ్యోతీబా పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి.

**వివిధ సభల్లో బీసీల ప్రస్తుత ప్రాతినిధ్యం :** స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు దాటుతున్నా నేటికీ బీసీల ప్రాతినిధ్యం ఎందులోనూ వారి జనాభా ప్రకారం లేవు. లోకసభలో ఓబీసీ ఎంపీలు (2024 ఎన్నిక తర్వాత) ప్రస్తుతం 138 (25.4 శాతం) మంది ఉన్నారు. గత ఎన్నికల్లో కానీ, అంతకు ముందు ఎన్నికల్లో కానీ ఎప్పుడూ వీరు ఇంతకన్నా తక్కువే ఉన్నారు. 2009లో 18 శాతం ఉండగా, 2014లో 20 శాతం, 2019లో 22.8 శాతం ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో 21 శాతం మంది మాత్రమే ఓబీసీ వర్గానికి చెందినవారు. దేశంలోని ఏ ఎన్నిక తీసుకున్నా బీసీల ప్రాతినిధ్యం 20 నుంచి 25 శాతం లోపే. సమాజంలో 52 శాతం ఉన్న బీసీలు ఉమ్మడి ఏపీలో 294 మంది ఎమ్మెల్యేల్లో వీరి సంఖ్య ఏ రోజూ 40 మందిని దాటలేదు. 90 మంది ఉన్న కౌన్సిల్ సభ్యుల్లో 20 మందిని చేరలేదు. ఇక తెలంగాణలో 119 మంది ఎమ్మెల్యేలలో కేవలం 22 మంది (18.5 శాతం) మాత్రమే బీసీలు. ఈ పరిస్థితే ఇలా ఉంటే స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్యం నామమాత్రంగానే ఉన్నది. అలాగే ఇటు నిధుల పరంగానూ బీసీలు ప్రస్తుతం కేంద్రంలో తమకు రావాల్సిన వాటిలో కనీసం సగం వనరులు, అవకాశాలు కూడా పొందలేక పోతున్నారు. ఈ పరిస్థితుల్లో బీసీల సంక్షేమం కోసం కేంద్రంలో ఒక్క మంత్రిత్వ శాఖ లేకపోవడం విచారకరం. బీసీలకు శాఖ ఉంటే బడ్జెటరీ కేటాయింపుల్లో ప్రాధాన్యం దక్కేది. 48 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌లో ఓబీసీల సంక్షేమానికి 2 వేల కోట్లు మాత్రమే కేటాయిస్తే ఓబీసీ సంక్షేమం, అభివృద్ధి ఎలా జరుగుతుంది? సమగ్రమైన కులాల వారీ డేటా లేకుం డా విద్య, ఉద్యోగాల్లో, రాజకీయ రంగా ల్లో వెనుకబాటును గుర్తించలేం. ఈ పరిస్థితి వల్ల రిజర్వేషన్లకు ప్రతిబంధకాలు ఏర్పడుతాయి. అలాగే బలహీన వర్గాల కోసం రాజ్యాంగబద్ధంగా నిర్దేశించబడిన సామాజిక న్యాయ విధానాలు సమర్థవంతంగా అమలు కావు. బీసీలకు సంబంధించినంత వరకు రాజ్యాంగం కులాలకు బదులుగా తరగతి అనే పదాన్ని ఉపయోగించినప్పటికీ, సుప్రీంకోర్టు ఇప్పటివరకు ఇచ్చిన వివిధ తీర్పులు వెనుకబడిన తరగతులను నిర్వచించడానికి కులాన్ని ప్రధాన ఆధారంగా పరిగణించాయి. తెలంగాణ జాగృతి విద్య, ఆర్థిక, రాజకీయంగా వెనుకబడిన వర్గాల, కులాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న సామాజిక సంస్థ. అసెంబ్లీలో బడుగుల సూర్యుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో అనేక కార్యక్రమాలు, ఉద్యమ రూపాలు తీసుకొని విగ్రహాన్ని సాధించిన సంస్థ. తర్వాత మహిళా బిల్లు కోసం సైతం ఢిల్లీ వేదికగా అఖిల పక్షాల మద్దతు కూడగట్టడమే కాకుండా జంతర్ మంతర్‌వద్ద భారీ ధర్నా నిర్వహించింది. రాజకీయ రంగంలో నేటికీ నామమాత్ర ప్రాతినిధ్యానికే పరిమితమవుతున్న బీసీల కోసం హైదరాబాద్ సహా 5 చోట్ల రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి మద్దతు కూడగట్టింది. ఈ సందర్భంగా వివిధ కులసంఘాలు, బీసీ మేధావులు లేవనెత్తిన అనుమానాలు హేతుబద్ధమైనవి. వీటన్నింటినీ నివృ త్తి చేసి, సమర్థవంతంగా కులగణన చేయవలసిన అవసరం ఉన్నది. బీసీలకు స్థానిక సంస్థల్లో న్యాయమైన వాటా దక్కేదాకా సమష్టిగా రాజకీయ పార్టీల సంస్థల కృషి అవసరం. ఇప్పటికే 2011లో జతీయ జనాభా లెక్కల్లో భాగంగా సేకరించిన కులాల వారీ వివరాలు చెల్లుబాటు కానందున ఎక్కువ జాగ్రత్త అవసరమని మేము భావిస్తున్నాం. ఇటీవల బీహార్‌లో చేసిన కులగణన కూడా సాంకేతిక సమస్యలతో తాత్కాలికంగా అమలు కాలేదు. కాబట్టి ము న్ముందు చట్టసభల్లో, న్యాయస్థానాల్లో నిలబడేలా సాధికారిక సమగ్ర కులగణన జరపాలి.

**రాజకీయ రిజర్వేషన్లు :** ఇక స్థానిక సంస్థల్లో ఓబీసీ రిజర్వేషన్ల విషయానికి వస్తే 1993 వరకు జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ఎక్కడా బీసీ రిజర్వేషన్లు లేవు. 73వ, 74వ సవరణల (1993) తర్వాత, రాజ్యాంగం పంచాయతీలు, మున్సిపాలిటీలలో ఓబీసీలకు కూడా తొలిసారిగా రిజర్వేషన్లు కల్పించింది. ఇందుకు రాజ్యాంగంలో ఆర్టికల్ 243 (6) మరియు ఆర్టికల్ 243డీ (6) చేర్చబడ్డాయి. ఈ ఆర్టికల్స్ ప్రకారం షెడ్యూల్డ్ కులాలకు జనాభా దామాషా ప్రకారం, మహిళకు 33.33 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. ఇవి తప్పనిసరిగా ఇవ్వవలసినవి అని సూచించారు. కానీ, ఓబీసీలకు వచ్చేటప్పటికి రిజర్వేషన్లు ఎంత శాతమో చెప్పలేదు. వెనుకబడిన తరగతుల వారు ఆయా రాష్ట్రాలు ఇచ్చిన రిజర్వేషన్లు పొందాలని రాజ్యాంగంలో పొందుపరిచారు. దీనికనుగుణంగా ఉమ్మడి ఏపీలో పంచాయతీ రాజ్ చట్టం (1994) తీసుకువచ్చారు. కొన్ని లోపాలు ఉన్నప్పటికీ ఈ చట్టంతో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 1994 నుంచి లభించడం ప్రారంభమైంది.

# వీసాకు భరోసా




గత కొన్ని రోజులుగా అమెరికా రాజకీయ చర్చ హెచ్1-బీ వీసాల చుట్టే తిరుగుతుండటం మనం చూస్తున్నాం. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' (క్లుప్తంగా 'మాగా' లేదా అమెరికాకు పూర్వవైభవం సాధిద్దాం) అనే నినాదంతో ట్రంప్ ఎన్నికల బరిలో దిగి ఘన విజయం సాధించారు. జనవరి 20వ తేదీన ఆయన అమెరికా అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్నారు. ఆ రోజు దగ్గర పడుతున్న కొద్దీ హెచ్1-బీ ఆశావహుల్లో ఆందోళన పెరుగుతున్నది. అమెరికన్లకు వీసాల వల్ల 'అన్యాయం' జరుగుతున్నదనీ, అవి 'చాలా చెడ్డవని' గతంలో ఆయన చేసిన ప్రకటనలే అందుకు కారణం. అయితే, ట్రంప్ విజయంలో కీలక పాత్ర పోషించిన పారిశ్రామిక దిగ్గజం ఎలాన్ మస్క్ చేస్తున్న ప్రకటనలు కొంత గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. నిజానికి ట్రంప్ కంటే ముందే వీసాలకు అనుకూలంగా ఎలాన్ మస్క్ మాట్లాడటం గమనార్హం. ఆయన తీరులోనే ట్రంప్ కూడా ఇప్పుడు అమెరికాకు నిపుణులైన ఉద్యోగుల అవసరం ఉన్నదని, వీసాలు ఉండాల్సిందేనని అంటున్నారు. పైగా తాను ఎప్పుడూ వీసాలకు వ్యతిరేకంగా మాట్లాడలేదని సమర్థించుకున్నారు. ఈ యూటర్న్ ట్రంప్ సంప్రదాయిక మద్దతుదారులకు సహజంగానే ఆగ్రహం తెప్పిస్తున్నది. వీసాలను సమర్థిస్తే 'అమెరికాకే ప్రథమ ప్రాధాన్యం' అనే నినాదాన్ని అటకెక్కించినట్టు అవుతుందనే వాదన వినిపిస్తున్నది. ఆచరణాత్మకంగా చూస్తే హెచ్1-బీ వీసాలు లేకపోతే ఐటీ కంపెనీల మనుగడ కష్టమవుతుంది. స్థానిక అమెరికన్లలో నైపుణ్యాలు కొరవడటమే ఇందుకు కారణం. భారత్ వంటి విదేశాల నుంచి నిపుణులను ఆకర్షించే ఉద్దేశంతోనే 1990లో సీనియర్ బుష్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు హెచ్1-బీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. పరిశోధన, ఇంజినీరింగ్, సాఫ్ట్‌వేర్ రంగాల్లో ఖాళీల భర్తీకి ఈ వీసాలను ఉద్దేశించడం తెలిసిందే. వీసాల్లో 70 శాతం భారతీయులు, 12-13 శాతం చైనీయులు దక్కించుకుంటారు. మిగిలినవి మెక్సికో, ఫిలిప్పీన్స్, తైవాన్, కొరియా వంటి దేశాల నుంచి భర్తీ అవుతాయి. భారత్ సహా అనేక వర్ధమాన దేశాలకు చెందిన విద్యార్థులు వీసా లభిస్తే భవితకు భరోసా అని నమ్ముతారు. అమెరికా పౌరసత్వానికి తొలిమెట్టులా ఉపయోగపడుతుందనీ భావిస్తారు. ఏటా 65 వేల వీసాలను అమెరికా జారీ చేస్తుంది. అదనంగా మరో 20 వేల వీసాలు అధిక విద్యార్హతలు, నైపుణ్యాలున్న వారికి కేటాయిస్తారు. అయితే వీసాల సంఖ్య కన్నా అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండటంతో లాటరీ పద్ధతి ప్రవేశపెట్టారు. దీనివల్ల రెండు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఒకటి, నైపు ణ్యం కన్నా అదృష్టమే నిర్ణాయకం కావడం. దీనివల్ల అద్వితీయ నైపుణ్యం ఉన్నప్పటికీ అవకాశం లభించకపోవచ్చు. రెండు, హెచ్1-బీ వీసాలతో వెళ్లేవారికి స్థానికుల కన్నా తక్కువ వేతనాలు లభిస్తాయి. 'చీప్ లేబర్' అనే ముద్ర పడింది అందుకే. కానీ, భారత్ వంటి వర్ధమాన దేశాలవారికి డాలరు అధిక విలువ కారణంగా అవే పెద్ద వేతనాలుగా కనిపిస్తాయి. వీసాలు అమెరికన్ యువతకు ఉద్యోగాలు దక్కకుండా చేస్తున్నాయని, విదేశీయులకే పెద్దపీట వేస్తున్నారనే విమర్శలు మాత్రం మొదటినుంచీ ఉన్నా యి. ముఖ్యంగా భారత్ నుంచి వచ్చే యువతీ యువకులు ఉద్యోగాలు ఎగరేసుకుపోతున్నార నే అక్కసు కూడా స్థానికుల్లో అంతకంతకూ పెరుగుతున్నది. హెచ్1-బీ వలసలకు అడ్డుకట్ట వేయాలని వాదించే రిపబ్లికన్ పార్టీ నేతల్లో భార త సంతతి అమెరికన్లు కూడా పెద్ద సంఖ్యలో ఉండటం విడ్డూరం. మరోవైపు ఈ ఉద్యోగాల్లో నియమించడానికి అమెరికాలో తగినంత మంది నిపుణులున్నారనీ, మరింతగా వలసలను అనుమతించాల్సిన అవసరం లేదని 60 శాతం అమెరికన్లు భావిస్తున్నట్టు ఓ సర్వేలో వెల్లడైంది. ఈ తరహా అభిప్రాయాలు విదేశీయుల పట్ల వ్యతిరేకతకు దారితీయడం జరుగుతున్నది. ఈ వ్యతిరేకతను సొమ్ము చేసుకొని ట్రంప్ విజయం సాధించారనేది తెలిసిందే. గెలిచిన తర్వాత జనాకర్షక విధానాలకు, ఆచరణీయతకు మధ్య సమతూకం పాటించే పనిలో ఆయన పడ్డారని అర్థమవుతూనే ఉన్నది. ప్రస్తుత పరిణామాలు గమనిస్తుంటే వీసాలు రద్దు కావడం దాదాపు అసాధ్యమనే అర్థమవుతుంది. ఒకవేళ సంస్కరణలంటూ జరిగితే వేతనాలు పెరిగి వీసా అభ్యర్థులకు మేలే జరుగుతుందని ఆశించవచ్చు.

# డిటాచ్ అయ్యారా.. డిజిటల్ అటాచ్ వద్దు!



బస్‌స్టాప్‌లో ఓ చిరునవ్వు.. ప్రేమ మొగ్గ తొడుగుతుంది. కాలేజీ కెఫేలో మరో నవ్వు.. లవ్వు రివ్వుమంటుంది. అలా చిగురించిన కాదల్.. స్వచ్ఛమైనది అయితే, కాలపరీక్షను తట్టుకొని నిలబడేది. విఫలమైతే.. ఆ ప్రేమ చిత్తు కాగితాలపై కవితలై గాలికి కొట్టుకుపోయేది. ఇదంతా నిన్నటి తరం ముచ్చట. ఇప్పుడు.. వాట్సాప్ నంబర్ ఉంటే చాలు! పొద్దున జస్ట్ 'హాయ్'తో మొదలయ్యే ముచ్చట్లు.. సాయంత్రానికి 'ఓకే బేబీ' వరకు వెళ్లిపోతున్నాయి. మర్నాటికి 'లవ్యూ' దాటేస్తున్నాయి. సామాజిక మాధ్యమాల్లో చిగురిస్తున్న ప్రేమలు.. ఫలవంతమైతే మంచిదే! విఫలమైతేనే.. డిజిటల్ దునియాలో వెంటాడే జ్ఞాపకాలు జీవితాంతం వేధిస్తాయి! 'ఫాలో.. ఫాలో.. యూ' అంటూ 'ఎక్స్'ని పదేపదే 'ఎక్స్' వేదికగానో.. ఇన్‌స్టా రీల్స్‌తోనో.. యాక్సెస్ చేస్తూ నాన్సెన్స్ క్రియేట్ చేసుకుంటారు. బ్రేకప్ తర్వాత మీ అడుగులు, ఆలోచనలు అటు పోకుండా ఉండాలంటే ఏం చేయాలి? కొన్ని బౌండరీలు గీసుకుని మాజీల యాక్సెస్‌ని బ్లాక్ చేయాల్సిందే!! రేష్మి సోషల్ మీడియాలో తెగ యాక్టివ్. సెల్ఫీ పోస్టు చేసిన అరగంటకే మరో సెల్ఫీ ఎఫ్‌బీ వాల్‌లో వాలిపోవాల్సిందే! అలా ఓ సెల్ఫీకి వచ్చిన కామెంట్‌తోనే దగ్గరయ్యాడు వరుణ్. అది మొదలు వాట్సాప్ తోడుగా.. ఎఫ్‌బీ సాక్షిగా.. ఇన్‌స్టాలో టన్నుల కొద్దీ ప్రేమ ఊసులు పంచుకున్నారు. వాస్తవ ప్రపంచంలో కన్నా.. సోషల్ దునియాలోనే ఎక్కువ కాలం గడిపారు. అయితే, వారి ప్రేమలోకి బగ్స్ ప్రవేశించడానికి ఎక్కువ సమయం పట్టలేదు. కారణాలు ఏవైనా ఇద్దరూ బ్రేకప్ చెప్పుకొన్నారు. 'నీ దారి నీది.. నా దారి నాద'ంటూ లవ్ ఎకౌంట్ నుంచి సైన్ అవుట్ అయ్యారు. సామాజిక మాధ్యమం వేదికగా ఒక్కటైన ఈ జంట బ్రేకప్ తర్వాత కూడా అదే సోషల్ మీడియా వలలో గతించిన జ్ఞాపకాలను పదే పదే పోగేసుకోవడం మొదలుపెట్టారు. నిద్ర లేవగానే వరుణ్ ఇన్‌స్టా అకౌంట్ ఓపెన్ చేస్తున్నాడు. రేష్మి ఎవరికి గుడ్‌మార్నింగ్ పెట్టిందో, ఏ పోస్టు చేసిందో చెక్ చేయడమే పనిగా పెట్టుకున్నాడు. రేష్మి పరిస్థితి కూడా దాదాపు అంతే. గతంలో ట్విట్టర్‌లో చెప్పుకొన్న చిట్టిపొట్టి సంగతులను స్క్రోల్ చేస్తూ చూసుకుంటున్నారు. ఇద్దరూ ఇక కలవడం అసాధ్యం అని తెలుసు. అయినా ఒకరినొకరు ఫాలో అవుతూనే ఉన్నారు. వీళ్లిద్దరే కాదు.. ఈ తరంలో చాలామంది పరిస్థితీ ఇలాగే ఉంది. అప్పటివరకూ ఫోన్, ల్యాపీ, ట్యాబ్‌లో పంచుకున్న ఎమోజీలన్నీ ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేస్తుంటే తట్టుకోలేకపోతున్నారు. కానీ, మీ ప్రయాణం ముందుకు సాగాలంటే.. జ్ఞాపకాల రీల్స్‌ను దాటుకొని రియల్ లైఫ్‌లోకి రావాల్సిందే! అందుకోసం గతించిన సోషల్‌లైఫ్ గదుల తలుపులు మూయాల్సిందే. అందుకు ఈ నియమాల్ని అనుసరించండి.

## ప్రొఫైల్ బ్లాక్ చేసేద్దాం..

దూరం శాశ్వతం అని ఫిక్స్ అయితే ఆలస్యం చేయొద్దు. వెంటనే మీ సోషల్ మీడియా నెట్‌వర్క్ నుంచి వారిని తొలగించండి. ప్రొఫైల్‌ని బ్లాక్ చేయడమే అందుకు మార్గం. అంతేకాదు.. మీ అత్యంత సన్నిహితులైన మిత్రులకు విషయం చెప్పి వారి నెట్‌వర్క్ నుంచి కూడా మాజీలను బ్లాక్ చేయమనాలి. దీంతో వారి అప్‌డేట్స్ మీ వరకు రాకుండా ఉంటాయి. సామాజిక మాధ్యమాల్లో మీరు పంచుకున్న జ్ఞాపకాలను విధిగా తుడిచేయాలి. వీలైతే పాత అకౌంట్‌ను డిలీట్ చేసి.. కొత్తది క్రియేట్ చేసుకోవడం ఉత్తమం. ఊహించని ట్విస్ట్‌లతో విధి ఎప్పుడైనా మళ్లీ ఇద్దరినీ కలిపితే ఏం చేయాలో అప్పుడు ఆలోచించుకోవచ్చు. అప్పటివరకు 'మీకు మీరే.. మాకు మేమే' మంత్రం పఠించాల్సిందే!!

## రీప్లేస్ చేయాల్సిందే

ఫోన్ చేతిలోకి తీసుకోగానే మునివేళ్లు సోషల్ మీడియా ఐకాన్లపైకి పోకుండా చూసుకోవడం కష్టమే. అయినా, కొత్త ఐకాన్లపై దృష్టిమళ్లేలా చేసుకోవాలి. మ్యూజిక్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకొని ఇష్టమైన సంగీతాన్ని ఎంజాయ్ చేయండి. మీకు నచ్చిన వెబ్‌సిరీస్‌ను పనిగట్టుకొని చూడండి. మీ నైపుణ్యాలను సానబెట్టుకునేందుకు తగిన వెబ్ సర్వీసుల, ఈ-పుస్తకాల్ని చదవండి. మిమ్మల్ని మీరే ప్రేరేపించుకునేలా ఫోన్‌లో వాల్ పేపర్లను సెట్ చేయండి. దీంతో మీరు ఫోన్ అన్‌లాక్ చేసిన ప్రతిసారీ చక్కటి సందేశం వాల్‌పేపర్ మీద కదలాడి మిమ్మల్ని ప్రేరేపిస్తుంది.

## ఫైన్ వేసుకోండి

అన్నీ మూటకట్టేసి మాజీల జోలికి వెళ్లకూడదు అనుకోవడం.. ఆత్రుత చంపుకోలేక ఏదో ఒక బలహీన క్షణంలో వారి అకౌంట్స్ చెక్ చేయడం చేస్తుంటారు చాలామంది. ఇలా జరగకుండా ఉండాలంటే.. వారి అకౌంట్ చెక్ చేయాలని భావించినప్పుడు, చెక్ చేసినప్పుడు మీకు మీరే ఫైన్ వేసుకోండి. మీ మనసు లయ తప్పిన ప్రతిసారీ ఫైన్ బాక్స్‌లో నిర్దేశించుకున్న మొత్తం వేయండి. దాంట్లో డిపాజిట్ అవుతున్న మొత్తాన్ని చూసినప్పుడు మీ బలహీనత తెలిసొస్తుంది. దాన్ని అధిగమించాలనే ఆలోచనలూ కలుగుతాయి. అందుకు ప్రయత్నాలూ మొదలుపెడతారు.

## 'ట్రీట్' ఇచ్చుకోండి

మొదట్లో రోజుకి ఓ పదిసార్లు వారి గురించి తెలుసుకునే ప్రయత్నం చేసిన మీరే ఏదో ఒకరోజు ఐదుసార్లే ఫాలో అవుతారు. మీకే షాకింగ్‌గా అనిపిస్తుంది. ఆ రోజు మీకు మీరే 'ట్రీట్' ఇచ్చుకోండి. నచ్చిన సినిమా చూడొచ్చు. లేదంటే.. ఫేవరేట్ రెస్టారెంట్‌కి వెళ్లి ఇష్టమైనవి తిని సెలబ్రేట్ చేసుకోండి.

## మీకు మీరే ధైర్యం

ఏదైనా విషయాన్ని మనతో మనమే బిగ్గరగా మాట్లాడుతూ చెప్పుకొంటే ఎక్కువ క్లారిటీ వస్తుందంటారు. మదిలోకి మాజీల ధ్యాస వచ్చిన వెంటనే 'ప్రొఫైల్ క్లిక్ చేయడం.. ఫొటోలు చూడటం.. అప్‌డేట్స్ తెలుసుకోవడం వల్ల ఎవరికి ప్రయోజనం? గతాన్ని తవ్వుకుంటూ.. చేదు జ్ఞాపకాల్ని మోసుకుంటూ.. వాస్తవ ప్రపంచానికి దూరంగా ఎందుకు ఉండాలి? నువ్వు అలా ఉండొద్దు. థింక్ ప్రాక్టికల్లీ. డూ యువర్ బెస్ట్' అని మీకు మీరే ధైర్యం నూరిపోసుకోండి.

## స్నేహితుల సాయం

అప్రయత్నంగానే మాజీల గురించి క్రేజీగా ఆలోచిస్తున్నట్లయితే మీ దగ్గరి స్నేహితుల సాయం కోరండి. మీరున్న స్థితిని వారితో పంచుకోండి. వారి గురించి తెలుసుకోవాలనే ఆలోచన వచ్చినప్పుడు మీ ఫ్రెండ్స్‌కి ఫోన్ చేయండి. పదేపదే కంట్రోల్ తప్పుతున్నారన్న భావన కలిగితే.. స్నేహితులతో కలిసి సరదాగా విహారానికి వెళ్లండి. కొత్త లక్ష్యాలను నిర్దేశించుకోండి. మిత్ర బృందంతో కలిసి ఏదైనా గొప్ప పనికి శ్రీకారం చుట్టండి. తద్వారా మీ ఆలోచనల్లో మార్పు వస్తుంది.

## నేరుగా కలవండి..

నెట్టిల్లు పరిచయం కాకముందు కూడా ఈ ప్రేమలు.. బ్రేకప్‌లు ఉన్నాయి. ఇప్పుడూ ఉన్నాయి. అయితే, అప్పటికీ ఇప్పటికీ మాధ్యమాలు మారాయి. అప్పట్లో విడిపోయిన జంట మళ్లీ ఎదురుపడటానికే దశాబ్దాల సమయం పట్టేది. కానీ, ఇప్పుడు బ్రేకప్ చెప్పిన మరుక్షణంలో ఇన్‌స్టాలో ఇద్దరి అప్‌డేట్స్ మిలాఖత్ చేసుకుంటున్నాయి. బ్రేకప్ తర్వాత మాజీలు చేసే పోస్టులు చూసి చాలామంది అతిగా ఊహించేసుకుంటారు. వాళ్లు విరహ సందేశాన్ని పోస్టు చేస్తే వీళ్లు తెగ బాధపడిపోతారు. క్యాజువల్ పోస్టు పెడితే.. 'విడిపోయామన్న బాధే లేదు' అనుకుంటూనే తెగ ఆవేదన చెందుతుంటారు. సదరు వ్యక్తి సోషల్ మీడియా అకౌంట్ ఫాలో అవ్వడం వల్లే ఇలాంటి పరిస్థితి వస్తుంది. 'అలా ఫాలో అవుతూ ఉంటే.. ఎప్పటికైనా మళ్లీ కలవకపోతామా?' అన్న భావనలో ఉంటారు మరికొందరు. కలవాలనే ఉంటే.. నేరుగా కలుసుకోవచ్చుగా! మధ్యలో ఈ ఇన్‌స్టంట్ వారధి ఎందుకు? దీనివల్ల బ్రేకప్ బాధ తగ్గదు సరికదా.. కొత్త సమస్యలు పుట్టుకురావొచ్చు. ఒకసారి బ్రేకప్ తర్వాత ఇద్దరి మానసిక స్థితి కూడా గందరగోళంగానే ఉంటుంది. పూర్తిగా కోలుకోవడానికి కొంత సమయం తీసుకోవాలి. అంతగా ఆ వ్యక్తిని కోరుకుంటే నేరుగా కలిసి మాట్లాడుకోవాలి. అంతేకానీ, బీటలువారిన బంధాన్ని సోషల్ మీడియాలో సరి చేసుకుంటానంటే కుదరదు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ డీఏ 2 శాతం పెంపుకు కేబినెట్ ఆమోదం



కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. తాజా నిర్ణయంతో జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. ప్రస్తుతం 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల జీతభత్యాలు నిర్ణయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జూలైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జూలై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. గతేడాది అక్టోబర్‌లో దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సవరించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

# 1 ముకేశ్ 2 అదానీ

**రూ.8.6 లక్షల కోట్ల సంపదతో ఆసియా శ్రీమంతుడు**

**రూ.8.4 లక్షల కోట్లతో ఆ తర్వాతి స్థానంలో గౌతమ్**

**దేశ జీడీపీలో మూడోవంతు 284 మంది కుబేరుల సంపద**

**హురున్ ఇండియా జాబితాలో వెల్లడి..**






దేశీయ శ్రీమంతుడు ముకేశ్ అంబానీ సంపద హారతి కర్పూరంలా కరిగిపోయింది. గడిచిన ఏడాదికాలంలో ఆయన సంపద 13 శాతం తరిగిపోయి రూ.8.6 లక్షల కోట్లకు పరిమితమైనట్లు ప్రస్తుత సంవత్సరానికిగాను హురున్ ఇండియా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అయినప్పటికీ దేశీయ శ్రీమంతుల జాబితాలో తొలిస్థానంలో నిలిచినట్లు పేర్కొంది. కానీ, ప్రపంచవ్యాప్తంగా 100 బిలియన్ డాలర్ల సంపద కలిగిన కుబేరుల జాబితా నుంచి వైదొలిగినప్పటికీ ఆసియా కుబేరుడిగా కొనసాగుతుండటం విశేషం. కానీ, ఇదే సమయంలో అదానీ గ్రూపు చైర్మన్ గౌతమ్ అదానీ లక్ష కోట్ల రూపాయల సంపదను పోగేసుకొని ఈ జాబితాలో రెండో స్థానంలో నిలిచినట్లు నివేదిక వెల్లడించింది. ఈ ఏడాది జనవరి 15తో ముగిసిన ఏడాదికాలంలో గౌతమ్ అదానీ రూ.8.4 లక్షల కోట్ల సంపదను కలిగివున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం భారత్‌లో 284 మంది బిలియనీర్లు ఉండగా, వీరి సంపద ఏడాది ప్రాతిపదికన 10 శాతం ఎగబాకి రూ.98 లక్షల కోట్లకు చేరుకున్నట్లు తెలిపింది. లేదా దేశ జీడీపీలో మూడోవంతు వీరివద్ద ఉన్నది.

**చైనాను అధిగమించిన భారత్...**

భారత్ మరో రికార్డు సృష్టించింది. కుబేరుల సరాసరి సంపదలో తన పొరుగు దేశమైన చైనాను అధిగమించి రికార్డు నెలకొల్పింది. భారత్‌లో ఒక్కొక్కరి సంపద రూ.34,514 కోట్లు కాగా, అదే చైనాలో ఇది రూ.29,027 కోట్లుగా ఉన్నది. మరోవైపు, 175 మంది బిలియనీర్ల సంపద పెరగగా, 109 మంది సంపద హరించుకుపోయింది.

**ప్రపంచ కుబేరుడిగా ఎలాన్ మస్క్...**

టెస్లా అధినేత ఎలాన్ మస్క్ 420 బిలియన్ డాలర్ల వ్యక్తిగత సంపదతో ప్రపంచ కుబేరుల జాబితాలో తొలిస్థానంలో నిలిచారు. గడిచిన ఏడాదికాలంలో ఈ సంస్థ అంచనాలకుమించి రాణించడం వల్లనే సంపద భారీగా పెరగడానికి ప్రధాన కారణం. అలాగే ఈ జాబితాలో 266 బిలియన్ డాలర్లతో అమెజాన్ ఫౌండర్ జెఫ్ బెజోస్ రెండో స్థానంలో నిలువగా.. మెటా కో-ఫౌండర్, సీఈవో మార్క్ జుకర్‌బర్గ్(242 బిలియన్ డాలర్లు), ఒరాకిల్ కో-ఫౌండర్ ల్యారీ ఎల్లిసన్(203 బిలియన్ డాలర్లు), బర్క్‌షైర్ హ్యాథ్‌వేస్ సీవో వారెన్ బఫెట్(167 బిలియన్ డాలర్లు) ఆ తర్వాతి స్థానాల్లో నిలిచారు.

# రాణించిన బ్యాంకింగ్ షేర్లు లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. ఆటో దిగుమతులపై 25 శాతం టారిఫ్‌లు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ప్రకటించడంతో మార్కెట్లు గురువారం ఉదయం నష్టాల్లో మొదలయ్యాయి. బ్యాంకింగ్ రంగంలో కొనుగోళ్లు కనిపించాయి. ఆటో, ఫార్మా, టెలికాం షేర్లు సహా మిగతా అన్నిరంగాల సూచీలు లాభాల్లోనే ట్రేడయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 77,087.39 పాయింట్ల వద్ద నష్టాల్లోనే మొదలైంది. ఇంట్రాడేలో 77,082.51 పాయింట్ల కనిష్ఠానికి చేరుకున్న సెన్సెక్స్.. గరిష్ఠంగా 77,747.46 పాయింట్లకు పెరిగింది. చివరలో 317.93 లాభంతో 77,606.43 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 105.10 పాయింట్లు లాభపడి 23,591.95 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం పెరగ్గా.. స్మాల్ క్యాప్ ఇండెక్స్ దాదాపు ఒకశాతం వృద్ధిని నమోదు చేసింది. ట్రంప్ టారిఫ్‌లపై అనిశ్చితి కారణంగా ఫార్మా స్టాక్స్ ఒత్తిడికి గురయ్యాయి. ఆటో ఒకశాతం తగ్గగా.. ఫార్మా 0.4శాతం పతనమైంది. ఇక మిగతా అన్నిరంగాల సూచీలు పెరిగాయి. మీడియా, చమురు, గ్యాస్, రియాల్టీ ఒక్కొక్కటి ఒక శాతం వరకు పెరిగాయి. నిఫ్టీలో హీరో మోటోకార్ప్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎన్‌టీపీసీ లాభాలను ఆర్జించగా.. టాటా మోటార్స్, సన్ ఫార్మా, ఐషర్ మోటార్స్, మారుతి సుజుకి, భారతి ఎయిర్‌టెల్ నష్టపోయాయి. సోనా బీఎల్‌డబ్ల్యూ, హ్యాపీయెస్ట్ మైండ్స్, మెట్రో బ్రాండ్స్, మహీంద్రా లైఫ్, బజాజ్ ఎలక్ట్రికల్స్, జెన్సోల్ ఇంజినీరింగ్, వక్రంగీ, టీసీఐ ఎక్స్‌ప్రెస్, శివ సిమెంట్, రోలెక్స్ రింగ్స్, ఎక్స్‌ప్లియో సొల్యూషన్, బ్రెయిన్‌బీస్ సొల్యూషన్స్, సుయోగ్ టెలి, గెలాక్సీ సర్ఫ్యాక్టెంట్స్ తదితర 460 స్టాక్‌లు బీఎస్ఈలో 52 వారాల కనిష్ఠ స్థాయికి చేరుకుంది.

# ట్రంప్ దెబ్బకు ఆటో విలవిల.. దిగుమతయ్యే వాహనాలపై 25 శాతం సుంకం

**వచ్చే వారం నుంచి అమల్లోకి కొత్త పన్ను**




అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనిచేశారు. విదేశాల్లో తయారై అమెరికాకు దిగుమతయ్యే కార్లపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు తాజాగా ప్రకటించారు. కానీ, అమెరికాలో తయారైన కార్లపై ఎలాంటి సుంకం ఉండదని స్పష్టంచేయడం విశేషం. ఈ సుంకం పెంపు వచ్చే వారం నుంచి అమలులోకి రానున్నట్లు ప్రకటించారు. ఇది శాశ్వతమైన చర్యగా పేర్కొన్న ఆయన.. దీంతో అమెరికా ఆర్థిక వ్యవస్థకు ప్రతియేటా 100 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరనున్నదని పేర్కొన్నారు. ఈ నిర్ణయం విదేశీ ఆటోమొబైల్ సంస్థలకు షాకిచ్చినట్లు అయింది. దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ట్రంప్ సుంకాల పెంపును తెరపైకి తీసుకొస్తున్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతయ్యే ఏ వస్తువుపైన 25 శాతం సుంకం విధించనున్నట్లు గతంలోనే పేర్కొన్నారు.

**ప్రాణసంకటంగా ఆటోమొబైల్...**

ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో విదేశీ ఆటోమొబైల్ సంస్థల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. యూఎస్‌కు ఎగుమతి చేయాలంటే అధికంగా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఒకవేళ ధరలు పెంచితే వాహన అమ్మకాలు పడిపోయే ప్రమాదం ఉన్నదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం అమెరికా మార్కెట్లో సరాసరి కారు ధర 49 వేల డాలర్లు ఉండగా, త్వరలో భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతయ్యే కారుపై విధిస్తున్న సుంకం 12,500 డాలర్లకు ఎగబాకనున్నది. ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో దేశీయ ఎగుమతులపై నీలినీడలు కమ్ముకోనున్నది. ప్రతియేటా భారత్ నుంచి 7 బిలియన్ డాలర్ల విలువైన కార్లు అమెరికాకు ఎగుమతి అవుతుండగా..తాజా నిర్ణయంతో ఆయా సంస్థలు వెనక్కితగ్గే అవకాశాలున్నాయి. ప్రధానంగా యూఎస్ మార్కెట్లో పాగావేసిన టాటా మోటర్స్ అనుబంధ సంస్థ జేఎల్‌ఆర్‌పై ఈ ప్రభావం అధికంగా పడనున్నది. బ్రిటన్ ప్లాంట్లో తయారైన జేఎల్‌ఆర్ వాహనాలను ప్రతియేటా లక్షల వాహనాలను అమెరికాకు ఎగుమతి చేస్తుండటమే ఇందుకు కారణం. సుంకాల పెంపు ప్రతిపాదనపై వాహన సంస్థలతోపాటు వాహన విడిభాగాల తయారీ సంస్థలు కూడా ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఈ టారిఫ్ బాదుడుతో తమ ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం చూపనున్నాయని వారు వాపోతున్నారు. 2024లో భారత్ నుంచి 2.2 బిలియన్ డాలర్ల విడిభాగాలు అమెరికాకు ఎగుమతి అయ్యాయి.

**కుప్పకూలిన ఆటో షేర్లు...**

ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో దేశీయ ఆటోమొబైల్ రంగ షేర్లు కుప్పకూలాయి. టాటా మోటర్స్ షేరు అత్యధికంగా 5.50 శాతం నష్టపోయింది. దీంతోపాటు అశోక్ లేలాండ్ 2.77 శాతం తగ్గగా, ఐచర్ మోటర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, అపోలో టైర్స్ షేర్లు పతనం చెందాయి. మొత్తంగా ఆటో ఇండెక్స్ ఒక్క శాతం తగ్గి 48,220.85కి పడిపోయింది. వీటితోపాటు వాహన విడిభాగాల తయారీ సంస్థల షేర్లు కూడా ఒత్తిడికి గురయ్యాయి. సోనా బీఎల్‌డబ్ల్యూ షేరు 5.89 శాతం నష్టపోగా, సంవర్ధన్ మథర్‌సన్ ఇంటర్నేషనల్ 2.22 శాతం, భారత్ ఫోర్జ్ 2.30 శాతం, ఏఎస్‌కే ఆటోమోటివ్ లిమిటెడ్ 1.83 శాతం, రామ్‌కృష్ణ ఫోర్జింగ్స్ షేర్లు పతనం చెందాయి.

**సుంకాలను తగ్గిస్తాం: భారత్...**

కొన్ని అమెరికా ఉత్పత్తులపై సుంకాలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తంచేసింది. అయితే అగ్రరాజ్యం అమెరికా ఒత్తిడికి తలొగ్గి ఈ నిర్ణయం తీసుకోలేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టంచేశాయి. 23 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు ప్రతియేటా భారత్ దిగుమతి చేసుకుంటున్నది. ఇరు దేశాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా దిగుమతి చేసుకునే వస్తువులపై టారిఫ్‌ను 55 శాతం వరకు తగ్గించడానికి భారత్ అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి.

# హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ టాప్-10లో అంబానీకి దక్కని చోటు అదానీ ఏ స్థానంలో ఉన్నారంటే..!



హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్-2025 టాప్-10 సంపన్నుల జాబితాలో ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అబానీ స్థానం కోల్పోయారు. గత సంవత్సరంతో పోలిస్తే పెరిగిన అప్పుల కారణంగా అంబానీ సంపద రూ.లక్ష కోట్లు తగ్గింది. దాంతో ఆయన టాప్-10 నిష్క్రమించగా.. ఆసియాలో అత్యంత సంపన్నుడిగా తన స్థానాన్ని ఆయన నిలబెట్టుకున్నారు. ఈ జాబితాలో టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ అత్యంత సంపన్నుడిగా కొనసాగుతున్నారు. ఆయన మొత్తం సంపద ఊహించని విధంగా 82శాతం పెరిగి.. 420 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇక 266 బిలియన్ డాలర్ల సంపదతో అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ రెండోస్థానంలో ఉన్నారు. 242 బిలియన్ డాలర్లతో మెటా సీఈవో జుకర్‌బర్గ్ మూడో స్థానంలో ఉన్నారు. మరో వైపు రూ.3.5లక్షల కోట్ల సంపదతో హెచ్‌సీఎల్‌కు చెందిన రోష్ని నాడార్.. టాప్-10 సంపన్న మహిళల జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆమె తండ్రి శివ్ నాడార్ ఇటీవల హెచ్‌ఎస్ఎల్ 47శాతం వాటాను ఆమె పేరిట బదిలీ చేయడంతో ఐదో స్థానానికి చేరుకున్నారు. టాప్-10 జాబితాలో చోటు కోల్పోయిన ముఖేశ్ అంబానీ.. ఆసియాలో సంపన్నుడిగా కొనసాగుతున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇంధన, రిటైల్ వ్యాపారాలతో ఇబ్బందిపడుతున్నది. నష్టాల నేపథ్యంలో రిలయన్స్ గ్రూప్ చైర్మన్ సంపద తగ్గింది. అలాగే, హురున్ జాబితాలో భారత్‌లో అంబానీ కుటుంబం తొలి స్థానంలో నిలిచింది. సంపద 13 శాతం తగ్గినా.. రూ.8.6 లక్షల కోట్లుగా ఉన్నది. ఆ తర్వాత గౌతమ్ అదానీ కుటుంబం రెండో స్థానంలో నిలిచింది. గత సంవత్సరంలో అదానీ నిరకర విలువ దాదాపుగా రూ.లక్ష కోట్లు పెరిగింది. ప్రస్తుతం అదానీ కుటుంబం ఆస్తులు రూ.8.4లక్షల కోట్లు. రోష్ని నాడార్ కుటుంబం (రూ.3.5లక్షల కోట్లు), సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్‌కు చెంది దిలీప్ సంఘ్వి కుటుంబం రూ.2.5 లక్షల కోట్లుగా ఉన్నది. ఆయన సంపద 21శాతం పెరగడంతో ఈ జాబితాలో ఐదోస్థానంలో నిలిచారు. అజీమ్ ప్రేమ్‌జీ కుటుంబం (రూ.2.2 లక్షల కోట్లు), కుమార మంగళం బిర్లా కుటుంబం (రూ.2.0లక్షల కోట్లు) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. సైరస్ పూనావాలా కుటుంబం (రూ.2లక్షల కోట్లు), నీరజ్ బజాజ్ ఫ్యామిలీ (రూ.1.6 లక్షల కోట్లు), రవి జైపురియా కుటుంబం (రూ.1.4 లక్షల కోట్లు) , రాధా కిషన్ దమానీ కుటుంబం (రూ.1.4లక్షల కోట్లు)తో టాప్-10లో చోటు దక్కించుకున్నారు. గత సంవత్సరంలో పోలిస్తే బిలియనీర్ల సంఖ్య పెరిగి 284కు చేరింది. గతంలో బిలియనీర్ల జాబితాలో ఉన్న 27 మంది సంపద కోల్పోయినా.. మొత్తం సంపన్నుల సంఖ్య పెరగడం విశేషం. వీరి వద్ద మొత్తం ఉన్న సంపద రూ.98లక్షల కోట్లు. 90 మంది బిలియనీర్లతో ముంబయి అగ్రస్థానంలో కొనసాతున్నది. 'బిలియనీర్స్ క్యాపిటల్ ఆఫ్ ఆసియా' టైటిల్‌ని ముంబయి కోల్పోగా.. చైనాలో షాంఘై నగరం దక్కించుకున్నది.

# అమెరికాకు.. జీ హుజూర్ డిజిటల్ ట్యాక్స్ రద్దు..ఏప్రిల్ 1 నుంచే అమలు

**గూగుల్, ఎక్స్, మెటా, అమెజాన్ తదితర అమెరికా సంస్థలకు లాభం**


**ట్రంప్ టారిఫ్ ఒత్తిళ్లకు తలొగ్గుతున్న మోదీ సర్కారు**

**ఖజానా ఆదాయానికి వేల కోట్ల రూపాయల్లో గండి**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుకున్నది సాధిస్తున్నారు. ఇతర దేశాల సంగతెలా ఉన్నా.. భారత్ మాత్రం ట్రంప్ ఆంక్షలకు తలొగ్గింది. ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు ఉంటాయంటూ అగ్రరాజ్యాధినేత చేసిన హెచ్చరికలకు మోదీ సర్కారు బాగానే భయపడిపోతున్నది మరి. అమెరికా వస్తూత్పత్తులపై ఇప్పటికే దిగుమతి సుంకాలను మినహాయించడం లేదా తగ్గిస్తూ వచ్చిన కేంద్రం.. ఇప్పుడు అక్కడి టెక్ కంపెనీలకూ భారీ లాభాల్ని కట్టబెడుతూ డిజిటల్ ట్యాక్స్‌ను రద్దు చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధికారికంగా ప్రకటించారు. ఏప్రిల్ 1 నుంచి 'గూగుల్ ట్యాక్స్'గా పాపులరైన ఈ డిజిటల్ ట్యాక్స్‌ను పూర్తిగా ఎత్తివేస్తున్నట్టు చెప్పేశారు.

**వేల కోట్లలో నష్టం...**

2016 జూన్ 1న ఆన్‌లైన్ అడ్వెర్టైజింగ్‌పై డిజిటల్ ట్యాక్స్ లేదా లెవలింగ్ ఫీ, ఈక్వలైజేషన్ లెవీని కేంద్రం తీసుకొచ్చింది. అంతేగాక 2020లో ఈ పన్ను పరిధిని మరింతగా విస్తరించింది. దేశీయంగా ఎలాంటి కార్యకలాపాలు లేకున్నా భారతీయ వినియోగదారుల నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని దక్కించుకుంటున్న గూగుల్, ఎక్స్, మెటా, అమెజాన్ తదితర విదేశీ డిజిటల్ సంస్థలే లక్ష్యంగా 6 శాతం పన్నును విధించారు. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లోనే దీనిద్వారా కేంద్రానికి దాదాపు రూ.3,343 కోట్ల ఆదాయం రావడం గమనార్హం. అయితే ట్రంప్ సర్కారు తమ దేశ టెక్నాలజీ సంస్థలపై



అడ్డగోలుగా భారత్ పన్నులు వేస్తోందని మండిపడుతున్నది. ప్రతీకార సుంకాల హెచ్చరికల సందర్భంగా ఈ విషయాన్ని నొక్కిచెప్పింది కూడా. ఈ నేపథ్యంలో ఆర్థిక బిల్లు 2025కి చేసిన 59 సవరణల్లో ఈ డిజిటల్ ట్యాక్స్‌ను ఎత్తివేస్తున్నట్టు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఈ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరగగా, వచ్చే నెల మొదలు ఈ పన్నుకు బ్రేక్ పడనున్నది. ఇదే జరిగితే గూగుల్, మెటా, ఎక్స్, అమెజాన్ వంటి అమెరికా సంస్థలకు వేల కోట్ల రూపాయలు అప్పనంగా మిగిలినట్టే. ఇదే సమయంలో ఖజానా ఆదాయానికీ గండి పడ్డట్టే. నిజానికి లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టేటప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి మాట్లాడుతూ.. గత ఏడాదే ఈ-కామర్స్ లావాదేవీలపై 2 శాతం లెవలింగ్ ఫీజును తొలగించామని, ఇప్పుడు ఆన్‌లైన్ ప్రకటనలపై పడుతున్న 6 శాతం డిజిటల్ ట్యాక్స్‌నూ ఎత్తివేస్తున్నామని గొప్పగా చెప్పుకొచ్చారు. తద్వారా మన చట్ట సభల నుంచే అమెరికాను మెప్పించే ప్రయత్నం మోదీ సర్కారు చేసేసింది.

**ట్రంప్ భేటీలోనే..**

గత నెలలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ఆ దేశాధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 2030కల్లా ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు చేర్చాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. అయితే మేము ప్రతీకార సుంకాలకు దిగితే భారత్‌పైనా ఆ ప్రభావం ఉంటుందని ట్రంప్ అన్నారు. ఈ నేపథ్యంలో మోదీ.. వచ్చీరాగానే కొన్నింటిపై సుంకాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకుని కోతలు పెట్టారు.

**నిపుణుల మాటేంటి?**

భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న జనరిక్ ఔషధాలతో అమెరికన్ల వైద్య ఖర్చులు 60 నుంచి 70 శాతం తగ్గుతున్నాయని ఆర్థిక విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు. అలాంటప్పుడు వీటిపై సుంకాలు వేస్తే అక్కడి ప్రజానీకానికే ఇబ్బందని అంటున్నారు. ఇక అమెరికా ప్రయోజనాల కోసం మన ఆదాయాన్ని వదులుకోవాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని అంటున్నావారూ ఉన్నారు. ఐటీ, ఆటో, స్టీల్, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాలకు వచ్చిన ఇబ్బందేమీ లేదని, ప్రపంచ దేశాలు అమెరికాతో ఎలా వ్యవహరిస్తున్నాయో.. అలాగే భారత్ కూడా ఉండాలని సూచిస్తున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com